www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

మా జోలికొస్తే బిజెపి పునాదులు కదిలిస్తాం

గందరగోళానికి పార్టీ హైకమాండ్ ఫుల్‌స్టాప్ పెట్టాలి 05

అంబేద్కర్, రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్ క్రూర దాడి : కాంగ్రెస్

సంపుటి 08, సంచిక: 355 | బుధవారం | 26-11-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



# జిహెచ్‌ఎంసి విస్తరణ

**విలీనమయ్యే మున్సిపాలిటీలు**

పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్

## 27 మున్సిపాలిటీలు గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం

- మూడు సర్కిళ్లుగా హైదరాబాద్ విభజన
- భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు
- వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లు
- మూడువేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు త్వరలోనే టెండర్లు
- కొత్త పరిశ్రమలకు సొంతంగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి
- జూబ్లీహిల్స్‌తో పాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు

**రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం**

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటినీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి)లో విలీనం చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఒఆర్‌ఆర్‌ను ఆనుకుని ఉన్న 27 పట్టణ పురపాలక సంస్థలు పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్‌లను జిహెచ్‌ఎంసిలో విలీనం చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన జిహెచ్‌ఎంసి చట్టం, తెలంగాణ మున్సిపల్ చట్టాలకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ఎన్‌పిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్ రెండు డిస్కమ్‌లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం దాదాపు 4 గంటల పాటు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. మంత్రివర్గ నిర్ణయాలను తరువాయి 2లో

# మూడు విడతల్లో.. గ్రామ పంచాయతీ పోరు

**గ్రామాల్లో మోగిన ఎన్నికల నగారా**

- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- 12,728 సర్పంచ్, 1,12,242 వార్డులకు ఎన్నికలు
- అమలులోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గం. వరకు పోలింగ్
- 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఇసి



ప్రజాపక్షం/హైదరాబాద్

'గ్రామ పంచాయతీ' ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను మంగళవారం జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు డిసెంబర్ 11, 14, 17న మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చినట్టు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె గ్రామ పంచాయతీ ఎన్నికల వివరాలను వెల్లడించారు. ఇప్పటికే రిజర్వేషన్లు కూడా ఖరారు చేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ జరుగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఈనెల 27వ

| | గ్రామ పంచాయతీ ఎన్నికలు | | |
|---|---|---|---|
| ఎన్నికల కార్యక్రమం | మొదటి | రెండవ | మూడవ |
| నామినేషన్ల స్వీకరణ | 27.11.2025 | 30.11.2025 | 03.12.2025 |
| నామినేషన్లకు చివరి తేదీ | 29.11.2025 | 02.12.2025 | 05.12.2025 |
| నామినేషన్ల ఉపసంహరణ | 03.12.2025 | 06.12.2025 | 09.12.2025 |
| ఎన్నికల తేదీ | 11.12.2025 | 14.12.2025 | 17.12.2025 |

తేదీ నుంచి మొదటి దశగా 4,236 సర్పంచ్ స్థానాలు,37,440 వార్డులకు, 30న రెండవ దశగా 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు, డిసెంబర్ 3వ తేదీన మూడవ దశగా 4,159 సర్పంచ్ స్థానాలకు 36,452 వార్డులకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. రాష్ట్రంలో కోటి 66 లక్షల మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారు. మూడు విడుతల ఎన్నికల తేదీలకు మధ్య రెండు రోజుల వ్యవధిని విధించారు.

**త్వరలోనే ఫిర్యాదు కోసం యాప్: రాణి కుముదిని**

పంచాయతీ రాజ్ ఎన్నికలకు ఈ సారి గ్రీవియన్స్ మాడ్యూల్‌ను కొత్తగా ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని తెలిపారు. తమ వెబ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, రెండు,మూడు వారాల తర్వాత యాప్ ద్వారా ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పిస్తామని వివరించారు. ఇది వరకే సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్‌ను తరువాయి 2లో

# పైరసీతో పాటు బెట్టింగ్ ప్రమోషన్

- గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల ద్వారా రవికి డబ్బులు
- యాడ్ బుల్ బెట్టింగ్ కంపెనీ ఆయనదే
- నెదర్లాండ్‌లో సర్వర్లు, కరేబియన్ దీవుల్లో రవి బృందం : అదనపు సిపి శ్రీనివాస్



ప్రజాపక్షం/హైదరాబాద్

ఐ బొమ్మ రవి కేసులో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకున్న పోలీసులు అనేక విషయాలను రాబట్టారు. మంగళవారం సైబర్ క్రైమ్ అడిషనల్ పోలీసు కమిషనర్ శ్రీనివాస్ ఈ కేసుకు సంబంధించి కీలక విషయాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వెల్లడించారు. రవి సినిమాల పైరసీతో పాటే బెట్టింగ్ ప్రమోషన్ కూడా చేశారని గేమింగ్, బెట్టింగ్ యాప్ ద్వారా రవికి డబ్బులు వచ్చేవన్నారు. యాడ్ బుల్ అనే బెట్టింగ్ కంపెనీ రవికి చెందినదేనని ఈ కంపెనీకి డాలర్ల రూపంలో డబ్బ వచ్చేదని తెలిపారు. రవి సర్వర్లన్నీ నెదరలాండ్స్లో ఉన్నాయని రవి టీం ఇంకా కరేబియన్ దీవుల్లోనే ఉందన్నారు. హైదరాబాద్, వైజాగ్లో రవి తరువాయి 2లో

### జిహెచ్‌ఎంసి కార్పొరేటర్లకు

# బంపర్ ఆఫర్

- ప్రతీ డివిజన్ అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయింపు
- రూ.కోటి నిధులతో నేరుగా ప్రతిపాదనలు చేయొచ్చు
- ఇన్‌చార్జి మంత్రి అనుమతితో మరో కోటి
- అభివృద్ధి నిధులు ప్రతిపాదనకు పాలకమండలి అమోదం

ప్రజాపక్షం/హైదరాబాద్

మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) పాలకమండలి సభ్యులు(కార్పొరేటర్ల) పదవీకాలం త్వరంలో ముగియనుంది. అయితే ప్రభుత్వం పదవీకాలం ముగిసే చివరి సమయంలో కార్పొరేటర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. ప్రతి డివిజన్ అభివృద్ధికి రూ.కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.ఒక కోటి నిధులతో నేరుగా కార్పొరేటర్లు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేయవచ్చు అని, మరో రూ.కోటి నిధుల ప్రతిపాదనలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో నిధులు విడుదల చేయనున్నట్లు మేయర్ ప్రకటించారు. రూ.2 కోట్లతో డివిజన్‌లలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలు కలుగుతుందని మేయర్ చెప్పారు. 150 డివిజన్‌లకు గాను రూ.300 కోట్లు కేటాయించనున్నట్లు మేయర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోగా, అందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని వెల్లడించారు. డివిజన్‌కు రూ.2 కోట్ల చొప్పున నిధుల మంజూరుకు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేయర్ విజయలక్ష్మి సభలో ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ సభ్యులు బాబా ఫసియుద్దీన్, సిఎన్ రెడ్డిలు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రతిపాదన జిహెచ్ ఎంసి పరిధిలోని మొత్తం తరువాయి 2లో







### రాష్ట్రంలో కొత్త 'లేబర్ కోడ్'లు


# అమలు చేయొద్దు

- టియుడబ్ల్యుజె (ఐజెయు) రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానం
- వైట్‌కాలర్ ఉద్యోగులు పరోక్షంగా హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన
- లేబర్ కోడ్‌ల రద్దును డిమాండ్ చేస్తూ కార్మికుల నిరసనగళంలో పాల్గొనాలని పిలుపు

ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నూతన 'లేబర్ కోడ్'లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేయాలని టియుడబ్ల్యుజెఐజెయు, కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానించాయి. నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలతో పాటు ఇందిరాపార్క్ వద్ద 'కార్మికుల నిరసన గళం' కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజె రౌండ్ టేండ్ సమావేశం పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) అధ్యక్షుడు కె.విరాహత్ అలీ అధ్యక్షతన హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 4 లేబర్ కోడ్‌లతో కార్మికులతో పాటు వైట్ కాలర్ ఉద్యోగులు పరోక్షంగా తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కనీసం తరువాయి 2లో

# నేడు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**న్యూఢిల్లీ :** రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం పాత పార్లమెంట్ భవనంలోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో జరగనున్నాయి. వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించనున్నారు. నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా 2015 నుండి, రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివస్‌ను నవంబర్ 26న జరుపుతున్నారు. రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలు వెంటనే అమల్లోకి వచ్చినప్పటికీ, మరికొన్ని జనవరి 26, 1950న భారతదేశం గణతంత్ర రాజ్యంగా మారినప్పుడు అమల్లోకి వచ్చాయి. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ కార్యక్రమాన్ని పాత పార్లమెంట్ భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంగళవారం తరువాయి 12లో

### పోలీస్ కస్టడీలో హింస, మరణాలు

# వ్యవస్థకే మచ్చ

దేశం దీనిని సహించదు : సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** పోలీస్ కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే 'మచ్చ', దీనిని దేశం సహించదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసు స్టేషన్లలో సిసిటివిలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం దానిపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజస్థాన్‌లో గడచిన 8 నెలల్లో పోలీసు కస్టడీలో 11 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనం మంగళవారం ఈ కేసు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, కస్టడీ మరణాలను ఎవరూ సమర్థించరని, సమర్థించడానికి కూడా ప్రయత్నించలేరని అన్నారు. కస్టడీ మరణాలపై కేంద్రం ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదని కూడా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 'కేంద్రం ఈ కోర్టును ఎందుకు తేలికగా తరువాయి 12లో

### ఆర్మీకి మతంతో

# సంబంధం లేదు

సుప్రీంకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ :** ఆర్మీ సెక్యులరిజంపై మంగళవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆలయంలోకి ప్రవేశించేందుకు తిరస్కరించిన హిందూయేతర ఆర్మీ అధికారి తొలగింపును సమర్థించింది. ఒక వ్యవస్థగా ఆర్మీ లౌకికమైందని, దాని క్రమశిక్షణ విషయంలో రాజీ పడలేమని తేల్చి చెప్పింది. ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించేందుకు ఒక మత వర్గానికి చెందిన ఆర్మీ అధికారి శామ్యూల్ కమలేశన్ నిరాకరించారు. ఉన్నతాధికారి ఆదేశాలను ధిక్కరిస్తూ.. అది తన మత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు, సైనిక క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు కమలేశన్‌ను విధుల నుంచి తొలగించారు. తనపై తీసుకున్న చర్యలను ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఆర్మీ నిర్ణయాన్ని మే నెలలో ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇది పూర్తిగా క్రమశిక్షణారాహిత్యమైన చర్య అని తన తీర్పులో పేర్కొంది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ కూడా చుక్కెదురైంది. ఈ తీర్పు సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయన ఎలాంటి సందేశం తరువాయి 12లో




# రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్స్ దాడులు

318 వాహనాలు సీజ్..

రూ.78 లక్షల జరిమాన

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు రెండు రోజులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిఎస్‌టి ఎగవేత, చిన్న ఖనిజాలపై సీనియరేజ్, వ్యవసాయ మార్కెట్ ఫీజు మొదలైన వాటికి సంబంధించిన ప్రభుత్వానికి ఆదాయ నష్టాన్ని అరికట్టేందుకు ఈ దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ డిజి శిఖాగోయల్ తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలలో తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## అఫ్ఘనిస్థాన్‌పై పాక్ బాంబు దాడులు : పిల్లలు సహా 10మంది మృతి

**కాబూల్:** అఫ్గానిస్థాన్–పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు రేగాయి. పెషావర్‌లో పారామిలిటరీ ప్రధాన కార్యాలయంపై తెహ్రీక్ ఎ తాలిబన్ అనుబంధ ఉగ్రవాద సంస్థ ఆత్మాహుతి దాడి చేసిన మరునాడే మంగళవారం పాకిస్థాన్‌సైన్యం అఫ్గానిస్థాన్‌పై దాడులకు పాల్పడింది. దాడుల్లో 10 మంది మరణించారు. మరణించిన వారిలో తొమ్మిదిమంది ఉన్నారని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. రాత్రికిరాత్రే పాకిస్థాన్ సైన్యం అఫ్గానిస్థాన్ తూర్పు ప్రాంత రాష్ట్రాలపై బాంబుదాడులకు దిగిందని ఆ దేశ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టారు. కునార్, పక్తిక ప్రాంతాలలో కూడా దాడులు చేయగా నలుగురు గాయపడినట్లు పేర్కొన్నారు.

**దాడులు చేయలేదు : పాకిస్థాన్**

అఫ్గానిస్థాన్‌లో తాము పౌర ప్రాంతాలపై దాడులు చేయలేదని పాకిస్థాన్ ఇంటర్‌సర్వీసెస్‌పబ్లిక్‌రిలేషన్స్‌డైరెక్టర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరి అన్నారు.

# కెనడాలో భారత్ వ్యతిరేక నినాదాలు

### ఎస్ఎఫ్‌జె రిఫరెండం



**ఒట్టావా:** కెనడాతో సంబంధాలు ఇప్పుడిప్పుడే తిరిగి మెరుగుపడుతున్న దశలో రాజధాని ఒట్టావా మంగళవారం భారత్ వ్యతిరేక నినాదాలతో ప్రతిధ్వనించింది. సిఖ్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె) సంస్థ కెనడాలో ఆదివారం అనధికారికంగా ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించింది. జాతి వ్యతిరేక కార్యకలాపాల కారణంగానే ఎస్ఎఫ్‌జె సంస్థ భారతదేశంలో నిషేధానికి గురైంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఈ సంస్థ ఒట్టావాలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించింది. అంటారియో, అల్బెర్టా, బ్రిటిష్ కొలంబియా, క్విబెక్ తదితర ప్రాంతాలలో 53,000 మంది ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారని ఎస్ఎఫ్‌జె ప్రకటించింది. ఈ సందర్భంగా ఒట్టావా నగరంలో భారత్ వ్యతిరేక నినాదాలు హోరెత్తాయి. భారతదేశ రాజకీయ నాయకులను చంపండి అని అక్కడ గుమిగూడినవారంతా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలను సిఖ్ ఫర్ జస్టిస్ సంస్థ సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసింది. ఈ నినాదాలు చేస్తున్న సమయంలో స్థానిక పోలీసు అధికారులు కూడా పక్కనే ఉన్నారు. ఖలిస్థాన్ మద్దతు దారులు భారత జాతీయ పతాకాన్ని అవహేళన చేశారు. భారతదేశం ఉగ్రవాదిగా ప్రకటించిన ఈ ఎస్ఎఫ్‌జె జనరల్ కౌన్సిల్ నాయకుడు గురుపత్వంత్ పన్నున్ కూడా ఈ ప్రదర్శన సందర్భంగా శాటిలైట్ ద్వారా సందేశం ఇచ్చినవారిలో ఉన్నాడు. ఈ పరిణామాలపై కెనడాలో ఉన్న భారతదేశ దౌత్యవేత్త దినేశ్ పట్నాయక్ స్పందిస్తూ ఇదంతా ఒక ప్రహసనమని కొట్టిపారేశారు. ఎవరైనా రాజకీయ డిమాండ్స్ లేవనెత్తితే భారతదేశం ఎలాంటి అభ్యంతరం చెప్పబోదన్నారు. "ఈ రిఫరెండంకు విలువ లేదు, గతంలో కూడా వాళ్ళు రిఫరెండం చేశారు, అసలు రిఫరెండం అంటే ఏమిటి? రిఫరెండంకు కొన్ని నిబంధనలు, పద్ధతులు ఉన్నాయి, వారు చేసింది ఒక ప్రహసనం తప్ప రిఫరెండం కాదు, ఈ రిఫరెండంను కెనడాలో కెనడా ప్రజలు చేశారు, దీనికీ భారతీయులకు ఎలాంటి సంబంధం లేదు, మీరు రిఫరెండం చెయ్యాలనుకుంటే చెయ్యండి, కానీ మీరు చేస్తే భారతీయులు దీనిని కెనడా జోక్యంగా భావిస్తారు, కెనడియన్లు కూడా కెనడాలో భారతదేశ జోక్యంగా చూస్తారు, ఈ విషయాన్ని కెనడా ఆలోచించాలి అని సిబిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో దినేశ్ పట్నాయక్ చెప్పారు. గడచిన జూన్‌లో కెనడా గూఢచారివర్గం తన నివేదికలో కెనడాలో ఖలిస్థానీ ఉగ్రవాదుల కార్యకలాపాలు దేశ జాతీయ భద్రతకు ముప్పు అని పేర్కొంది. ఈ విధంగా ఖలిస్థానీయులను ఉగ్రవాదులుగా మొదటిసారి కెనడా ప్రభుత్వం సంబోధించింది. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన జి–20 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోదీని కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ కలిసిన మరునాడే అంటే నవంబరు 23వ తేదీన ఖలిస్థానీ రిఫరెండం కెనడాలో జరిగింది.

## అగ్రరాజ్యనేతల స్నేహగీతం

### వచ్చే ఏడాది ట్రంప్–జిన్‌పింగ్ పరస్పర పర్యటనలు

**వాషింగ్టన్:** ప్రపంచ అగ్రదేశాలు రెండూ స్నేహగీతం ఆలపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇద్దరూ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా తమ దేశాన్ని సందర్శించాలని ట్రంప్, తమ దేశాన్ని సందర్శించాలంటూ జిన్‌పింగ్ పరస్పరం ఆహ్వానాలు ఇచ్చిపుచ్చుకున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో తాను చైనాలో పర్యటిస్తానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అదేవిధంగా జిన్‌పింగ్ కూడా వచ్చే ఏడాది చివరినాటికి అమెరికాలో పర్యటిస్తారని రాశారు.

నెలరోజుల క్రితం దక్షిణ కొరియా బుసాన్‌లో ట్రంప్–జిన్‌పింగ్ మధ్య సమావేశం జరిగింది. ఆ తర్వాత ఫోన్‌లో మాట్లాడుకుందామని ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం మేరకు ఈ ఫోన్ సంభాషణ జరిగింది.వచ్చే ఏడాది ఏప్రిల్ బీజింగ్‌ను సందర్శించేందుకు తాను అంగీకరించానని, అదేవిధంగా అమెరికాకు రావాలని జిన్‌పింగ్‌ను ఆహ్వానించానని, ఆ ఆహ్వానాన్ని ఆయన మన్నించారని, వచ్చే ఏడాది చివరిలో ఆయన అమెరికాలో పర్యటిస్తారని ట్రంప్ తన సోషల్ మీడియాలో రాశారు. చైనాతో మా సంబంధం చాలా బలంగా ఉంది అని ఆయన రాశారు.అదేవిధంగా చైనా ప్రభుత్వ వార్తాసంస్థ కూడా ఒక ప్రకటన ప్రచురించింది. "రెండు దేశాలూ పరస్పర గౌరవం, సమానత్వంతో ముందుకు సాగాలి, ఇదే వేగాన్ని కొనసాగించాలి" అని పేర్కొంది. బుసాన్‌లో జరిగిన సమావేశం తర్వాత ట్రంప్ రెండు దేశాలమధ్యా సానుకూల సంబంధాల గురించి మాట్లాడటం ప్రారంభించారు.

### శాంతి చర్చల మధ్య

## రష్యా – ఉక్రేన్ పరస్పర దాడులు : ఆరుగురు మృతి

**కీవ్:** ఒకవైపు శాంతి ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలోనే రష్యా–ఉక్రేన్ మధ్య డ్రోన్, క్షిపణి దాడులు కొనసాగాయి. మంగళవారం తెల్లవారుజామునే రెండు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. రష్యా చేసిన దాడిలో ఆరుగురు ఉక్రేనియన్లు మరణించారు. రష్యా తమ ప్రాంతాలపై 22 క్షిపణులు, 460 డ్రోన్లు ప్రయోగించిందని జెలెన్స్కీ టెలిగ్రామ్‌లో రాశారు. ఈ దాడుల్లో ఆరుగురు మరణించారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఉక్రేన్ ఇంధన మౌలిక వసతులపై కూడా దాడులు జరిగాయని సంబంధితమంత్రి తెలిపారు. ఉక్రేన్ కూడా తమ భూభాగాలపై దాడులు చేసిందని, ఈ సందర్భంగా 249 డ్రోన్లు కూల్చేసినట్లు రష్యా సైన్యం ప్రకటించింది. దాదాపు నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధం నివారించేందుకు ఒకవైపు శాంతి చర్చలు, సంప్రదింపులు వివిధ స్థాయిల్లో ముమ్మరంగా జరుగుతున్నాయి.

కాగా మంగళవారం రస్యా,అమెరికా ప్రతినిధులమధ్య అబుధాబిలో సంభాషణలు జరిగాయి. అమెరికా ప్రతినిధుల బృందానికి ఆర్మీ కార్యదర్శి డాన్ డ్రిస్కోల్ నాయకత్వం వహించారు. ఐతే చర్చల సారాంశం వివరించేందుకు ఆయన తిరస్కరించారు. ఉక్రేన్ అధికారులకు ఈ చర్చల గురించి సమాచారం తెలుసునన్నారు. యుద్ధం ముగించేందుకు చర్యలు ముమ్మరం చేయాలని జెలెన్స్కీ అన్నారు. మంగళవారం జెలెన్స్కీ తరపున ఆయన సీనియర్ సలహాదారు రుస్టెమ్ ఉమెరోవ్ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెడుతూ,ట్రంప్‌తో ఒప్పందం ఖరారవుతుందని ఆశాభావంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఐతే రష్యా మాత్రం ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు.



**ఈ వారంలోనే ట్రంప్–జెలెన్స్కీ సమావేశం!**

సమస్య పరిష్కారానికి ఈ వారంలోనే ట్రంప్–జెలెన్స్కీ మధ్య ఒక సమావేశం జరుగుతుందని ఉక్రేన్ సెక్యూరిటీ చీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. జెనీవా చర్చల్లో ట్రంప్ ప్రతిపాదించిన 28 అంశాల ప్రణాళికను 19 అంశాలకు కుదించారు. ఈ మేరకు అంగీకారం కుదిరింది. దీనిపై జెలెన్స్కీ స్పందిస్తూ, ఈ మార్పులపట్ల హర్షం ప్రకటించారు. ముఖ్యంగా యూరప్ దేశాల ప్రతినిధులు జోక్యం చేసుకుని సవరణలు చేశారు. ఐతే క్రెమ్లిన్ అధికారులు ఈ సవరణలను తిరస్కరించారు.

## ఇరాన్‌లో 36 మందికి ఉరిశిక్షలు



**టెహ్రాన్:** ఇరాన్‌లో గడచిన పది రోజుల్లో వివిధ జైళ్ళల్లో 36 మందికి ఉరిశిక్షలు అమలు చేశారు. హత్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా ఆరోపణలపై వీరందరినీ ఉరితీసినట్లు ఇరాన్ పత్రిక తెలిపింది. ఈనెల 16 నుండి 23 వ తేదీ వరకూ ఈ ఉరిశిక్షలు అమలు చేశారు. ఉరిశిక్షకు గురైనవారి పేర్లు, ఇతర వివరాలను, జైళ్ళ పేర్లు, ఊరిపేర్లు కూడా ఇరాన్ మానవ హక్కుల సంఘాన్ని ఉటంకిస్తూ పత్రిక వివరించింది.

## విజిలెన్స్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా అధికారులు 2623 వాహనాలను తనిఖీ చేశారు. రవాణా నిబంధనల ఉల్లంఘనలకు గాను 195 వాహనాలను స్వాధీనం చేసుకుని రూ.37,45,370 జరిమానాలను విధించారు. అదనంగా, మైనింగ్ చట్టం, జిఎస్‌టి చట్టం, వ్యవసాయ మార్కెట్ ఫీజు వర్తించే ఇతర చట్టాల ప్రకారం బకాయిలు చెల్లించని కారణంగా మరో 123 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాటికి రూ.40,96,002 జరిమానాలు విధించారు. దీని ద్వారా నిఘా, పారదర్శకత, ప్రజా భద్రతపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ దాడులలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన 30 ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. ఈ తనిఖీల్లో అధికారులు ప్రయాణీకులతో నేరుగా సంభాషించారు, వారు భద్రత మరియు సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడంపై చూపిన ప్రాధాన్యతను అభినందిస్తూ, విభాగం యొక్క చురుకైన చర్యలపై సంతృప్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇలాంటి తనిఖీలను క్రమం తప్పకుండా చేపట్టాలని చాలా మంది ప్రయాణీకులు ఆకాంక్షించారు. ఏదైనా అవకతవకలు లేదా ప్రభుత్వ నిధులు,వనరుల దుర్వినియోగం గురించి సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ 14432 కు తెలియజేయాలని ప్రజలకు శిఖాగోయల్ విజ్ఞప్తి చేశారు.

## బెట్టింగ్ ప్రమోషన్

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తుల్ని గుర్తించాం. ఇప్పటిదాకా రూ.3 కోట్లు సీజ్ చేశామని చెప్పారు. రవి సోలో లైఫ్ జీవిస్తున్నారని అమెరికాలో ఆయన సోదరి ఉంటోంది. ఆమెకు గాని కుటుంబ సభ్యులకు గానీ రవి డబ్బులు పంపించినట్లు ఎక్కడా ఆధారాలు లభించలేదన్నారు. మరికొన్ని పైరసీ వెబ్సైట్లు నడుస్తూనే ఉన్నాయని మూవీరూల్జ్, తమిళ్‌ఎంవి లాంటి పలు పైరసీ వెబ్‌సైట్లు నడుస్తున్నాయని చెప్పారు. వీటి నుంచి రవి సినిమాలను సేకరించేవాడని తెలిపారు. వాటి క్వాలిటీ సరిగా లేకుంటే క్వాలిటీ పెంచుకునే సాఫ్ట్ వేర్ కూడా రవి వద్ద ఉందన్నారు.

**రవిని పట్టించింది భార్య కాదు..**

రవిని పోలీసులు పట్టుకోవడం వెనుక అతడి భార్య టిప్ అందించారని వస్తున్న సమచారాన్ని అడిషనల్ సిపి ఖండించారు. రవి భార్య మాకు ఇప్పటి వరకు కాంటాక్ట్ లో లేరని నిజానికి రవి మాకు దొరుకుతాడనే గ్యారెంటీ కూడా లేకుండేనని చెప్పారు. పోలీసులకు రవి చాలెంజ్ చేశాక ఒక్కో లీడ్ ను విశ్లేషించుకుంటూ వెళ్తున్న క్రమంలోరవికి నిఖిల్ అనే మిత్రుడు ఉన్నాడని అతడి నంబర్ మాకు దొరికిందని దాన్ని విశ్లేషించడం ద్వారా రవి దొరికాడన్నారు. ఐ బొమ్మ, బొప్పం వెబ్ సైట్ కు ఈ నిఖిల్ డిజైన్లు చేశారని తెలిపారు. రవిని పట్టుకోవడం వెనుక పోలీసుల కృషి మాత్రమే ఉందని ఎవరు మాకు సమాచారం ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో రవికి వస్తున్న మద్దతు తమకు తెలియదని చెప్పారు. రవికి మద్దతు తెలుపుతున్నారనే వారు ఐ బొమ్మలో ఉచితంగా సినిమాలు చూడవచ్చు. ఒక సినిమా చూస్తే రూ. వెయ్యి పోతుందేమో కానీ మీ లక్షల విలువైన వ్యక్తిగత డాటా వారి చేతుల్లోకి వెళ్తోందని ఇది గమనించాలన్నారు. రవి ప్రతివారం ఒక్కో దేశానికి ట్రావెల్ చేసేవాడని అతనికి జాబ్ చేసే ఉద్దేశం లేదని ఈజీ మనీ కోసమే ఈ విధానాన్ని ఎంచుకున్నట్లు తమతో చెప్పాడన్నారు. రవిపై ఉన్న మిగతా కేసులపై పిటి వారెంట్ వేస్తామన్నారు. ఒక సందర్భంలో గెట్టింగ్ అప్ అనే యాప్లో హోస్టింగ్ కు సంబంధించి సైబర్ ఇన్ స్పెక్టర్ మెయిల్ పెడితే దానికి రవినే బ్యాక్ ఎండ్లో సమాధాం ఇచ్చారని తెలిపారు. అయితే మీ వద్ద ఏం ఆధారాలు ఉన్నాయని తమనే ప్రశ్నించాడు. దాంతో తమకు సందేహం కలిగి రివర్స్ ఇంజనీరింగ్ చేయడంతో అతడు దొరికాడన్నారు.

## బంఫర్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

150 వార్డులలో పౌర సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రతి కార్పొరేటర్ డివిజన్‌కు రూ.2 కోట్లు కేటాయించే ప్రతిపాదనకు పాలకమండలి సర్వసభ్య సమావేశం అమోదం తెలిపింది. రూ. ఒక కోటి నేరుగా కార్పొరేటర్ ప్రతిపాదించిన పనులకు, రూ. ఒక కోటి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనుమతితో కార్పొరేటర్ సూచించిన పనులకు కేటాయించనున్నారు.

## పంచాయతీ పోరు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న స్టే విధించామని రాణి కుముదిని వివరించారు. బ్యాలెట్ పేపర్‌లో నోటా ఉంటుందని, ఎన్నికల పరిశీలకను కూడా నియమించామని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా ఆయా పోలింగ్ తేదీల్లో నిర్వహిస్తామని ఆమె చెప్పారు.

# జిహెచ్‌ఎంసి విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్‌బాబుమీడియాకువివరించారు.

**కొత్త డిస్కమ్ పరిధిలోకి ప్రభుత్వ విద్యుత్ కనెక్షన్లు**

3000 మెగా వాట్ల సోలార్, పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, రానున్న పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలను మంత్రివర్గం సమగ్రంగా చర్చించింది. విద్యుత్తు విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పా యింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయని స్పష్టం చేసింది.

**3000 మెగా వాట్ల సోలార్, పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు**

పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల పాటు విద్యుత్ సరఫరా చేసే కాల పరిమితి ఒప్పందాలతో ఈ టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉందని, 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు ఐదేళ్ళ కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్లు వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయంతీసుకుంది.రాష్ట్రంలో10వేలమెగావాట్లపంప్డ్‌స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లనుఏర్పాటుచేసేందుకుఅనుమతులుఇవ్వాలని నిర్ణయించింది

**కొత్త పరిశ్రమలు విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలి**


రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్తును తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్‌కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధిత ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదని తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుందని మంత్రివర్గం స్పష్టం చేసింది.

## మంత్రివర్గం నిర్ణయాలు :

* రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్‌టిపిసి అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ఎన్‌టిపిసి అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్‌టిపిసికి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే ఎంత విద్యుత్ యూనిట్ రేట్ పడుతుంది, జెన్‌కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో ముందుగా అంచనాలు వేసుకుని తుది పరిశీలన చేయాలని మంతివర్గం నిర్ణయించింది.
* హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరు లో అండర్ గ్రౌండ్ విద్యుత్తు కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జిహెచ్‌ఎంసి పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14,725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.
* హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించుకుని ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.
* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
* ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపింది.
* జూబ్లీహిల్స్‌నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం.

### బిఆర్‌ఎస్ నేతల ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్లను త్వరలోనే వెల్లడిస్తాం

"బిఆర్‌ఎస్ నేతలు ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్‌ను వారికి కావలసిన వారి కోసం, వ్యక్తుల కోసం చేశారు. అంతర్లీనంగా ఎంపిక చేసిన కొద్దిమందికే చేశారు. పాలసీ లేదు. మంత్రివర్గం అనుమతి కూడా లేదు. ఇండస్ట్రియల్ పార్కులో కావలసిన వారికి భూములను కన్వర్ట్ చేశారు. బిఆర్‌ఎస్ నేతలు ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్లు ఎన్ని చేశారు, ఎవరెవరికి చేశారో తొందరలోనే వివరాలను వెల్లడిస్తాం" అని డిప్యూటీ సిఎం, నిధుల మోబిలైజేషన్ మంత్రివర్గ ఉప సంఘం కన్వీనర్ మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. పేదలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందాలనే అక్ష్యంతో పనిచేస్తున్నామని, ప్రతి ఏటా ఖర్చు పెరుగుతుందని, ప్రజలపై పన్నులు మోపే ఆలోచన లేదని, ఆదాయం సమకూర్చుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య రహితంగా చేయడం, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడం అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీనీ పారదర్శకంగా తీసుకువచ్చామని ఆయన చెప్పారు. ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ అంశంపై ఉన్నతాధికారులతో లోతుగా చర్చించామని, భాగస్వాములతోనూ మాట్లాడి మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించామని, బిఆర్‌ఎస్ నేతల మాదిరిగా వ్యక్తి కోసం, వ్యక్తుల కోసం కాంగ్రెస్ ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ చేయడంలేదని డిప్యూటీ సిఎం తెలిపారు. ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీని పారదర్శకంగా తీసుకొచ్చి అందరికీ అవకాశం ఇస్తూ 50 శాతం



ఎస్ఓఆర్ ప్రకారం 80 ఫీట్ల రోడ్లు ఉన్నవారికి అవకాశం ఇస్తే కన్వర్షన్ చేసుకుంటారని డిప్యూటీ సిఎం తెలిపారు. ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పెరిగితే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. నాచారం, మౌలాలి, ఉప్పల్, జీడిమెట్ల, బాలానగర్, కూకట్‌పల్లి వంటి ఇండస్ట్రియల్ కాలనీలు 50 ఏళ్ల కింద హైదరాబాద్ అవతల ఉండేవని, పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి ఆనాడు ప్రభుత్వాలు ప్రోత్సహించాయన్నారు. 50 ఏళ్ల కాలంలో హైదరాబాద్ నగరం పెద్ద ఎత్తున విస్తరించి ఇండస్ట్రియల్ పార్కుల చుట్టూ పెద్ద ఎత్తున ఇళ్ళ నిర్మాణం జరిగిందని, హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి విముక్తి కలిగించేందుకు ప్రస్తుతం ఆ పరిశ్రమలను అవుటర్ రింగ్ రోడ్డు బయటకి తరలించాల్సి ఉందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య తీవ్రత పెరిగి పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితి హైదరాబాదు నగరానికి రావొద్దనేది ప్రభుత్వం ఆలోచన అని వెల్లడించారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ పార్కుల్లో ఉన్న వ్యక్తులను ఒత్తిడి చేసి బయటికి పంపలేమని, నగరాన్ని పొల్యూషన్ రెడ్ జోన్ ఆరంజ్ జోన్ల నుంచి విముక్తి కల్పించాలని కోర్టులు సూచించాయని డిప్యూటీ సిఎం తెలిపారు. ఆ మేరకు పారదర్శకంగా సమగ్ర ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీని తీసుకువచ్చామన్నారు.

# అమలు చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కార్మిక సంఘాల నేతలతో చర్చించకుండానే నూతన లేబర్ కోడ్‌లను అమలు చేయడం గర్హనీయమన్నారు. జాతీయ మీడియాతో పాటు తెలుగు ప్రధాన పత్రికలు సైతం ప్రస్తుతం అమల్లోకి వచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులు, ఉద్యోగులకు కలిగే లాభ, నష్టాలను వివరించకపోవడం బాధాకరమని చెప్పా రు. కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా బందీ అయిందని విమర్శించారు. రానున్న రోజుల్లో న్యాయవ్యవస్థ కూడా రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోవడంఖామమనేఅభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో వర్కింగ్ జర్నలిస్టు అంటే మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగంతో సమానంగా చూస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 26 మందితో కమిటీ వేసి1955లో మొదటి న్యూస్ పేపర్ యాక్ట్ తీసుకొచ్చారని, దాని ఫలితమే ప్రస్తుత ఆర్‌ఎన్‌ఐ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ఏర్పాటు, జర్నలిస్టుల అపాయింట్‌మెంట్స్, 6 గంటల పని, మహిళలకు రక్షణ, సెలవులు తదితర అంశాలు జర్నలిస్టులకు రక్షణగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు. మొదట్లో వేతన సవరణ ప్రతి ఏడాది అమలు చేసేవారని, కాలక్రమేణ 3 నుంచి 5 సంవత్సరాలకు పెరిగిందని, ప్రస్తుతం వేతన సవరణ అమలు 15ఏళ్లు దాటినప్పటికీ చేయడం లేదన్నారు.

ఎఐబిఈఎ నాయకులు పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతోందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ బ్యాంకులను ప్రోత్సహించడం, మెర్జ్ పేరుతో బ్యాంకుల విలీనం తదితర చర్యలు బ్యాంకు ఉద్యోగులను శ్రమదోపిడీ చేయడమేనన్నారు. కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి ప్రైవేటైజేషన్ పేరుతో బ్యాంకులను విదేశీ సంస్థలకు అప్పగించడంతో పాటు మనీలెండర్స్ చేతుల్లోకి దేశ ప్రజలను నెట్టివేసేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందన్నారు.

ఐఎన్‌టియుసిప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రం అమల్లోకి తెచ్చిన నూతన లేబర్ కోడ్‌లతో 'కంపెనీలకు లాభం, కార్మికులకు నష్టం' అన్నారు. ఐటి ఎంప్లాయిస్, స్పెషల్ జోన్ (ఆదిభట్ల) ప్రాంతాలలో ఉద్యోగులకు యూనియన్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నూతన లేబర్ కోడ్‌ల రద్దు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లడంతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైతం నూతన లేబర్ కోడ్‌ల వల్ల కలిగే నష్టాలను వివరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్మిక సంఘాలన్నీ కలిసి 10 రోజులు నిర్విరామంగా సమ్మె చేస్తే కేంద్రం దిగివస్తుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసుఫ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడే యూనియన్లు లేకుండా చేయడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం నూతన లేబర్ చట్టాలను తీసుకొచ్చిందని, శ్రామికులను నష్ట పరిచి పరిశ్రమలకు లాభం చేకూర్చేలా నిర్ణయాలు తీసుకుంటుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కార్మికులందరూ ఏకమై తమ నిరసన గళంతో నూతన లేబర్ కోడ్‌లు రద్దు చేసేలా మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

టియుసిఐ నాయకులు సూర్యం మాట్లాడుతూ నూతన లేబర్ చట్టాల ద్వారా గిగ్ వర్కర్లకు మేలు జరుగుతుందని ప్రధాని మోదీ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కంపెనీలకు వచ్చే లాభాల నుంచి కాకుండా గిగ్ వర్కర్లకు వచ్చే వేతనంలో కొద్ది మొత్తం పన్నుల రూపంలో వసూలు చేసి, వారి రక్షణ కోసమని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా సుమారు 40 కోట్ల మంది కార్మికులు ఉంటే, అందులో కేవలం 7 కోట్ల మందికి మాత్రమే పిఎఫ్, 3 కోట్ల మందికి ఇఎస్‌ఐ అమలు కావడం శోచనీయమన్నారు. నూతన లేబర్ కోడ్‌లతోకలిగే నష్టాలను ప్రతి కార్మికునికి తెలిసే విధంగా విస్తృతంగాప్రచారం చేయాలని సూచించారు.

ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్.పద్మ మాట్లాడుతూ సత్యమేవ జయతేశ్రమయేవ జయతే అని మోదీ ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. మహిళ ఉద్యోగులకు పట్టపగలే రక్షణ లేని పరిస్థితులు కనిపిస్తుంటే, రాత్రి సమయాల్లో కూడా మహిళలు ఉద్యోగం చేసుకొవచ్చనే హక్కు కల్పించడం బాధకరమన్నారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లు 'శుష్క ప్రియాలు శూన్య హస్తాలు' అనే సామేత చందంగా ఉందని ఎద్దేవా చేశారు. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరును శాశ్వతంగా రూపుమాపడానికే ఆయన అమలు చేసిన లేబర్ చట్టాలను ప్రస్తుత ప్రధాని మోదీ రద్దు చేసి, వాటి స్థానాల్లో నూతన చట్టాలను తీసుకొచ్చారని విమర్శించారు. ఎప్పుడు లేని విధంగా ప్రధాని మోదీ తన ట్విట్టర్ ఖాతా ద్వారా నూతన లేబర్ కోడ్‌ల గురించి క్లుప్తంగా వివరించడం విడ్డూరమన్నారు. సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, కార్యదర్శి బి.వెంకటేశం, టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి బి.రాములు, కార్యదర్శి వి.యాదగిరి, హెచ్‌యుజె అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసఫ్, ఐఎఫ్‌టియు నాయకులు శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz. No. 165/2025
ఫైల్ నెం. G2/1586/2025 Dt: 24.11.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలంలోని చౌటపల్లి గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మణ నిమిత్తము చౌటపల్లి గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ. 21.23 గుంటలు / సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్ -1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు.
కాబట్టి **ఎ.లు 21.23 గు.** భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: చౌటపల్లి మండలం: అచ్చంపేట్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు/గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 73 | పట్టా | మెట్ట | 1.33 | పాత్లావత్ రాములు తండ్రి గన్యా (0.19) పాల్తావత్ శంకర్ తండ్రి హన్మ్య (0.18) పాత్లావత్ శారద భర్త సూర్య (0.18) పాత్లావత్ లక్ష్మణ్ తండ్రి రాములు (0.18) పి. నిరంజనమ్మ భర్త హన్మ పి. భాస్కర్ తండ్రి హన్మ పి. రవి తండ్రి రాములు పి. సేవ్య తండ్రి రాములు పి. అశోక్ తండ్రి లక్ష్మణ్ పి. శంకర్ తండ్రి రాములు [illegible] | 74 | 72/1 | 80 | 147 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 71 | పట్టా | మెట్ట | 5.02 | [illegible] | 69 | 72/7 | 51 | 70/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 70 | పట్టా | మెట్ట | 0.03 | [illegible] | 69 | 80 | 71 | 80 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 69 | పట్టా | మెట్ట | 2.24 | [illegible] | 68 | 71 | 51 | 80/3 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 68 | పట్టా | మెట్ట | 4.10 | [illegible] | 63 | 69 | 67 | 80 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 66 | పట్టా | మెట్ట | 3.02 | [illegible] పి. నాగేందర్ తండ్రి లాల్య పి. సీత భర్త పెద్ద రాములు కొడావత్ లక్ష్మి భర్త బాలు | 65 | 67 | 51 | 64/8 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 50 | లావుని పట్టా | మెట్ట | 4.00 | వడ్త్య రమణి భర్త రాజా (1.14) వడ్త్య తండ్రి కాద్య తండ్రి రావుజ (1.13) వడ్త్య సరోజ తండ్రి రవి (1.13) మీసాల దుర్గమ్మ భర్త రవి సాట సరిత భర్త రాము కుమార్ కడారి లింగమ్మ భర్త నర్సయ్య వడ్త్య కాద్య తండ్రి రాజ్య వడ్త్య రోజా భర్త రవి పి. మల్లమ్మ భర్త కృష్ణయ్య యం. శైలజ భర్త సతీష్ | 46 | 51 | VB/1 | 49 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | వాగు | పట్టా | మెట్ట | 0.29 | వాగు | 47 | 51/23 | 50 | 53 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 21.23 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-1, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్ట పరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 870/LA/PP/Advt/Pub/2025-26

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz. No. 159/2025
ఫైల్ నెం. G2/1597/2025 Dt: 24.11.2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలంలోని ఆలేయి గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మణ నిమిత్తము ఆలేరు గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన **ఎ.13.07 గుంటలు/సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మణ నిమిత్తము నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్-1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు.
కాబట్టి **ఎ.లు 13.07 గు.** భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మణ నిమిత్తము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: ఆలేరు మండలం: తెల్కపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు/గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 260 | పట్టా | మెట్ట | 2.26 | కొట్టె బిచ్చాలు తండ్రి అచ్చయ్య (0.23) కొట్టె వెంకటయ్య తండ్రి అచ్చయ్య (0.21) కొట్టె నాగరాజు తండ్రి రామకృష్ణ (0.19) కొట్టె లక్ష్మ మ్మ భర్త సలేశ్వరం (0.23) | 261 | x-1 | 259 | 269 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 261 | పట్టా | మెట్ట | 2.02 | కెసాని రామేశ్వరమ్మ భర్త రమణ రావు కెసాని శ్రీనివాస రావు [illegible] | 260 | 260 | x | 268/-2 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 257 | పట్టా | మెట్ట | 2.37 | [illegible] | 254 | 258 | 14 | 256 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 254 | పట్టా | మెట్ట | 1.11 | [illegible] | 253 | 257 | x | 16/-2 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 253 | పట్టా | మెట్ట | 0.31 | [illegible] | 252 | 254 | 18 | 251 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 252 | పట్టా | మెట్ట | 0.01 | [illegible] | 247 | 253 | 328 | 248 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 243 | పట్టా | మెట్ట | 1.33 | [illegible] | 363/18 | 247 | 340 | 242 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 242 | పట్టా | మెట్ట | 1.26 | [illegible] కడెం బచ్చయ్య తండ్రి చిన్న నాగయ్య కడెం నిరంజన్ తండ్రి చిన్న నాగయ్య కడెం బాలయ్య తండ్రి కడెం నాగయ్య కడెం శంకర్ తండ్రి కడెం వీరయ్య కడెం కాశన్న తండ్రి కడెం బాలయ్య కడెం ఈశ్వరమ్మ భర్త కడెం కర్రెన్న | 241 | 243 | 363/18 | 363/18 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 13.07 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వ నైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.
భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-1, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్ట పరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 873/LA/PP/Advt/Pub/2025-26



# జనరల్
STATE & REGIONAL NEWS



మహిళా షూటర్ ఈషా సింగ్ శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్‌ను డిజిపి కార్యాలయంలో కలిశారు. ఇటీవల ఈజిప్ట్ దేశ రాజధాని కైరో లో జరిగిన ప్రపంచ షూటింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడంతో పాటు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మిక్స్‌డ్, బృందం పోటీలలో మరో రెండు సిల్వర్ మెడల్స్‌ని గెలుచుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ శాఖ
జిల్లా కలెక్టర్ కార్యాలయం,
కరీంనగర్

ప్రో.నెం.జి1/3162/2025 తేది: 22-11-2025

ఫారం-VI

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013, కేంద్ర చట్టము నెం. 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1) ను అనుసరించి).

(ప్రాథమిక ప్రకటన)

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టరు, కరీంనగర్ గారి ఆదేశానుసారము దిగువ నిర్దిష్ట పరచిన గంగాధర మండలం లోని నారాయణ పూర్ గ్రామ పరిధిలో గల యీ దిగువ షెడ్యూలు నందు చూపబడిన **(2.31)** ఎకరముల భూమి 'గంగాధర (నారాయణ పూర్) చెరువు కట్ట పొడగింపు' కొరకు ప్రజా ప్రయోజనార్థమై అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్ -11, ఫేజ్ - 1 క్రింద మరియు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారు బావిస్తున్నందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము - 2013 లోని. సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ ఉత్తర్వు నెం. 47, ఐ&సిఎడి (ఎల్.ఎ.ఆర్ఆర్/ఎ2), శాఖ, తేది: 25-07-2017 ద్వారా శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్- II, ఫేస్ - 1 ను భూ సేకరణ చట్టము, 2013. (30/2013) లోని చాప్టర్ - II & III ల లోని నిభంధనల నుండి మినహాయింపు ఇస్తూ ఆదేశాలను జారీ చేసినారు.
కావున కరీంనగర్ జిల్లాలో గంగాధర మండలం లోని నారాయణ పూర్ గ్రామ పరిధిలో గల ఎక్కువ లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న భూమి ప్రామాణిక కొలతల విస్తీర్ణం **ఎ. 2.31 గుం.ల** భూమి యొక్క వివరములతో ఈ క్రింద చూపిన విధముగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము: నారాయణపూర్ మండలము: గంగాధర జిల్లా: కరీంనగర్

| సర్వే నెం. | భూమి రకం (మెట్ట/తరి/ ప్రభుత్వ/పట్టా/ఇనామ్) | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము (ఎకరములు) | పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా | అనుభవదారు(ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా | ఇతర వివరములు (నిర్మాణాలు, చెట్లు) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | పట్టా/ మెట్ట | 0.08 | బాబు సాయెబు (నల్లగొండయ్య); బొంగాని లచ్చయ్య (లింగయ్య); పలకల పుష్పలత (నర్సయ్య) | బాబు సాయెబు (నల్లగొండయ్య); బొంగాని లచ్చయ్య (లింగయ్య); పలకల పుష్పలత (నర్సయ్య) | - |
| 320 | పట్టా/ మెట్ట | 0.21 | రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); రాచకొండ లక్ష్మణ్ రావు (కిష్టయ్య); రాచకొండ సుధాకర్ (నారాయణరావు); ఇళ్ళు (గృహ స్థలాలు) | రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); రాచకొండ లక్ష్మణ్ రావు (కిష్టయ్య); రాచకొండ సుధాకర్ (నారాయణరావు); ఇళ్ళు (గృహ స్థలాలు) | - |
| 321 | పట్టా/ మెట్ట | 0.00 1/2 | ఇళ్ళు (గృహ స్థలాలు) | ఇళ్ళు (గృహ స్థలాలు) | - |
| 344 | ప్రభుత్వ | 0.10 | చింతలతాడెం నారాయణ (నర్సయ్య); చింతలతాడెం నర్సయ్య (లింగయ్య); కొత్తపల్లి సత్యనారాయణ (రామస్వామి); ప్రభుత్వ భూములు; కొత్తపెల్లి బ్రహ్మయ్య (రాఘవులు) | చింతలతాడెం నారాయణ (నర్సయ్య); చింతలలాడం నర్సయ్య(లింగయ్య); కొత్తపల్లి సత్యనారాయణ (రామస్వామి); ప్రభుత్వ భూములు; కొత్తపెల్లి బ్రహ్మయ్య (రాఘవులు) | - |
| 509 | ప్రభుత్వ | 0.18 | రాచకొండ అనసూయ (నర్సింగరావు); సుంకె పెద్ద వీరయ్య (ఎల్లయ్య); సుం భూమయ్య (మల్లయ్య); సుంకె నర్సయ్య (రాజయ్య) ఎల్లయ్య; సుంకె మల్లయ్య (చిన్న లింగయ్య); షరా సుంకె (జాన్సన్); సుంకె పెద్ద రాజయ్య (నర్సయ్య); సుంకె రాజయ్య (ఎల్లయ్య); బావండ్ల మల్లయ్య; రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); సుంకి ఎల్లయ్య (ఎల్లయ్య); చిల్కుల మహంకాళి (మల్లయ్య); ఎం. వెంకట్రాజం; సుంకె శంకరయ్య (రాగయ్య) | అనసూయ (నర్సింగరావు); సుంకి పెద్ద వీరయ్య (ఎల్లయ్య); సుంకె భూమయ్య (మల్లయ్య); సుంకె నర్సయ్య (రాజయ్య) ఎల్లయ్య; సుంకి మల్లయ్య (చిన్న లింగయ్య); షరా సుంకె (జాన్సన్); సుంకె పెద్ద రాజయ్య (నర్సయ్య); సుంకె రాజయ్య (ఎల్లయ్య); బావండ్ల మల్లయ్య; రాచకొండ జలపతిరావు (వెంకటరామయ్య); సుంకి ఎల్లయ్య (ఎల్లయ్య); చిల్కుల మహంకాళి (మల్లయ్య); ఎం. వెంకట్రాజం; సుంకె శంకరయ్య (రాగయ్య) | - |
| ఆబాది | - | 0.10 | ఆబాది | ఆబాది | - |
| ఆబాది పేరడి నం.1 | - | 0.07 | న్యాలకొండ అనంతరావు | న్యాలకొండ అనంతరావు | - |
| ఆబాది పేరడి నం.4 | - | 0.19 1/2 | ఎలగందుల శంకరయ్య; ఎలగందుల కొమురయ్య; ఎలగందుల మల్లేశం; బొడ్డ సుగుణ; బొడ్డ మల్లేశం; తమ్మిశెట్టి శంకరయ్య; ఎలగందుల భూమయ్య | ఎలగందుల శంకరయ్య; ఎలగందుల కొమురయ్య; ఎలగందుల మల్లేశం; బొడ్డ సుగుణ; బొడ్డ మల్లేశం; తమ్మిశెట్టి శంకరయ్య; ఎలగందుల భూమయ్య | - |
| ఆబాది పేరడి నం.5 | - | 0.05 | సాయిల్ల చిన్న బక్కయ్య; సాయిల్ల పెద్ద బక్కయ్య; ఒళ్లెం బక్కయ్య; మేర వెంకయ్య | సాయిల్లు చిన్న బక్కయ్య; సాయిల్ల రాజలింగయ్య సాయిల్ల పెద్ద బక్కయ్య; ఒళ్లెం బక్కయ్య; మేడిశెట్టి నర్సయ్య & ఒళ్లెం బక్కయ్య | - |
| ఆబాది పేరడి నం.6 | - | 0.12 | మెరుపాల మొండయ్య; మెరుపాల బీరయ్య; మ్రి భూమయ్య; మెరుపాల పోచయ్య; సాయిల్ల మల్లయ్య | మెరుపాల మొండయ్య; మెరుపాల బీరయ్య; మరి భూమయ్య; బోయినపల్లి మల్లయ్య ఒళ్లెం బక్కయ్య; సాయిల్ల మల్లయ్య | - |
| | మొత్తం | 2.31 | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము - 2013, సెక్షన్ 11(1) ప్రకారము, సంబంధిత భూ యజమానులందరికి తెలియజేయుటకు గాను జారీ చేయనైనది.
భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, కరీంనగర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్స్ కరీంనగర్ గారి కార్యాలయములందు ఉంచడమైనది. ఇట్టిది సంబంధిత వ్యక్తులు, ఏదైన పని దినములందు కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కలెక్టరు, కరీంనగర్ మరియు భూసేకరణ అధికారి/ ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్స్ కరీంనగర్ గారలు గాని, వారి సిబ్బంది ఇట్టి భూ సేకరణకు సంబందించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారము, భూమిని త్రవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనయినది.
సదరు చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా, ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి, షెడ్యూలులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/ తాకట్లకు సంబంధించి చర్యలు చేపట్టరాదు.
ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో, వ్యవసాయ బావిలో ఎలాంటి సంబంధము ఉన్న వ్యక్తులైన భూ సేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోగా జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారికి/ ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్స్ కరీంనగర్ గారికి లిఖిత పూర్వకముగా తెలియచేసుకోవచ్చును.

సం/- భూ సేకరణ అధికారి & ప్రత్యేక ఉప కలెక్టర్, సేకరణ మరియు ఆర్ & ఆర్, నీటి పారుదల ప్రాజెక్ట్స్ కరీంనగర్.
సం/- అదనపు కలెక్టర్, కరీంనగర్
సం/- జిల్లా కలెక్టర్, కరీంనగర్

DIPR RO NO. 883/LA/PP/Advt/Pub/2025-26

## గల్ఫ్ ఎన్ఐఆర్ పాలసీ అధ్యయనం కోసం జిల్లాల పర్యటన

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనలో భాగంగా గల్ఫ్ కార్మికుల వలసలు, సమస్యలు, పరిష్కారాలపై అధ్యయనం చేసే క్రమంలో డిసెంబర్ నెలలో గల్ఫ్ ప్రభావిత జిల్లాలలో పర్యటిస్తామని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికులు, అక్కడి నుంచి తిరిగి వచ్చిన వారితో సహా గల్ఫ్ కుటుంబాలను కలిసి వారి నుంచి సమాచారం సేకరిస్తామని వారు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, జన్నారం ప్రాంతాలలో డిసెంబర్ 3, 4 తేదీలలో పర్యటిస్తామని వినోద్, భీంరెడ్డిలు తెలిపారు.

# సిబ్బందిపై దాడులు ఆపకపోతే విధుల బహిష్కరణ

ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ హెచ్చరిక

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్‌టిసి సిబ్బందిపై దాడులు క్రమంగా పెరుగుతున్నాయని, ఇలాగే కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా బస్సులు నిలిపివేసి విధులను బహిష్కరిస్తామని ఎంప్లాయీస్ యూ నియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్నలు హెచ్చరించారు. ఇటీవల సిరిసిల్ల డ్రైవర్‌పై దాడిని మరువక ముందే 24న హకీంపేట డిపో సిబ్బందితో పాటు అడ్డువచ్చిన ప్రయాణికులపై అమానుషంగా దుండగులు దాడి చేశారని, వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో ఫారూఖ్ నగర్ డిపోలో పని చేస్తున్న యు.రమేష్(కండక్టర్)పై డ్యూటీలో ఉండగా దుండగులు దాడి చేసి తీవ్రంగాగా యపరచడంతో ప్రస్తుతం నడవ లేని స్థితిలో ఉండి కండక్టర్ డ్యూటి చేయలేకపోతున్నాడని, అతనికి ఒడి డ్యూటి ఇవ్వాలని బస్‌భవన్ చుట్టూ తిరిగినప్పటికి అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీ ఇవ్వడానికి ఒప్పుకోకపోవడం తో జీవనోపాధి కోల్పోయి పూట గడవని స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ యాదగిరిగుట్టకు చెందిన డ్రైవర్‌ను ఒక ప్రయాణికురాలు ఆపమన్నచోట ఆపలేదని తన భర్తకు ఫోన్ చేయగా, ఆమె భర్త, కుమారుడు కలిసి డ్రైవర్‌ను విచక్షణా రహితంగా కొట్టారని, దాడి చేసినవారికి ఎలాంటి శిక్ష విధించలేదన్నారు. అలాగే హయత్ నగర్ డిపోకు చెందిన డ్రైవర్‌ను ఒక మహిళా ప్రయాణికురాలు మెడపై కొట్టడంతో ఎముకలు దెబ్బతిని మెడికల్ అన్‌ఫిట్ అయ్యాడని, ప్రస్తుతం అతడు జీవనోపాధి కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం నెట్టివేయబడిందని చెప్పారు. వీటికితోడు ఎదురుగా వచ్చే వాహనాల తప్పిదాల వలన యాక్సిడెంట్లకు గురైన డ్రైవర్లు, కండక్టర్లు తీవ్ర గాయాల కారణంగా తమ తమ విధులు నిర్వహించలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. వీరికి యాజమా న్యం మానవతా దృష్టితో ఇతర డ్యూటీలు కేటాయించి ఆ కు టుంబాలను ఆదుకోవాల్సి ఉండగా యా జమాన్యం కనికరం లేకుం డా వారిని రాజీనామా చేసి వెళ్ళిపోయేలా చేస్తోందని విమర్శించారు. కావున విధి నిర్వహణలో దాడులకు గురై న సిబ్బందితో పాటు ప్రమాదాలకు గురైన సిబ్బందికి అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి సిబ్బందిపై జరుగుతున్న దాడుల పట్ల తెలంగాణ ప్రభు త్వం వెంటనే స్పందించి, తగిన రక్షణ కల్పించడంతో పాటు సి బ్బందిపై దాడులకు పాల్పడినవారిని అరెస్ట్ చేసేలా చట్టం రూ పొందించాలన్నారు. తక్షణ ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు పోలీసు డిపార్ట్‌మెంట్ కు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి, రవాణాశాఖ మంత్రితో పాటు మెనెజింగ్ డైరెక్టర్‌కి లేఖలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.



టూరిజం కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు

# సమాన పనికి సమాన వేతనాలివ్వాలి

టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) మంత్రి జూపల్లికి లేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** టూరిజం కార్పొరేషన్‌లో గత 23 సంవత్సరాల నుండి పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని, పదవీ విరమణ వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్, కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌ఎ చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు వి.ఎస్.బోస్, ప్రధాన కార్యదర్శి సబ్బురాజమౌళితో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మంగళవారం కలిసి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూరిజం కార్పొరేషన్‌లో శాశ్వత ఉద్యోగులతో సమానంగా గత 23 సంవత్సరాలుగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరికి సమాన పనికి సమాన వేతనాలు ఇస్తామని గతంలోనే యాజమాన్యం చెప్పినప్పటికీ, అమలు కాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వయోపరిమితి 61 సంవత్సరాలకు పెంచాలని ఉద్యోగులు గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించారని ప్రస్తుతం చెల్లించడం లేదన్నారు. మానవతాదృక్పథంతో శాశ్వత ఉద్యోగుల తరహాలోనే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.



# సిపిఐ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి మృతి

సిపిఐ నాయకుల సంతాపం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి, ఎఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకులు వి.ఎల్ నరసింహారెడ్డి మృతి పట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం నిజామాబాద్ జిల్లా సిపిఐ పార్టీకి, ఎఐటియుసికి తీరని లోటు అని అన్నారు. ఆయన న్యాయవాదిగా కూడా పని చేశారని, ప్రజాసమస్యల పైన అనేక పోరాటాలు చేశారని పల్లా వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. నరసింహారెడ్డి మృతి పట్ల పల్లా తన సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**పేద ప్రజల అభ్యున్నతికి అనేక పోరాటాలు చేశారు : కూనంనేని**

నరసింహారెడ్డి గుండెపోటుతో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు అన్నారు. నరసింహారెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కార్మికులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేశారని కూనంనేని సాంబశివ రావు అన్నారు.





**కష్టజీవులందరికీ తీరని లోటు : పశ్యపద్మ**

ప్రముఖ న్యాయవాదిగా, సిపిఐ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నాయకునిగా, కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా పని చేసిన నరసింహారెడ్డి మరణం కష్టజీవులందరికీ తీరని లోటు అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ అన్నారు. నరసింహారెడ్డి పిన్న వయస్సులోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై విద్యార్థి ఫెడరేషన్‌లో పని చేశారన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో లా గ్రాడ్యుయేట్ పూర్తి చేశారని, ఢిల్లీ విద్యార్థి ఫెడరేషన్‌లో కార్యవర్గ సభ్యునిగా పని చేశారని పేర్కొన్నారు. నరసింహారెడ్డి కష్టజీవులకు అండగా నిలబడి స హాయ సహకారాలను అందించారని, ఆయనకు విప్లవ జోహార్లు అని, నరసింహారెడ్డి కుటుంబ సభ్యులకు పశ్యపద్మ సానుభూతిని వ్యక్తం చేశారు.

**పేదల కోసం చివరి శ్వాస వరకు కృషి : బొమ్మగాని ప్రభాకర్**

ప్రముఖ న్యాయవాది, సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి వి.ఎల్.నరసింహారెడ్డి మృతిపట్ల ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్. ఐఎఎల్ నాయకులు కెవిఎల్ విచారం వ్యక్తం చేశారు. కామారెడ్డిలోని ఆయన నివాసంలో నరసింహారెడ్డి భౌతికఖాయాన్ని సందర్శించి పుష్పగుచ్ఛలతో నివాళులు అర్పించారు. అనంతరం సంతాపం తెలిపారు.



# హుస్నాబాద్ నియోజకవర్గానికి రూ.5,66,16,000 వడ్డీలేని రుణాల

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,66,16,000 వడ్డీలేని రుణాల చెక్కులను తెలంగాణ బిసి,రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం మినిస్టర్ క్వాటర్స్‌లో హుస్నాబాద్ నియోజకవర్గం 7 మండలాలకు చెందిన చెక్కులను 5329 స్వయం సహాయక సంఘాలకు పంపిణీ చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలు ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు మహిళ సంఘాలు అర్థికంగా ఎదుగుతున్న సందర్భంగా బ్యాంకులు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నయని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క మహిళ సంఘాల్లో చేరి అర్థికంగా ఎదగాలని మీకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కోన్నారు.

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
తెలంగాణ విద్య & సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ :: హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీస్
టెండర్ నోటీసు నెం. SE/TGEWIDC/HYD/NIT/824 to 893/2025-26, తేదీ: 25-11-2025
అర్హత కలిగిన కాంట్రాక్టర్లందరి నుండి ఈ క్రింది వాటి కోసం టెండర్లు ఆహ్వానించడమైనది : (1) NABARD RIDF-XXIX కింద ఆదిలాబాద్, కుమురం భీమ్ అసిఫాబాద్. మంచిర్యాల, నిర్మల్ జిల్లాలలోని 68 KGBVs లలో అదనపు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం (అంచనా వ్యయం రూ.15.62 నుండి రూ.172.05 లక్షలు). (2) అదిలాబాద్‌లోని చింతమానేపల్లి వద్ద (రూ.31లక్షలు) c/o MRC బిల్డింగ్. (3) మంచిర్యాల జిల్లా TSMS లింగాపూర్ (2nd call) (రూ.45.50లక్షలు) బాలికల హాస్టల్ నుండి మోడల్ స్కూల్ వరకు బ్యాలెన్స్ వర్క్.
సమర్పణ మరియు రశీదు కోసం చివరితేదీ, ఆన్‌లైన్‌లో బిడ్ వేయండి : తేదీ 20-12-2025 సాయంత్రం 5గంటల వరకు.
మరిన్ని పూర్తి వివరాల కోసం https:tender.telangana,gov.in లో చూడవచ్చు. లేదా సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, TGEWIDC,3వ బ్లాక్, 4వ ఫ్లోర్, రాజీవ్ విద్యా మిషన్ బిల్డింగ్, SCERT కాంపౌండ్, Opp : E-Gate, L.B.స్టేడియం, హైదరాబాద్ వద్ద వ్యక్తిగతంగా కలువవచ్చు. లేదా ఫోన్ నెం: 29565991లో సంప్రదించగలరు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, TGEWIDC, హైదరాబాద్.
DIPR R.O. No. : 11401-PP/CL/ADVT/1/2025-26, Date: 25-11-2025

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, TGEWIDC.
సంక్షేమ భవన్ ఆఫీస్ కాంప్లెక్స్, మిర్యాలగూడ రోడ్, నల్లగొండ.
CTN-టెండర్ నోటీస్ నెం. 11/EE/TGEWIDC/NLG/WHS/NIT Nos. 74 to 87/2025-26, తేదీ : 22-11-2025
నల్లగొండ, సూర్యాపేట మరియు భువనగిరి జిల్లాల అంచనా వ్యయం ఒక్కో పనికి రూ.1.10లక్షలతో ZPHS/MPUPS/MPPS/TSMS/TW ఆశ్రమ పాఠశాలలు / TSWREIS పాఠశాలల్లో (14 ప్యాకేజీలకు 99 పనులు) వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థల నిర్మాణం కోసం అర్హులైన కాంట్రాక్టర్లందరి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది.
1) సమర్పణ మరియు రసీదుకు చివరి తేదీ: 12-12-2025 సాయంత్రం 4గంటల వరకు ఆన్‌లైన్‌లో బిడ్ చేయండి.
గమనిక : G.O.Ms.No. 59, I & CAD (సంస్కరణలు) విభాగం తేదీ 21-05-2018 ప్రకారం SC సొసైటీలు మరియు NIT No. 80 ST సొసైటీలు మరియు Nit No. 85 వడ్డెర / సగర సొసైటీలకు NIT No.s. 74 & 81 రిజర్వు చేయబడ్డాయి.
పూర్తి వివరాల కోసం https://tender.telangana.gov.in లో చూడవచ్చు. లేదా పైన పేర్కొన్న పనిదినాలలో, కార్యాలయ వేళల్లో నల్లగొండలోని TGEWIDC ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను వ్యక్తిగతంగా సంప్రదించవచ్చు. లేదా ఫోన్ నెం. 8008102825 లో సంప్రదించవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ TGEWIDC, నల్లగొండ.
DIPR R.O. No. : 11344-PP/CL/ADVT/1/2025-26, Date: 25-11-2025



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఎఫ్‌సిఆర్‌ఐను సందర్శించిన బిహార్ అటవీశాఖ అధికారులు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణలో ఉన్న అటవీ కళాశాలతో పాటు అటవీ పరిశోధన సంస్థ (ఎఫ్‌సిఆర్‌ఐ) ను అధ్యయనం చేసేందుకు బీహార్ కుచెందినముగ్గురు ఐఎఫ్‌ఎస్ అధికారులు హైదరాబాద్‌కు వచ్చారు. 2016 లో ప్రారంభమైన ఎఫ్‌సిఆర్‌ఐ త్వరిత గతిన వేగంగా అభివృద్ధి చెందడం ప్రస్తుతం దేశంలోని అటవీ విద్యా సంస్థల్లో ఒకటిగా అగ్రస్థానంలో పేరు పొందిందని.ప్రవేశాలు అత్యుత్తమ స్థాయిలో జరుగుతుండటం, ఇక్కడి బోధన విధానం, పరిశోధనా పద్ధతులు, విద్యార్థుల శిక్షణ, ఆధునిక ఇన్ఫ్రాస్ట్రక్చర్, లాబొరేటరీలు, ఫీల్డ్ ఎక్విప్మెంట్ ఎఫ్‌సిఆర్‌ఐలో ఉన్నత ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు. సంస్థలో అమలవుతున్న సిలబస్ గుర్తింపు పొందినదని వారు ప్రత్యేకంగా గమనించారు. తరువాత వారు హరితనిధి స్కీమ్‌ను కూడా పరిశీలించారు. ఈ పథకం ఎలా ప్రారంభమైందీ,నిధులసేకరణ–వినియోగంఎలాజరుగుతుందీ,పారదర్శక వ్యవస్థ, గ్రామీణస్థాయిలో అమలయ్యే విధానాలు వంటి అంశాలను అటవీ దళాల ప్రధాన సంరక్షణాధికారిణి డాక్టర్ సి. సువర్ణ వారికి వివరించారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

### నేటి నుంచి సిఎం సమీక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్: వచ్చేనెల 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణకు సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్2047 డాక్యుమెంట్‌కుతుది మెరుగులు దిద్దుతారు. సోమవారం నుంచి నవంబర్ 30 వరకు బంజారా హిల్స్‌లోని కమాండ్‌కంట్రోల్ సెంటర్‌లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు.

### సమావేశాల షెడ్యూల్..

* నవంబర్ 25న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లుపై సమావేశంలో ఈ సమావేశంలో సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొంటారు.
* నవంబర్ 26న లాజిస్టిక్స్, ఏర్పాట్లపై సమీక్ష. ఇందులో సిఎంతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు సంబంధిత అధికారులు పాల్గొంటారు
* నవంబర్ 27న మౌలిక వసతులు, అభివృద్ధిపై సమీక్ష. ఇందులో సిఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు.
* నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సమావేశం. సాయంత్రం 4 గంటలకు సిఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై సమీక్ష ఇందులో మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులు పాల్గొంటారు.
* నవంబర్ 29న వ్యవసాయం, సంక్షేమ విభాగాలపై సాయంత్రం 4 గంటలకు సమీక్ష. ఇందులో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులు పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు జరిగే సమీక్షలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క , మోహమ్మద్ అజరుద్దీన్‌లు పాల్గొంటారు.
* నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సమీక్ష.. ఇందులో సిఎంతోపాటు మంత్రి దామోదర్ రాజనరసింహ, అధికారులు పాల్గొంటారు.

## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

### మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు




ప్రజాపక్షం/హైదరాబాద్: గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటిసారి రైతులకు సంబంధించిన చట్టాలను రైతుల దృష్టికి తీసుకెళ్లామని, కేంద్రం ప్రవేశపెట్టిన 'విత్తన ముసాయిదా బిల్లు'లోని అంశాలను వివరించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వివరించారు. రైతుల కోసం చేసే చట్టాలపై గతంలో ఎప్పుడూ చర్చించలేదని, ఇదొక కొత్త అధ్యాయం అని, ఇంతకు ముందు ఎప్పుడు ఇలాంటి విధానాలు ఏ ప్రభుత్వం కూడా తీసుకురాలేదని తెలిపారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ బి.అన్వేష్ రెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సచివాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రవేశపెట్టిన నూతన విత్తన బిల్లు 2025 ముసాయిదాను రైతులకు క్లుప్తంగా వివరించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుండి రాతపూర్వకంగా అభిప్రాయలు సేకరించి, ప్రభుత్వానికి సమర్పించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని మంత్రి తుమ్మల ఆదేశించారు. అలాగే జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 16 జిల్లాల్లోని రైతులకు 50 శాతం సబ్సిడీపై 5500 క్వింటాళ్ల వరి విత్తనాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రైతు నేస్తంలో ఆయిల్ పామ్ పంటల్లో అంతర పంటల సాగు ఆవశ్యకత గురించి, వరి పంట కోత అనంతరం వరి కొయ్యలను కాల్చకుండా భూమిలో దున్ని పర్యావరణాన్ని సంరక్షించాలని రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామగ్రామాన తిరిగి అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. గత ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించి, వాటిని నిరుపయోగంగా వదిలేసిందని, తమ ప్రభుత్వం ఏర్పడగానే, రైతు వేదికలలో దృశ్య,శ్రావణ మాధ్యమాలను ఏర్పాటు చేసి, వాటిని రైతుల కోసం ఉపయోగిస్తున్నామని వివరించారు. కాగా రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సునీల్ ఇంతకు ముందు ఉన్న, ప్రస్తుతం ప్రవేశపెడుతున్న కొత్త చట్టాలలోని ముఖ్యాంశాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎంఎల్‌ఎ కోరం కనకయ్య, వ్యవసాయ సంచాలకులు డా. బి. గోపితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పర్యవేక్షణపై దిశానిర్దేశం



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారుల ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం డిజిపి కార్యాలయంలో జరిగింది. 2023 బ్యాచ్‌కు చెందిన మందారే సోహం సునీల్, రాహుల్ కాంత్, అయషా ఫాతిమా, మనీషా నెహ్రా (2024 బ్యాచ్ )లు డిజిపి కార్యాలయంలో వివిధ విభాగాలను సందర్శించి అక్కడ పనితీరును తెలుసుకున్నారు. మొదటగా శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ను కలిసి శాంతి భద్రతల ను పర్యవేక్షించే విధానాన్ని, ఎదుర్కోవాల్సిన అంశాలు గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా, రాష్ట్రంలో ఆర్గనైజేషన్ సెటప్ గురించి శాంతి భద్రతల ఎఐజి రమణకుమార్, పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగల గురించి టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డిజిపి వి.వి.శ్రీనివాసరావు, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ గురించి ఐజిపి (పి అండ్ ఎల్) ఎం .రమేష్, ఆర్గనైజేషన్ కార్యకలాపాలపై అడిషన్ డిజిపి స్వాతి లక్రా, మహిళా భద్రతా విభాగం చర్యల గురించి అడిషనల్ డిజిపి చారుసిన్హా లను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో ఐదు వారాలపాటు శిక్షణ పూర్తి అయిన అనంతరం వీరు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జిల్లా స్థాయి శిక్షణ పొందనున్నారు. మహారాష్ట్ర కు చెందిన మందార సోహం సునీల్ కరీంనగర్ కమిషనరేట్ లోనూ, జార్ఖండ రాష్ట్రానికి చెందిన రాహుల్ కాంత్ అదిలాబాదు జిల్లాలోనూ, మధ్యప్రదేశ్ కు చెందిన ఆయాస ఫాతిమా సిద్దిపేట కమిషనరేట్ లోనూ, రాజస్థాన్ కు చెందిన మనీష్ నెహ్రా ములుగు జిల్లాలో శిక్షణ పొందనున్నారు.

## ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం

### 'తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ -2)' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




ప్రజాపక్షం/హైదరాబాద్: ఆశాజనక వృద్ధి కేంద్రాలుగా మారుతున్న ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. డిజిటల్ కనెక్టివిటీ, ఎంటర్‌ప్రెన్యూర్షిప్, టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్, లైఫ్ సైన్సెస్, బయో ఇన్నోవేషన్, రూరల్ గ్రోత్ తదితర రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యానికి సమగ్ర రోడ్ మ్యాప్ ను రూపొందిస్తామన్నారు. రాజ్ భవన్ లో మంగళవారం నిర్వహించిన 'తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ 2)' ప్రారంభోత్సవంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకునే గొప్ప మనస్సు తెలంగాణ ప్రజలది అని వివరించారు. కనెక్టివిటీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి సవాళ్లను సైతం అధిగమించి డిజిటల్ అక్షరాస్యత, ఐటి స్కిల్లింగ్, ఫిన్ టెక్, డిజిటల్ సర్వీస్ లను ఈశాన్య రాష్ట్రాలు అందిపుచ్చుకుంటున్నాయన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భావితరాల అవసరాలకు అనుగుణంగా నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఆ దిశగా రేపటి తెలంగాణ కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్, ఎఐ యూనివర్సిటీ, ఎఐ సిటీ, దేశంలోనే తొలి ఏఐ ఆధారిత డేటా ఎక్స్ ఛేంజ్, ఎఐ ఇంటిగ్రేటెడ్ అకడమిక్ కరిక్యులం... కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ హబ్ గా మార్చుతాయన్నారు. లైఫ్‌సైన్సెస్ రంగంలో స్టార్టప్ లను ప్రోత్సహించేందుకు టీ హబ్ తరహాలోనే 'వన్ బయో' పేరిట ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. 2047 నాటికి 'భారత్' సూపర్ పవర్‌గా మారాలంటే దేశంలోని ప్రతి ప్రాంతం ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కలిసి ఎదగాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమన్నారు. రాబోయే రోజుల్లో నార్త్ ఈస్ట్ తెలంగాణ టెక్ కారిడార్, జాయింట్ ఇన్నోవేషన్ ల్యాబ్స్, బయో ఇంక్యూబేటర్స్ క్రియేటివ్ టెక్ స్టూడియోలు, గ్రీన్ ఎనర్జీ కొలాబరేషన్స్ తదితర అంశాల్లో ఈశాన్య రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామన్నారు.

## మ్యూజియం ఏర్పాటుకు చొరవ చూపాలి



ప్రజాపక్షం/హైదరాబాద్: ఆదివాసి జానపద ప్రాదేశిక జీవన విధానాలను, కళాత్మక వ్యక్తీకరణాలను ప్రతిబింబించే ఐదు వేల కళా ఖండాలను భద్ర పర్చేందుకు మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని ఆది ధ్వని ఫౌండేషన్ కమిటీ ప్రతినిధి బృందం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు , సిఎం ప్రజావాణి ఇన్‌చార్జ్ డాక్టర్ చిన్నారెడ్డితో మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆది ధ్వని ఫౌండేషన్ సభ్యులు ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ మనోజ, ప్రొఫెసర్ గంటా జలంధర్ రెడ్డి, ప్రముఖ శిల్పి ఎం.వి.రమణారెడ్డి, సీనియర్ సంపా దకులు కె.రామచంద్రామూర్తి, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో అధిక మొత్తంలో 18 ఆదివాసి తెగలు, బడుగు వర్గాలు, వారి ఉప కులాలు తయారు చేసిన సంగీత వాద్యాలు, లోహ కళా కృతులు, సాహిత్య సాంస్కృతిక రంగాలకు చెందిన విలువైన వస్తువులను ఒక మ్యూజియంలో భద్ర పర్చేందుకు గత రెండు సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నామని కమిటీ సభ్యులు చిన్నారెడ్డికి వివరించారు. హైదరాబాద్ లోని మాదాపూర్ కావూరి హిల్స్ ప్రాంతంలో ఉన్న ఎం.పిసిసి ( జీ +1 ) భవనాన్ని కేటాయించాలని కోరారు. ఇందుకు చిన్నారెడ్డి స్పందిస్తూ ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మ్యూజియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీనిచ్చారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**నెం. C/E - Auctions Catalogue/SC/2025–26, తేదీ: 24.11.2025** PUB/1492

వాణిజ్య ఆదాయం మరియు ఎన్‌ఎఫ్‌ఆర్ కాంట్రాక్టులకోసం ఇ–వేలంపాటకు భారత రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం తరపున దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఆహ్వానం. ఆ ప్రకారం ఈ క్రింద జాబితాలకు ఇ-వేలంపాట ప్రక్రియ ఎస్‌సి డివిజన్ చేపట్టడమైనది. ఈ వివరాలన్నీ https://www.ireps.gov.in/ వెబ్‌సైట్‌లో ప్రకటించడమైనది.

క్ర.సం.1. **వర్గం** : ప్రకటనలు, **జాబితా నెం.** : ఎడివి–ఓటిహెచ్–ఎల్‌సి–ఎస్‌ఎసిహెచ్, వేలం ప్రారంభ తేదీ మరియు సమయం: 28 నవంబరు–25వ తేదీ మధ్యాహ్నం 1.00 గంటలకు, **సంబంధిత స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):** హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాలలో, 20701/02, 20629/30, 12791/92, 12723/24, 12721, బిఎంటి, **వేలం వివరాలు: 1.** వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 20701–-02 లోని అన్ని బోగీలలో ఫ్యాక్టరీ–ఫిట్టెడ్ 32'' లెడ్ టీవీల ద్వారా వాణిజ్య ప్రకటనల హక్కులు. **2.** ప్రయాణికుల రైలు నెంబరు 12723/24 (తెలంగాణ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ దక్కన్–న్యూఢిల్లీ), 12791–92 (దనపూర్ ఎక్స్‌ప్రెస్ ఎస్‌సి–డిఎన్ఆర్),20629/30 (ఎస్‌సి–టివిసి శబరి ఎక్స్‌ప్రెస్)కు సమాచారం మరియు వినోదం కలగలిసిన బుక్‌లెట్‌లను పంపిణీ చేసే కాంట్రాక్టు. **3.** రైలు నెం.12791/92 సికింద్రాబాద్–దనపూర్ ఎక్స్‌ప్రెస్ (పూర్తిస్థాయిలో)కు వినైల్ ర్యాపింగ్ ప్రకటన కోసం కాంట్రాక్టు. **4.** రైలు నెంబరు 12723/24 (తెలంగాణ ఎక్స్‌ప్రెస్ (మూడు బోగీలకు) వెలుపలి భాగంలో (పూర్తిస్థాయిలో)వినైల్ ర్యాపింగ్ కోసం కాంట్రాక్టు. **5.** రైలు నెంబరు 12721 హైదరాబాద్–హజ్రత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్‌కు (పూర్తిస్థాయిలో) వినైల్ ర్యాపింగ్ ప్రకటనకోసం కాంట్రాక్టు. **6.** హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో:1 . రైల్వే గేట్ నెం.6 ఆల్వాల్ 2. ఎల్‌సి నెం.10 కెఎం 16/57–56 మల్కాజ్‌గిరి. 3.ఇ కాకతీయ నగర్ రోడ్ సమీపం ఎల్‌సి గేట్ ఎల్‌సి.నెం.9ఇ కెఎం15/24. 4.ఎల్‌సి గేట్ నెం.8ఇ నేరేడ్‌మెట్ రైల్వే స్టేషన్ సమీపం. మొత్తం చుట్టూతా ఉన్న సర్క్యులేటింగ్ ఏరియాతో కలిసి (స్టేషన్ బిల్డింగ్ వెలుపల/ప్లాట్‌ఫామ్). 5.ఎల్‌సి గేట్ వివేకానందపురం–సిడిఎం రోడ్ సమీపం. అమ్ముగూడ సమీపం ఎల్‌సి నెం.7 కెఎం 13/11–12. 6.సుచిత్ర క్రాస్‌రోడ్ హోర్డింగ్స్ 7. ఎల్‌సి నెం.29 ఎ ఎన్‌ఎల్ఆర్‌డి–కెక్యూడి. 7. ఒకేచోట కదలకుండా ఉండేవిధంగా బేగంపూట రైల్వే స్టేషన్ లోపల ప్రకటన ఏర్పాటు చేసేందుకు కాంట్రాక్టు.

క్ర.సం.2. **వర్గం** : మిశ్రమం, **జాబితా నెం.** : ఎసిడబ్ల్యుహెచ్–పార్కింగ్ రోడ్, **వేలంపాట ప్రారంభం తేదీ మరియు సమయం** : 28–నవంబరు–25 మధ్యాహ్నం 2.00 గంటలకు, **సంబంధిత స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):** ఆర్‌డిఎం, **వేలం వివరాలు:** రామగుండంలో ప్రీపెయిడ్ ఎసిడబ్ల్యుహెచ్ మరియు ద్విచక్ర/నాలుగు చక్రాల వాహనాలకు పార్కింగ్ నిర్వహణ, కార్యకలాపాల బాధ్యతలకు కాంట్రాక్టు.

క్ర.సం. 3. **వర్గం** : పార్కింగ్, **జాబితా నెం.** : పార్క్–మల్టీ ఐపి–ఎస్‌సిడి, **వేలంపాట ప్రారంభం తేదీ మరియు సమయం** : 29–నవంబరు–25 మధ్యాహ్నం 2.00 గంటలకు, **సంబంధిత స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):**హెచ్‌వైబి,ఎస్‌జెవిపి, బిటిఎన్‌ఆర్, **వేలం వివరాలు:** 1. హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో నాలుగు చక్రాల వాహనాల పార్కింగ్ కాంట్రాక్టు. 2.సంజీవయ్య పార్క్, భరత్‌నగర్ స్టేషన్స్ వద్ద పార్కింగ్ కాంట్రాక్టు

క్ర.సం.4. **వర్గం** : పార్కింగ్, **జాబితా నెం.** : ఎస్‌సి–ఎపిపి–పార్కింగ్, **వేలంపాట ప్రారంభం తేదీ మరియు సమయం** : 03–డిసెంబరు–25 మధ్యాహ్నం 12.00 గంటలకు, సంబంధిత **స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):** హఫీజ్‌పేట,లింగంపల్లి,భరత్‌నగర్,హైటెక్‌సిటీ, **వేలం వివరాలు:** హఫీజ్‌పేటవద్ద పార్కింగ్ కాంట్రాక్టు మరియు లింగంపల్లి, భరత్‌నగర్, హైటెక్‌సిటీ స్టేషన్ల వద్ద రేడియో టాక్సీ కాంట్రాక్టు.

క్ర.సం. 5. వర్గం : పార్కింగ్, **జాబితా నెం.** : మిశ్రమ–స్థిరంగా ఉండే సేవలు జాబితా నెం. : ఎస్‌సిపిఎస్‌ఎస్‌పిటిడి–ఎఫ్‌టిఆర్‌యుసికె, **వేలంపాట ప్రారంభం తేదీ మరియు సమయం** : 03–డిసెంబరు–25 మధ్యాహ్నం 1.00 గంటలకు, **సంబంధిత స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):** ఎల్‌కెపిఎల్, **వేలం వివరాలు:** 1.లకడీకాపూల్ రైల్వే స్టేషన్ వెనుకవైపు ఖాళీ భవంతిలో స్వల్పకాల నిద్ర వసతి పాడ్స్ ఏర్పాటు చేసే కాంట్రాక్టు. 2.లకడీకాపూల్ రైల్వే స్టేషన్ వద్ద చాట్ స్టాల్‌తోపాటు ఫుడ్ ట్రక్స్/జ్యూస్ బార్ ఏర్పాటు చేయడం, నిర్వహణ,కార్యకలాపాలు చేయుటకు కాంట్రాక్టు.

క్ర.సం. 6. **వర్గం** : పార్కింగ్, **జాబితా నెం.** : మిశ్రమ–స్థిరమైన సేవల జాబితా నెం. : ఎస్‌సి–పార్శెల్‌స్కాన్–2, **వేలంపాట ప్రారంభం తేదీ మరియు సమయం** : 04–డిసెంబరు–25 మధ్యాహ్నం 1.00 గంటలకు, **సంబంధిత స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):** ఎస్‌సి,హెచ్‌వైడి, సిహెచ్‌జెడ్, **వేలం వివరాలు:** సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు చర్లపల్లి రైల్వే స్టేషన్స్ వద్ద పార్శెల్ స్కానర్స్ ఏర్పాటు చేయడం, వాటిని నిర్వహణ,కార్యకలాపాలు కొనసాగించడం.

క్ర.సం.7. **వర్గం** : కేటరింగ్, **జాబితా నెం.** : ఎస్‌సి–సిఎటిజి–18–2025 **వేలంపాట ప్రారంభం తేదీ మరియు సమయం** : 04–డిసెంబరు–25 మధ్యాహ్నం 2.00 గంటలకు, **సంబంధిత స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):** ఎస్‌సి,హెచ్‌వైడి, ఎస్‌ఇఎం,సిహెచ్‌జెడ్, టిడియు, బిడిసిఆర్, ఎస్‌కెజెడ్‌ఆర్, **వేలం వివరాలు:** సెడమ్, చర్లపల్లి, తాండూర్, భద్రాచలం రోడ్ మరియు సిర్పూర్ కాగజ్‌నగర్ స్టేషన్స్ వద్ద కేటరింగ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం

క్ర.సం.8. **వర్గం** : డబ్బు చెల్లించి సేవలు పొందడం, **జాబితా నెం.** : పిఎన్‌యు–ఎస్‌సి–టిఓఐ–25–6. **వేలంపాట ప్రారంభం తేదీ మరియు సమయం** : 05–డిసెంబరు–25 ఉదయం 10.00 గంటలకు, **సంబంధిత స్టేషను(స్టేషన్లు)/రైలు(రైళ్ళు):** ఎల్‌టిఆర్‌ఆర్, **వేలం వివరాలు:** లాతూర్ రోడ్ రైల్వే స్టేషన్ వద్ద డబ్బు చెల్లించి మరుగుదొడ్ల సేవలు పొందడం.

క్ర.సం. 9, **వర్గం:** క్యాటరింగ్, **కేటలాగ్ నం.:** ప్రీమియం- స్టోర్, **వేలం ప్రారంభ తేదీ & సమయం:** 05- డిసెంబర్-25 14:00, **సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు):** BMT,WL, KZJ, **వేలం వివరాలు:** 1. బేగంపేట మరియు వరంగల్ రైల్వే స్టేషన్లలో ప్రీమియం స్టోర్ ఏర్పాటు మరియు నిర్వహణ కోసం ఒప్పందం 2. కాజీపేట రైల్వే స్టేషన్‌లో మొబైల్ స్టోర్ మరియు ఉపకరణాల ఏర్పాటు మరియు నిర్వహణ కోసం ఒప్పందం.

క్ర.సం. 10, **వర్గం:** MISC-STATIC, **కేటలాగ్ నం.:** MOB -FT-HYB-SC-1, **వేలం ప్రారంభ తేదీ & సమయం:** 06-డిసెంబర్- 25 13:00, **సంబంధిత స్టేషన్(లు)/ రైలు(లు):** SC,HYB, JET, **వేలం వివరాలు:** 1. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మొబైల్ స్టోర్ మరియు యాక్సెసరీల ఏర్పాటు మరియు నిర్వహణ కోసం ఒప్పందం. 2. జేమ్స్ స్ట్రీట్ మరియు హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లలో చాట్ స్టాల్‌తో కూడిన ఫుడ్ ట్రక్కులు/ జ్యూస్ బార్ ఏర్పాటు మరియు నిర్వహణ కోసం ఒప్పందం.

క్ర.సం. 11, **వర్గం:** చెల్లింపు మరియు ఉపయోగం, **కేటలాగ్ నం.:** PnU-SC-Toi-25-7, **వేలం ప్రారంభ తేదీ & సమయం:** 08- డిసెంబర్- 25 14:00, **సంబంధిత స్టేషన్(లు)/ రైలు(లు):** BDCR, **వేలం వివరాలు:** భద్రాచలం రైల్వే స్టేషన్‌లో చెల్లింపు మరియు ఉపయోగం టాయిలెట్లు.

క్ర.సం. 12, **వర్గం:** ప్రకటన, **కేటలాగ్ నం.:** ADVTS-MIXED -1, **వేలం ప్రారంభ తేదీ & సమయం:** 08- డిసెంబర్-25 14:00, **సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు):** 12721/22, 12791/92, 12757/58, KZJ, RDM, BPA, SKZR, JMKT, BMT, WL, **వేలం వివరాలు: 1.** రైలు నం. 12721/22 HYB-NZM-HYB దక్షిణ్ S/F ఎక్స్‌ప్రెస్ కోసం రైల్ ఇంటీరియల్‌లో ప్రకటన, **2.** రైలు నెం.12791/92 SC-DNR-SC దానపూర్ ఎక్స్‌ప్రెస్ కోసం, **3.** రైలు నంబర్: 12757/58: సికింద్రాబాద్ SKZR-సికింద్రాబాద్ కోచ్‌ల వైపులా వినైల్ చుట్టడం ద్వారా ప్రకటన, **4.** కాజీపేట రైల్వే స్టేషన్‌లో సర్క్యులేటింగ్ ఏరియాలో డిజిటల్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం ఒప్పందం, **5.** రామగుండం, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ మరియు జమ్మికుంట రైల్వే స్టేషన్ల సర్క్యులేటింగ్ ఏరియాలో స్టాటిక్ హోర్డింగ్‌ల ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం ఒప్పందం, **6.** బేగంపేట రైల్వే స్టేషన్ లోపల డిజిటల్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం ఒప్పందం, **7.** కాజీపేట రైల్వే స్టేషన్ లోపల డిజిటల్ స్క్రీన్‌ల ద్వారా ప్రకటనల కోసం ఒప్పందం, **8.** వరంగల్ రైల్వే స్టేషన్ లోపల స్టాటిక్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల ప్రదర్శన కోసం ఒప్పందం.

ఆసక్తిగల పార్టీలు మరియు కాంట్రాక్టర్లు దీనిని గమనించి, ఇ–వేలం నోటీసు గురించి వివరణాత్మక సమాచారం కోసం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించాలి. విచారణలు/వివరణల కోసం, దయచేసి దిగువ సంతకం చేసిన వారి కార్యాలయాన్ని సంప్రదించండి.

A1893 సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టిఆర్‌డి, సికింద్రాబాద్.


## నెహ్రూ జూలాజికల్ పార్కుకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ : మంత్రి కొండా సురేఖ



ప్రజాపక్షం/హైదరాబాద్: నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. అయితే ఈ సర్టిఫికేషన్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నెహ్రూ జులాజికల్ క్యూరేటర్ వసంతకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అందజేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ వరుసగా ఆరు సంవత్సరాలు ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొట్టమొదటి జూ అని మంత్రికి జూ ముఖ్య అధికారి వసంత తెలిపారు. ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్ నాణ్యతా నిర్వహణ ప్రమాణాలను నిర్ధారిస్తుందని చెప్పారు. వీటిలో జూస్ స్థిరమైన సేవా నాణ్యత, సమర్థవంతమైన, పారదర్శక అంతర్గత ప్రక్రియలు, జంతు సంరక్షణ, పెంపకంలో అనుసరించే ప్రామాణిక విధానాలు, టికెటింగ్ మరియు సందర్శకుల సేవలు, అత్యవసర ప్రతిస్పందన మరియు సిబ్బంది శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి ఇక్కడ ఉన్నాయని వివరించారు. ఏ జూకైనా ఐఎస్ఓ 14001 సర్టిఫికేషన్లు పొందడం ఒక పెద్ద విజయం అని చెప్పుకొచ్చారు. ఇది జూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పర్యావరణ నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని సూచిస్తుందన్నారు. ఐఎస్ఓ 14001: హైదరాబాద్ జూ అందుకున్న పర్యావరణ నిర్వహణ వ్యవస్థ వ్యర్థాల ఉత్పత్తిని పర్యవేక్షించడం, తగ్గించడం, శక్తి, నీటి వినియోగం, కార్బన్ పాదముద్ర, నివాస నిర్వహణ, కాలుష్య నియంత్రణ, బాధ్యతాయుతమైన వనరుల వినియోగం మరియు పరిరక్షణ, పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడంలో జంతుప్రదర్శనశాలల నిరంతర ప్రయత్నాలను సూచిస్తుందన్నారు. ఇంకా, జూ నిర్వహణకు జూ 5స్టార్ రేటింగ్‌ను కూడా పొందిందని, ఇది జూ పొందగలిగే అత్యున్నత గుర్తింపులలో ఒకటి అన్నారు. 5 స్టార్ రేటింగ్ సర్టిఫికేట్ జూ జంతు సంరక్షణ, సంక్షేమం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ పద్ధతులను అనుసరిస్తుందన్నారు. దాంతోపాటు, సుసంపన్నమైన, జాతులకు తగిన ఎన్‌క్లోజర్‌లను అందిస్తుందన్నారు. పోషకాహారం, పశువైద్య సంరక్షణ మరియు పారిశుధ్యం యొక్క అధిక ప్రమాణాలను నిర్ధారిస్తుందన్నారు.ధృవపత్రాలు హైదరాబాద్ జూను దేశంలోని ఇతర జూలకు ఒక బెంచ్‌మార్క్ సంస్థగా, జంతు సంక్షేమం, పరిరక్షణ, నిర్వహణలో అగ్రగామిగా, ప్రజాప్రతిష్ట, విశ్వసనీయతను పెంచడానికి దోహదపడుతుందన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**ప్రొఫార్మా 10-01**
**బహిరంగ ప్రకటన** PUB/1493

సౌత్ సెంట్రల్ రైల్వే లోని క్రింద పేర్కొనబడిన విభాగంలో పూర్తి అయిన విభాగంలో ఉన్న రైల్వే లైన్లు మరియు ప్రాంగణాల వినియోగదారులందరికీ 25000 ఓల్ట్, 50Hz., ac ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్లు సెక్షన్‌కు వ్యతిరేకంగా పేర్కొన్న తేదీ లేదా ఆ తర్వాత శక్తివంతం (ఎనర్జైజ్) చేయబడతాయని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. అదే తేదీ నుండి మరియు ఆ తేదీ నుండి ఓవర్ హెడ్ ట్రాక్షన్ లైన్ ఎల్లప్పుడూ లైవ్‌గా పరిగణించబడుతుంది. మరియు అనధికార వ్యక్తి ఎవరూ ఆ ఓవర్ హెడ్ లైన్ దగ్గరకు రాకూడదు. లేదా సమీపంలో పనిచేయకూడదు.

| సెక్షన్ | తేదీ |
|---|---|
| ఖానాపూర్ వద్ద ఫీడర్‌లైన్ శాశ్వత మళ్లింపు విద్యుద్దీకరణ Loc. నుంచి యార్డ్ సికింద్రాబాద్ డివిజన్‌లోని వికారాబాద్-పర్లి సెక్షన్‌లో KHNP/F-28 (Km/ Ch : 104/315.90) నుండి KHNP/F-70 (KM/Ch : 106 /49.90) | 27.11.2025 |

A1894 సం/- సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD, సికింద్రాబాద్.


## పారిశుద్ధ్యం మినహా.. అభివృద్ధిపై జరగని చర్చ

### అధిపత్య ప్రదర్శనకు వేదికగా జిహెచ్‌ఎంసి సర్వసభ్య సమావేశం



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎప్పటి మాదిరిగానే మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) సర్వసభ్య సమావేశం పార్టీలకు అధిపత్య ప్రదర్శనకు వేదికగా మారింది. ఎవరికి వారు అధిపత్యం ప్రదర్శించేందుకు ప్రయత్నించడంతో సభలో పలు సందర్భాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన పాలకమండలి సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పారిశుధ్యం మినహా ఇతర అంశాలు చర్చకు రాకుండానే ఆమోదం పొందాయి. పెద్దగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చ జరగకుండానే సభ ముగిసింది. సమావేశం మొత్తం వివాదాస్పద అంశాలే ఆధిపత్య ప్రదర్శనకు వేదికగా మారింది. సమావేశంలో అభివృద్ధి అంశాల కంటే హిల్టోపే పాలసీ, భూకుంభకోణ వ్యాఖ్యలు, వందేమాతరం వివాదం, ప్రధానంగా నిలిచాయి. పాలకవర్గం చివరి సమావేశం కావడంతో కౌన్సిల్ హాల్లో ఒకేసారి రాజకీయ నినాదాలు, వాగ్వాదాలు, నిరసనలు, గీతాల వివాదాలతో సభ మొత్తం అత్యంత ఉద్రిక్తతలు, బలప్రదర్శనగా మారింది. ప్రధానంగా శివారు ప్రాంతాల్లోని 27 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల విలీనం, కార్పొరేటర్ డివిజన్ అభివృద్ధికి రూ.2 కోట్ల నిధుల విడుదల అంశానికి పాలక మండలి ఆమోదం తెలిపింది. ఈ అంశాలకు ఆమోదం తెలిపిన అనంతరం ఇతర అంశాలపై చర్చించేందుకు మేయర్ ప్రయత్నించగా, మున్సిపాలిటీల విలీనం ప్రక్రియకు ఎంఐఎం ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ పదే పదే అభ్యంతరం వ్యక్తం చేయడంతో అన్ని అంశాలు ఆమోదం పొందినట్లు ప్రకటించి, సభను నిరవధికంగా వాయిదా వేశారు. సమావేశానికి ముందు హిల్టోపే పాలసీ, పరిశ్రమల భూముల భూవినియోగ మార్పిడి అంశాలపై బిఆర్‌ఎస్ నేతలు నిరసన నిర్వహించారు. 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను తక్కువ ధరకు అమ్మడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బిఆర్‌ఎస్ తీవ్ర ఆరోపించింది. ఈ అంశాన్ని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ లెవనెత్తగా మేయర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. హిల్టోపే పాలసీపై చర్చ కోరిన బిఆర్‌ఎస్ సభ్యులకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పందిస్తూ ఈ అంశం విస్తృతంగా చర్చించాల్సిదేనని అన్నారు. అసెంబ్లీలో చర్చిస్తామని తెలిపారు. అయితే కౌన్సిల్ ఎజెండాలో లేని అంశాన్ని చర్చించలేమని మేయర్ స్పష్టం చేశారు. జిహెచ్‌ఎంసి పాలకమండలి సమావేశంలో కార్పొరేటర్లకు అవకాశం కల్పించాలని, ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో ఉండగా, కౌన్సిల్‌లో కార్పొరేటర్లకు అవకావం లేకుండాచేస్తున్నారనిమేయర్ వ్యాఖ్యానించారు.

### మార్షల్స్ జోక్యంతో హాల్‌లో గందరగోళం..

సభ ప్రారంభానికి ముందే మార్షల్స్ బిఆర్‌ఎస్ కార్పొరేటర్ల వద్ద ఉన్న ప్లకార్డులను తీసుకోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది. సభ ప్రారంభం కాకముందే మార్షల్స్ హాల్లోకి ఎలా వచ్చారు? అని బిఆర్‌ఎస్ సభ్యులు అభ్యంతరం



వ్యక్తం చేశారు. దీంతో సభ ప్రారంభ దశ నుంచే వాగ్వాదాలు, నినాదాలతో హాల్ దద్దరిల్లిపోయింది.

### మేయర్ చివరి అధికారిక ప్రసంగం..

పాలకవర్గం చివరి సమావేశంగా నిలిచిన ఈ కౌన్సిల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత ఐదేళ్లలో రోడ్లు, ఫ్లైఓవర్లు, డ్రైనేజీ, జంక్షన్ ఆధునికరణ, థీమ్ పార్కులు, అర్బన్ ఫారెస్ట్‌ల రూపంలో ప్రాథమిక సదుపాయాల విస్తరణ జరిగిందని చెప్పారు. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం, డిజిటల్ సర్వీసులు, ఫేస్ రికగ్నిషన్, ఈఆఫీస్ వ్యవస్థల ద్వారా పాలనలో పారదర్శకత పెరిగిందని తెలిపారు. పేదలకు రూ.5 అల్పహారం, మధ్యాహ్న భోజనం, మహిళా సంఘాలకి వడ్డీ లేని రుణాల వంటి సంక్షేమ చర్యలు సమర్థవంతంగా కొనసాగించామని వివరించారు.

### సభలో సంతాప తీర్మానం - ఫొటో సెషన్


జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ ముజఫర్ హుస్సేన్, రాష్ట్ర గీత రచయిత అందెశ్రీలకు సభ సంతాపం తెలిపింది. టీ బ్రేక్ సందర్భంగా పాలకవర్గ సభ్యులు, మేయర్, డిప్యూటీ మేయర్తో కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఈ ఫోటోను కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మేయర్ తెలిపారు.


### వందేమాతరం - జయ జయహే తెలంగాణ గీతాలపై వివాదం

వందేమాతరం 150 ఏళ్ల సందర్భంగా వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాలు ఆలపించాలని నిర్ణయించారు. అయితే ఎంఐఎం కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. బిజెపి కార్పొరేటర్లు నినాదాలు చేయడంతో ఇరు పార్టీల కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల సభ్యులు ఎక్కి ఆందోళనకు దిగడంతో సభలో తీవ్ర హంగామా చోటు చేసుకుంది. కాంగ్రెస్ సభ్యులు బాబా ఫసియుద్దీన్, రాజశేఖర్ రెడ్డి ఇరు పార్టీల సభ్యులకు సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం రెండు గీతాలను అలపించారు.

### మేయర్ అసహనం..

సభలో కొందరు కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులు 'నువ్వు, నీతో' వంటి పదాలతో మేయర్‌ను సంభోదిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ప్రత్యక్ష ప్రసారం చూస్తున్నందున, అసెంబ్లీ స్పీకర్‌తో సభ్యులు ఎలా వ్యవహరిస్తారో, ఇక్కడ కూడా అదే గౌరవం చూపాలని సూచించారు.





# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తు మరణించలేదు: సిఎం హిమంత శర్మ

**న్యూఢిల్లీ:** అసోం ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే. సింగపూర్ వెళ్లిన జుబీన్ అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన మృతిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సంచలన ప్రకటన చేశారు. జుబీన్ ప్రమాదంలో చనిపోలేదని.. ఆయన హత్యకు గురయ్యారంటూ అసెంబ్లీలో వెల్లడించారు. గాయకుడి మృతిపై చర్చించేందుకు ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం సందర్భంగా సిఎం ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు.'జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తూ మరణించలేదు. ఆయన్ని హత్య చేశారు' అని వ్యాఖ్యానించారు. 52 ఏళ్ల సింగర్ జుబీన్ గార్గ్ సెప్టెంబర్ 19న సింగపూర్‌లో ప్రమాదవశాత్తూ మరణించిన విషయం తెలిసిందేస్కూబా డైవింగ్ సందర్భంగా చోటుచేసుకున్న ప్రమాదంలో దుర్మరణం చెందారు.

## మా జోలికొస్తే... బిజెపి పునాదులు కదిలిస్తాం

### బెంగాల్ సిఎం మమతా బెనర్జీ హెచ్చరిక.. సర్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన, ర్యాలీ



**బొన్‌గావ్:** పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)పై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. రాష్ట్రంలోని మతువా–మెజారిటీ ప్రాంతాలలోని ఓటర్లు పౌరసత్వం (సవరణ) చట్టం ప్రకారం తమను తాము విదేశీయులుగా ప్రకటిస్తే వారిని వెంటనే జాబితా నుండి తొలగిస్తారని పేర్కొన్నారు. ఠాకూర్ నగర్‌కు మూడు కిలోమీటర్ల మేర నిరసన ప్రదర్శనగా వెళ్లడానికి ముందు బొన్‌గావ్‌లో జరిగిన ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగించారు. బెంగాల్‌లో తనను సవాలు చేస్తే దేశవ్యాప్తంగా బిజెపి పునాదిని కదిలేస్తానని ప్రతిజ్ఞ చేశారు. మానవ జీవితాలు చాలా విలువైనవి అని ముఖ్యమంత్రి అన్నారు. సర్ భయంతో ఆత్మహత్య చేసుకోవద్ద' ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 35–36 మరణాలు ఇప్పటికే ఓటర్ల సవరణ ప్రక్రియ చుట్టూ ఉన్న భయాందోళనలకు ముడిపడి ఉన్నాయని, అనేక ఆత్మహత్యలు కూడా జరిగాయని ఆమె పేర్కొన్నారు.

సర్ ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉందని, ముసాయిదా జాబితా 'ఎన్నికల కమిషన్, బిజెపి' సృష్టించిన వినాశకరమైన పరిస్థితిని చూపిస్తుందని ఆమె ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం 'బిజెపి కమిషన్'గా మారిపోయిందని, అది ఢిల్లీ నుండి వచ్చిన సూచనల ప్రకారం పనిచేస్తుందని, ఎఐని తారుమారు చేయడానికి ఒక సాధనంగా ఉపయోగిస్తుందని సిఎం ఆరోపించారు. సర్‌ను రెండు లేదా మూడు సంవత్సరాలు నిర్వహిస్తే తాను దానికి మద్దతు ఇస్తానని టిఎంసి అధినేత్రి చెప్పారు. 2026 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కసరత్తును రెండు నెలల్లో బలవంతంగా తొందరపడి ఎందుకు చేస్తున్నారో ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రతిపక్షం బిహార్‌లో బిజెపి ఆటను అంచనా వేయలేకపోయింది కాబట్టి, ఎన్నికల ఫలితం సర్ ఫలితమని బెనర్జీ ఆరోపించారు. గణన తర్వాత ఒక్క చట్టబద్ధమైన ఓటరును కూడా జాబితా నుండి తొలగించబోమని బెనర్జీ స్పష్టం చేశారు. 'ఓట్లు అడగవద్దని నేను మీకు హామీ ఇవ్వడానికి వచ్చాను. మేము చివరి వరకు పోరాడుతాము . నిజమైన ఓటరును తొలగించరు' అని ఆమె అన్నారు. బిజెపిని విమర్శిస్తూ, ఆ పార్టీ కోట్ల రూపాయలు, అన్ని కేంద్ర సంస్థలను మోహరించగలదని, కానీ ఆమెతో ఇప్పటికీ పోరాడలేరన్నారు. బెంగాల్‌లో తనను (రాజకీయంగా) లక్ష్యంగా చేసుకుని కొట్టడానికి ప్రయత్నిస్తే, దేశవ్యాప్తంగా కాషాయ పార్టీ పునాదులను కదిలిస్తానని హెచ్చరించారు. గాయపడిన పులి జీవించి ఉన్న పులి కంటే ప్రమాదకరమైనదిగా ఆమె అభివర్ణించారు. సర్ ప్రక్రియలో పాల్గొన్న 10 మంది బూత్‌స్థాయి అధికారులు (బిఎల్ఒలు) ఆసుపత్రి పాలయ్యారని, మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆమె పేర్కొన్నారు. కృష్ణనగర్‌లో ఒక వ్యక్తి చనిపోయే ముందు ఇసిని నిందించినట్లు ఆరోపణలు వచ్చిన కేసును ప్రస్తావిస్తూ.. ఈ మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు? అని ఆమె ఇసి–బిజెపి సంబంధాలను వెలెత్తి చూపుతూ నిలదీశారు. అక్రమ బంగ్లాదేశీయులను తొలగించడమే లక్ష్యంగా ఉంటే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో సర్ నిర్వహించడం వెనుక ఉన్న హేతువును కూడా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ పాలిత రాష్ట్రాల్లో 'ఘుస్పైథియాలు' ఉన్నారని మీరు అంగీకరిస్తున్నారా? అని బెనర్జీ అన్నారు. ర్యాలీలో, సిఎఎ కింద, విదేశీయులుగా గుర్తించే ఎవరైనా ఓటరుగా ఉంటే వారు వెంటనే తొలగించబడతారు అనే తన ఆరోపణను ఆమె పునరుద్ఘాటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన వారు నిజమైన ఓటర్లు. వారు లేకపోతే, కేంద్రంలోని ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదు అని ఆమె అన్నారు. శంతను ఠాకూర్ నేతృత్వంలోని మతువా మహా సంఘంతో జతకట్టిన బిజెపి–సంబంధిత సమూహాలు తమ బంగ్లాదేశీ మూలం గురించి తప్పుదారి పట్టించే సర్టిఫికెట్లు జారీచేస్తున్నాయని బెనర్జీ ఆరోపించారు.

**మూడు కిలోమీటర్లు నిరసన ప్రదర్శన**

కాగా, సర్‌ను నిరసిస్తూ బొన్‌గావ్‌లోని చాంద్‌పారా నుండి ఉత్తర 24 పరగణాల జిల్లాలోని మటువా–హార్ట్‌ల్యాండ్ ఠాకూర్ నగర్ వరకు నిర్వహించిన మూడు కిలోమీటర్ల పాదయాత్రకు నాయకత్వం వహించారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న బొన్‌గావ్ పట్టణంలో జరిగిన సర్ వ్యతిరేక ర్యాలీలో ప్రసంగించిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి చేపట్టిన ఈ ఊరేగింపు ఠాకూర్ నగర్‌లోని ధకురియా పాఠశాల వద్ద ముగిసిందని పార్టీ నాయకుడు ఒకరు తెలిపారు. ఊపుతూ సర్‌కు వ్యతిరేక నినాదాలు చేస్తూ ఊరేగింపుకు నాయకత్వం వహించార ని చెప్పారు. బెనర్జీ నిరసన ప్రదర్శన స మయంలో త చురుకైన వేగంతో నడుస్తు ండగా, వీధులకు ఇరువైపులా గుమిగూడి న ప్రజలు, కొంతమంది ఔత్సాహికు లు పూలతో స్వాగతం పలికారు. నిరసన ప్ర దర్శనలో టిఎంసి రాజ్యసభ ఎంపి మమతా బాల ఠాకూర్, మంత్రి సుజిత్ బోస్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జ్యోతి ప్రి యా మల్లిక్‌తో పాటు వచ్చిన అనేక మంది పార్టీ కార్యకర్తలలో ఉన్నారు.


## సిఇఒ ఆఫీసులో బైఠాయించిన బిఎల్‌ఒలు



**కోల్‌కతా :** ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్) ప్రక్రియలో ఒత్తిడిని నిరసిస్తూ పశ్చిమ బెంగాల్‌లో బూత్‌స్థాయి అధికారులు (బిఎల్ఒ) సోమవారం ఆందోళనబాట పట్టిన విషయం విదితమే. అయితే వారిలో కొందరు ఎన్నికల అధికారి కార్యాలయం లోపల రాత్రంతా గడిపారు. సిఇఒ మనోజ్ కుమార్ అగర్వాల్ తమను కలుసుకుని తమ డిమాండ్ల చార్టర్‌ను ఆమోదించే వరకు బయటకు వెళ్లమని భీష్మించుకున్నారు. ఉత్తర కోల్‌కతాలోని కాలేజ్ స్క్వేర్ నుండి సిఇఒ కార్యాలయం ఉన్న నగరం మధ్య భాగంలోని బిబిడి బాగ్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఆ తరువాత సిఇఒద కార్యాలయం వద్ద బైఠాయించారు. కొత్తగా ఏర్పడిన బిఎల్ఒ అధికార్ రక్ష కమిటీ సభ్యులు సోమవారం మధ్యాహ్నం ధర్నా ప్రారంభించి మంగళవారం ఉదయం వరకు కొనసాగించారు. నిరసనకారులు అగర్వాల్‌కు వ్యక్తిగతంగా తమ డిప్యుటేషన్ వచ్చే వరకు తాము ఉపసంహరించుకోబోమని పట్టుబట్టారు. అయితే సుదీర్ఘ ప్రతిష్టంభన తర్వాత, పోలీసులు 13 మంది సభ్యుల ప్రతినిధి బృందాన్ని డిప్యుటేషన్ సమర్పించడానికి కార్యాలయంలోకి ప్రవేశించడానికి అనుమతించారు. ఇది కొంతకాలం ఉద్రిక్తతను తగ్గించింది. కానీ త్వరలోనే కొత్త అశాంతి చెలరేగింది. సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో డిప్యుటేషన్ సమర్పించడానికి ముందు అనేక మంది కమిటీ సభ్యులు సిఇఒ ఛాంబర్ వెలుపల కూర్చుని, అగర్వాల్ స్వయంగా మెమోరాండంను అంగీకరించాలని డిమాండ్ చేశారు. నినాదాలు హోరెత్తాయి, భవనం మూడవ అంతస్తు కొద్దిసేపు గందరగోళంగా మారింది. పోలీసులు క్యాబిన్ ప్రాంతం నుండి నిరసనకారులను దూరంగా తరమికొట్టడంతో డిప్యూటీ కమిషనర్ (సెంట్రల్) ఇందిరా ముఖోపాధ్యాయ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులు వెంటనే కార్యాలయం లోపల గుమిగూడి తమ ధర్నాను తిరిగి ప్రారంభించారు. రాత్రి నాటికి, ఏడుగురు సభ్యులు ప్రాంగణంలోనే ఉండిపోయారు.

## గందరగోళానికి పార్టీ హైకమాండ్ ఫుల్‌స్టాప్ పెట్టాలి

### కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పుపై సిద్ధరామయ్య



**బెంగళూరు/కనకపుర:** కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పోరు సద్దుమణగడం లేదు. ఏ విషయమైన పార్టీ హైమాండ్ నిర్ణయం తీసుకుంటుందని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించడంతో కర్నాటక పిసిసి చీఫ్ మద్దతుదారులు ఢిల్లీ బాటపట్టారు. ఈ నేపథ్యంలో సిఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ ఈ గందరగోళానికి పూర్తి ముగింపు పలికేందుకు పార్టీ హైకమాండ్ చివరిగా ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించారు ముఖ్యమంత్రి మార్పు అంశంపై హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటిస్తూ, శాసనసభ్యులు పార్టీ నాయకత్వాన్ని కలవడానికి, వారి అభిప్రాయాన్ని పంచుకోవడానికి స్వేచ్ఛగా ఉన్నారని ఆయన అన్నారు. 2023లో సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డి కె శివకుమార్ మధ్య జరిగిన అధికార భాగస్వామ్య ఒప్పందాన్ని ఉటంకిస్తూ, నవంబర్ 20న కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం మార్కును చేరుకున్న తర్వాత, రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాల మధ్య, అధికార పార్టీలో అధికార పోరు తీవ్రమైంది. శివకుమార్‌కు మద్దతు ఇచ్చే శాసనసభ్యుల బృందం ఢిల్లీకి వెళ్లడం గురించి అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య సమాధానమిస్తూ, 'వారిని (శాసనసభ్యులను) వెళ్లనివ్వండి, ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ ఉంది. వారు ఏ అభిప్రాయం ఇస్తారో చూద్దాం. అంతిమంగా, హైకమాండ్ తీసుకోవాలి. హైకమాండ్ చెప్పే దానికి మేము కట్టుబడి ఉంటాము' అని అన్నారు. శాసనసభ్యుల వర్గం గురించి అడిగినప్పుడు, 'వారు (శాసనసభ్యులు) ఏమి చెప్పాలనుకుంటున్నారో, హైకమాండ్‌కు చెప్పనివ్వండి. చివరికి, ఈ గందరగోళానికి పూర్తి ముగింపు పలికేందుకు హైకమాండ్ నిర్ణయం తీసుకోవాలి' అని ఆయన అన్నారు. గత వారం శివకుమార్‌కు మద్దతు ఇస్తున్న వారిలో దాదాపు పది మంది శాసనసభ్యులు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై అడిగిన ప్రశ్నకు హైకమాండ్ చెప్పినప్పుడు అది జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రస్తుతానికి కలవాలనే ఆలోచన తనకు లేదన్నారు. కాగా, గత కొన్ని రోజులుగా నగరంలో ఉన్నప్పుడు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలవని శివకుమార్, మంగళవారం దేశ రాజధానికి బయలుదేరినప్పుడు ఆయనతో పాటు విమానాశ్రయానికి వెళ్లారు. పార్టీలో నాయకత్వ పోరు కొనసాగుతున్న నేపథ్యంలో శనివారం బెంగళూరులోని తన నివాసంలో ఖర్గేతో సిద్ధరామయ్య గంటకు పైగా సమావేశం నిర్వహించారు.

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ మంగళవారం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మార్పు అంశంపై బహిరంగంగా చర్చించకూడదని, ఎందుకంటే ఇది పార్టీలో నలుగురు మరియు ఐదుగురు వ్యక్తుల మధ్య జరిగిన 'రహస్య ఒప్పందం' అని, తన మనస్సాక్షిని తాను నమ్ముతానని అన్నారు.

**సిఎం మార్పుపై బహిరంగంగా మాట్లాడను : డికె**

కాగా, పార్టీకు ఎటువంటి ఇబ్బందులు కలిగించొద్దని, బలహీనపరచకూడదని డికె శివకుమార్ పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం తన సొంత నియోజకవర్గమైన కనకపురలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పార్టీకి ఒక ఆస్తి అని, సిఎంగా 7.5 ఏళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. అయితే సిఎం తాను సిఎం కావడం అంతిమమా అని విలేకరులు ప్రశ్నించగా, 'నాకు తెలియదు. నన్ను సిఎం చేయమని నేను అడగలేదు. ఇది మాలో ఐదుగురు, ఆరుగురి మధ్య జరిగిన రహస్య ఒప్పందం. దీని గురించి నేను బహిరంగంగా మాట్లాడాలనుకోవడం లేదు. నేను నా మనస్సాక్షిని నమ్ముతాను. మనం మన మనస్సాక్షితో పని చేయాలి. పార్టీకి ఏ విధంగానూ ఇబ్బంది కలిగించకూడదని, దానిని బలహీనపరచకూడదని నేను కోరుకుంటున్నాను. పార్టీ ఉంటే, మేము ఉన్నాము. కార్యకర్తలు ఉంటే, మేము ఉన్నాము' అని శివకుమార్ బదులిచ్చారు. తదుపరి బడ్జెట్‌ను కూడా తాను ప్రవేశపెడతానని సిద్ధరామయ్య చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఆయన గతంలో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు. ఆయన కూడా పనిచేసి పార్టీని నిర్మించారు. 2028 (అసెంబ్లీ ఎన్నికలు), 2029 (లోక్‌సభ ఎన్నికలు) లక్ష్యంగా మనమందరం కలిసి పనిచేయాలి అని ఆయన అన్నారు.

## అంబేద్కర్, రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్ క్రూర దాడి : కాంగ్రెస్



**న్యూఢిల్లీ :** డెబ్బై ఆరేళ్ల క్రితం రాజ్యాంగ ముసాయిదాను అధికారికంగా ఆమోదించడానికి బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో తీర్మానాన్ని ప్రతిపాదించారని కాంగ్రెస్ గుర్తుచేసింది. అప్పటి నుండి అంబేద్కర్, రాజ్యాంగం ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో క్రూరమైన దాడికి గురయ్యాయని పేర్కొంది. ఇది ఇప్పటికీ కొనసాగుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తీర్మానాన్ని ప్రతిపాదించే ముందు తన ముగింపు ప్రసంగంలో రాజ్యాంగాన్ని రూపొందించడంలో కాంగ్రెస్ పాత్రను అంబేద్కర్ ప్రశంసించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ పునరుద్ఘాటించారు. సరిగ్గా 76 సంవత్సరాల క్రితం భారత రాజ్యాంగ ముసాయిదాను అధికారికంగా ఆమోదించడానికి డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఆ సందర్భంగా అంబేద్కర్ చేసిన ముగింపు ప్రసంగం నిస్సందేహంగా 20వ శతాబ్దంలో మరెవరూ చేయని గొప్ప ప్రసంగాలలో ఒకటి అని రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. 'తన ప్రసంగం ప్రారంభ భాగంలో, డాక్టర్ అంబేద్కర్ ఇలా అన్నారు: ఈ రాజ్యాంగ సభ కేవలం రంగురంగుల గుంపుగా, సిమెంట్ లేకుండా టెస్సెల్ చేయబడిన కాలిబాటగా, ఇక్కడ ఒక నల్ల రాయిగా, అక్కడ ఒక తెల్ల రాయిగా ఉండి ఉంటే ముసాయిదా కమిటీ పని చాలా కష్టంగా ఉండేది. దీనిలో ప్రతి సభ్యుడు లేదా ప్రతి సమూహం తనకు తానుగా ఒక చట్టంగా ఉంటుంది. గందరగోళం తప్ప మరేమీ ఉండేది కాదు. అసెంబ్లీ లోపల కాంగ్రెస్ పార్టీ ఉండటం వల్ల గందరగోళం ఏర్పడే అవకాశం సున్నాకి తగ్గింది. ఇది దాని కార్యకలాపాలలో క్రమశిక్షణను తీసుకువచ్చింది. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కారణంగానే, ప్రతి ఆర్టికల్, ప్రతి సవరణ విధి గురించి కచ్చితంగా తెలుసుకుని ముసాయిదా కమిటీ అసెంబ్లీలో రాజ్యాంగాన్ని నడిపించగలిగింది. అందువల్ల, అసెంబ్లీలో ముసాయిదా రాజ్యాంగం సజావుగా సాగినందుకు కాంగ్రెస్ పార్టీకి అన్ని క్రెడిట్లు ఉంటాయి' అని రమేష్ అన్నారు.

## కోటి ఉద్యోగాలు, కొత్తగా టెక్ హబ్

### నితీశ్ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మం గళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రానున్న ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్'గా రా ష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధి పై సమావేశంలో కీలకంగాజరిగినట్టు ఆయన చెప్పారు. డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయా రీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సిఎస్ తెలిపారు.

## రామాలయంపై కాషాయ జెండా

### 'శతాబ్దాల గాయాలు, బాధలు' మానుతున్నాయ్: ప్రధాని మోదీ



**అయోధ్య(యుపి):** భారతదేశం అయోధ్యలోని రామాలయాన్ని అధికారికంగా పూర్తిచేయడంతో 'శతాబ్దాల గాయాలు, బాధలు నయం అవుతున్నాయి' అని మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని 2047 నాటికి సాధించే లక్ష్యంతో విస్తృత జాతీయ రోడ్ మ్యాప్‌ను రూపొందించడానికి ఇదే సరైన తరుణం అన్నారు. రామాలయం నిర్మాణం ఆచారబద్ధంగా పూర్తి అయిన సందర్భంగా ఆలయంపై భాగంలో కాషాయ జెండా ను ఎగురవేసిన అనంతరం జరిగిన స భలో ప్రధానమంత్రి మోదీ ప్రసంగించారు. ఆ అద్భుత క్షణం దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రతీక అని మో దీ అభివర్ణించారు. 'నేడు దేశం, యావ త్ ప్రపంచం రామునిలో మునిగిపోతున్నాయి. శతాబ్దాల తరబడి గాయాలు మానిపోతున్నాయి. 'శతాబ్దాల' పాటు ఉన్నటువంటి బాధ ముగుస్తోంది. 50 0సంవత్సరాలుగా మండుతున్న సంకల్పం చివరకు నె రవేరుతోంది' అని మోదీ చెప్పారు. జెండా ఎగురవేయడాన్ని ఒక ప్రత్యేకమైన, దివ్యమైన క్షణం అని పిలిచిన ప్రధాని రామాలయంపై ఉన్న పవిత్రజెండా సత్యంపై చివరకు అబద్ధంపై విజయం సాధిస్తుంది అనే వాస్తవానికి సాక్ష్యంగా నిలుస్తుంది అని అన్నారు, రామభక్తుల కు , ఆలయ నిర్మాణానికి సహకరించిన వారందరినీ ప్రధాని మోదీ అభినందించారు. అయోధ్య ఎల్లప్పుడూ ఆదర్శాలు ప్రవర్తనగా రూపాంతరం చెందిన భూమి అ ని మోదీ అన్నారు. శ్రీరాముడి ప్రయాణాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ మోదీ ప్రసంగించా రు. రాముడు యువరాజుగా వెళ్లిపోయాడు కానీ మర్యాద పురుషోత్తముడిగా తిరిగి వచ్చాడన్నారు. రుషుల జ్ఞానం, గురువుల మార్గదర్శకత్వం, నిషాద్ రాజ్ స్నేహం, శబరి భక్తి, లెక్కకు మిక్కిలి ఇ తరుల నిబద్ధత అతనిని తీర్చిదిద్దాయని, అభివృద్ధి చెందిన భారతదేశానికి కూడా ఇదే తరహా సమిష్టి బలం అవసరమని, భారతదేశం వ ర్తమానం దాటి భవిష్యత్తు తరాల కో సం ప్రణాళికలు రూపకల్పన చేయాల్సిన ఆవశ్యకత కూడా ఎంతైనా ఉ ందని ప్రధానమంత్రి ఉద్బోధించా రు. 'నేటి గురించి మాత్రమే ఆలోచి ంచేవారు. రాబోయే తరాలకు అ న్యాయం చేస్తున్నారు. మనం ఇక్కడలేనప్పుడు ఈ దేశం ఉన్నది. మనం ఇక్కడ లేనప్పుడు కూడా దేశం అ లాగే ఉంటుంది' అని ప్రధానమ ం త్రి మోదీ అన్నారు. 2047నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం వైపు ప్రయాణానికి మే ల్కొలుపు అవసరమని, రాముడు మనలోనే ఉన్నాడని రాముడు ఒక వ్యక్తి కాదు కానీ ఆ య న ఒక విలువ, ఆయన ఒక క్రమశిక్షణ, ఆయన ఒ క మార్గదర్శకం' అ ని ఆయన నొక్కి చెప్పారు. అయోధ్య నగరం మరోసారి ప్రాచీనత, ఆధునికత కలగలిసి ఒక నమూనాగా ఆవిర్భవిస్తోంది అని మోదీ పేర్కొన్నారు .ఈ దేవాలయం ని ర్మాణం నా టి నుండి దాదాపు 45 కోట్ల భక్తులు దర్శించారని ఫలితంగా ఈ ప్రాంతానిక గణనీయమైన ఆర్థి క పరివర్తన తీసుకువచ్చిందన్నారు. 70ఏండ్ల స్వాత ంత్ర్యంత ర్వాత భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించిందన్నారు.


### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz.No.171.25
ఫైల్ నం. G2/1604/25 తేది: 24-11-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం.6
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలోని బల్మూర్ గ్రామము వద్ద **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రిజర్వాయర్ యొక్క బండు నిర్మాణ నిమిత్తము** బల్మూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ. 52.07 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్** కెనాల్ నిర్మాణ నిమిత్తము సేకరించవలసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్-1** నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 52.07 గుం॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రిజర్వాయర్ యొక్క బండు నిర్మాణ** నిమిత్తము భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: బల్మూర్ మండలం: బల్మూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం | సర్వే నెం/ ఎస్.డి. నం. | పట్టా/ ఇనాం మొ॥ | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కుల గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణాలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 334 | లావుణి పట్టా | మెట్ట | 3.16 | నిమ్మల చెన్నయ్య తండ్రి వీరస్వామి (1.23) కాట్రాజు పర్వతాలు లింగయ్య (0.20) కాట్రాజు పోశమ్మ భర్త చింతపల్లి కాశన్న (0.13) నిమ్మల పోశమ్మ భర్త కుర్మయ్య (0.10) నిమ్మల బక్కమ్మ భర్త శాయిలు (0.10) వలిగే వెంకటయ్య తండ్రి నారాయణ (0.10) రాయ నాగరాజు తండ్రి వీరయ్య (0.10) | 341 | 333 | 335 | 337 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2 | 237 | లావుణి పట్టా | మెట్ట | 17.24 | బిజ్జ చంద్రమౌళి తండ్రి చెన్నయ్య (3.00) అనంత వెంకట నారాయణ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి (4.30) అనంత నారాయణమ్మ భర్త అనంత సుధాకర్ రెడ్డి (3.14) బిజ్జ చెన్నమ్మ భర్త చెన్నయ్య (3.20) ప్రభుత్వ భూమి (1.00) ఇరిగేషన్ శిఖము (వాటర్ వాడీస్) (2.00) | 158 | 414 | 235 | 458 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 235 | పట్టా | తరి | 0.20 | సుచరిత భర్త శ్యాంసుందర్ రెడ్డి (0.20) | x-1 | 237 | 234 | 237 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 4 | 234 | పట్టా | తరి | 0.30 | సుచరిత భర్త శ్యాంసుందర్ రెడ్డి (0.30) | x-1 | 233 | 232 | 235 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 5 | 233 | పట్టా | మెట్ట/ తరి | 2.00 | బిజ్జ చంద్రమౌళి తండ్రి చెన్నయ్య (1.00) బిజ్జ రాములు తండ్రి బిజ్జ మహంకాళి (1.00) | 234 | 237 | 232 | 235 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 6 | 232 | పట్టా | మెట్ట/ తరి | 2.13 | చాకలి గుర్గి జంగయ్య తండ్రి సలేశ్వరం (0.20) పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (0.37) పగుడాల నిరంజనమ్మ భర్త బాలస్వామి (0.05) పగుడాల రాములు తండ్రి బాల్ లింగయ్య (0.06) దుగ్గి చెంద్రమ్మ భర్త చిన్న లక్ష్మయ్య (0.02) దుగ్గి చిన్నమ్మ భర్త బక్కయ్య (0.03) దుగ్గి తిరుపతయ్య తండ్రి సాలెయ్య (0.02) పగడాల లక్ష్మి భర్త భాస్కర్ (0.05) పగడాల తిరుపతి తండ్రి బాలయ్య (0.01) పగడాల కృష్ణయ్య తండ్రి బాలయ్య (0.02) పగడాల సందీప్ తండ్రి బాలయ్య (0.02) దుగ్గి మణెమ్మ భర్త దుర్గి సలేశ్వరం (0.01) దుగ్గి ఖాసీం తండ్రి దుర్గి బరయ్య (0.05) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) | x-1 | 231 | 230 | 233 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 7 | 231 | పట్టా | తరి | 0.36 | పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (0.26) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.10) | 232 | 237 | 230 | 233 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 8 | 230 | పట్టా | తరి | 1.29 | చాకలి గుర్గి జంగయ్య తండ్రి సలేశ్వరం (0.01) పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (1.01) పగుడాల నిరంజనమ్మ భర్త బాలస్వామి (0.03) పగుడాల రాములు తండ్రి బాల్ లింగయ్య (0.03) దుగ్గి చెంద్రమ్మ భర్త చిన్న లక్ష్మయ్య (0.01) దుగ్గి చిన్నమ్మ భర్త బక్కయ్య (0.02) దుగ్గి తిరుపతయ్య తండ్రి సాలెయ్య (0.01) పగడాల లక్ష్మి భర్త భాస్కర్ (0.02) పగడాల తిరుపతి తండ్రి బాలయ్య (0.01) పగడాల కృష్ణయ్య తండ్రి బాలయ్య (0.02) పగడాల సందీప్ తండ్రి బాలయ్య (0.02) దుగ్గి మణెమ్మ భర్త దుర్గి సలేశ్వరం (0.01) దుగ్గి ఖాసీం తండ్రి దుర్గి బరయ్య (0.05) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) | x-1 | 237 | 228 | 232 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 9 | 220 | లావుణి పట్టా | మెట్ట | 2.39 | మేడం చంద్రయ్య తండ్రి బాలయ్య (0.39) ప్రభుత్వ భూమి (2.00) | - | - | - | - | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 10 | 227 | పట్టా | తరి | 1.34 | టి. శశిధర్ చారి తండ్రి పాపయ్య (1.34) | 226 | 228 | 223 | x-1 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 11 | 226 | పట్టా | తరి | 0.21 | తోడుగంటి శ్రీధరాచారి తండ్రి పాపయ్య (0.10) టి. శశిధర్ చారి తండ్రి పాపయ్య (0.11) | 225 /3 | 227 | 223 | 173 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 12 | 221 | సీలింగ్ పట్టా | మెట్ట | 11.00 | పడిగే ముత్యాలమ్మ భర్త రాజు (1.00) మేడం బాలస్వామి తండ్రి చంద్రయ్య (2.00) కనమోని నాగమ్మ భర్త చిన్న బాలయ్య (1.00) పడిగే కుర్మయ్య తంబ్రి బాలయ్య (1.00) మన్నె భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (1.00) కనమోని సుల్తానమ్మ భర్త వెంకటేశ్వర్లు (1.00) పంజుగుల జ్యోస్న తండ్రి వెంకటేశ్వర్లు 91.00) మేడపు భాగ్యమ్మ భర్త మల్లేష్ (3.00) | 220 | 222 | VB | 224 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 13 | 229 | సీలింగ్ పట్టా | మెట్ట | 3.02 | బొజ్జ వకులాదేవి భర్త దామోదర్ రెడ్డి నిమ్మల వెంకటమ్మ భర్త బక్కయ్య వలువాయి సైదమ్మ భర్త వెంకటయ్య కట్రాజు మల్లయ్య తండ్రి ఎల్లయ్య కట్రాజు నాయనపెల్లి తండ్రి లింగయ్య నిమ్మల మల్లయ్య తండ్రి బక్కయ్య ప్రభుత్వ భూమి | 228 | 229 | 223 | 230 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 14 | 219 | పట్టా | మెట్ట | 1.07 | కాగుల ఎల్లమ్మ భర్త మల్లయ్య (0.01) కానమోని బాలస్వామి తండ్రి లింగయ్య (0.01) బొజ్జ వకులాదేవి భర్త దామోదర్‌రెడ్డి (0.05) చిన్న బాలయ్య తండ్రి లింగయ్య (0.10) కనమోని నాగమ్మ భర్త చిన్న బాలయ్య (0.15) మందుల అలివేల భర్త చంద్రయ్య (0.05) మన్నె భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (0.10) | 217 | 221 | 220 | 218 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 15 | 222 | సీలింగ్ పట్టా | మెట్ట | 1.39 | జర్పుల నీలాబాయి భర్త నిర్సంహ్మ యం.శ్రీకాంత్ తండ్రి వెంకటయ్య నిమ్మల రాజమ్మ భర్త పెద్ద బాలస్వామి నిమ్మల బక్కయ్య తండ్రి ఎల్లయ్య పంజుగుల జంగమ్మ భర్త బాల్ చంద్రయ్య మేడం నిరంజనమ్మ భర్త చంద్రయ్య అంబోతు చందులాల్ తండ్రి లక్ష్మణ్ నిమ్మల శ్రీను తండ్రి పెద్ద బాలస్వామి ప్రభుత్వ భూమి | 221 | 229 | 244 | 223 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 16 | 311 | సీలింగ్ పట్టా | మెట్ట | 0.17 | తావుర్య తండ్రి దీప్లా (0.02) ఇస్లావత్ నిరంజన్ తండ్రి ధర్మా (0.02) రామవత్ లక్ష్మణ్ తండ్రి దీప్లా (0.03) రాత్లవత్ జ్యోతి భర్త గోబ్రియా (0.05) మేఘవత్ లక్పతి తండ్రి రాములు (0.04) మేగావత్ తిరుపతమ్మ భర్త హరిలాల్ (0.01) | 310 | 312 /1 | 313 | 338 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | మొత్తము | | 52.07 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-1 నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూ సేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలో పరిశీలించవచ్చును.
సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షులో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉపకలెక్టర్ కార్యాలయము, యూనిట్-1 నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల శాఖ జి.ఓ.ఎంఎస్.నం. 41, తేది: 11.11.2025 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-2 మరియు అధ్యాయము-3 అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడం జరిగినది.

**ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.), యం.జి.ఎల్.ఐ.యస్.సి., నాగర్‌కర్నూల్** | **అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్.** | **జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్**

DIPR RO NO. 879/LA/PP/Advt/Pub/2025-26



### దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**ఇ-వేలం నెం. Y/C. e-Auction/HYB/2025–26, తేదీ. 24.11.2025**

PUB/1487

భారత రాష్ట్రపతి తరపున హైదరాబాద్ డివిజన్‌లో అడ్వరైజింగ్, పార్కింగ్, ఇతర ఎన్ఎఫ్ఆర్ కాంట్రాక్టుకోసం ఇ–వేలంపాటకు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఆహ్వానం. ఇ–వేలం లీజుకు సంబంధించిన వివరాలను ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైటు www.ireps.gov.inలో చూడవచ్చు. ఇ–వేలంపాట షెడ్యూలు వివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నవి:

| క్ర. సం. | వర్గం | జాబితా నెం. | వివరాలు | వేలం తేదీ | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | ADVT-EFFS1-MMTS-24-1 (పూర్తిస్థాయిలో ముఖభాగం అంతటా) | HYB-NFR-50 | ఎంఎంటిఎస్ రెళ్ళ వెలుపలిభాగంలో ప్రకటన హక్కులు | 28.11.25 | 11.30 | 12.00 |
| 2 | ADVT-HYBSFX-OH-124-25-1 (ఔటాఫ్ హోమ్‌లో ప్రకటన) | HYB-NFR-50 | షఫిల్‌గూడ,దయానంద్ నగర్, రామకృష్ణపురం రెల్వే స్టేషన్‌లలో ఔట్ ఆఫ్ హోమ్ జాబితా కింద ప్రకటన హక్కులు | 28.11.25 | 11.40 | 12.10 |
| 3 | ADVT-HYBFM-OSN-129-25-1 (స్టేషన్ ప్రాంగణంలో (నాన్-డిజిటల్) ప్రకటన | HYB-NFR-50 | డబిల్‌పుర,యాకుత్‌పుర,హుప్పుగూడ,ఫలక్‌నుమ,బుద్వేల్ మరియు ఉమానగర్ రెల్వే స్టేషన్‌లలో ఆర్‌డిఎన్ జాబితా కింద ప్రకటన హక్కులు | 28.11.25 | 11.50 | 12.20 |
| 4 | PnU-HYBKRNT-WRL-19-25-2 (డబ్బు చెల్లించి ఉపయోగించుకునే విశ్రాంతి మందిరాలు/వేచిఉండు గదులు/ సామానులు భద్రపరచు గదులు) | HYB-MIXED -047 | కర్నూలు సిటీ రెల్వే స్టేషన్ వద్ద విశ్రాంతి గది అభివృద్ధి మరియు నిర్వహణ | 28.11.25 | 12.00 | 12.30 |
| 5 | MSS-HYBSTPD-GZ-104-25-1 (మిశ్రమంగా–ఒకేచోట స్థిరంగా ఉండి సేవలు అందించడం-గేమింగ్ జోన్) | HYB-MIXED -047 | మెట్టుగూడ రెల్ కళారంగ్ వద్ద తేలికపాటి ఆహారం విక్రయించడంతోపాటు గేమింగ్ జోన్ | 28.11.25 | 12.10 | 12.40 |
| 6 | పార్కింగ్ | HYB-Prkg-049 | 03 స్టేషన్స్ వద్ద పార్కింగ్ ప్రదేశాలు అనగా షఫిల్‌గూడ, సీతాఫల్ మండి మరియు గద్వాల్ రైల్వే స్టేషన్ల వద్ద | 05.12.25 | 11.30 | 12.20 |

ఇ–వేలంపాటలకు పైన పేర్కొన్న తేదీల సమయాల వివరాలన్నీ ఇ-వేలం లీజింగ్‌కు సంబంధించిన ఐఆర్ఇపిఎస్ దరఖాస్తు (www.ireps.gov.in)లో లభించును.దయచేసి గ్రహించగలరు మరియు అందుకు అనుగుణంగా వేలంలో పాల్గొనగలరు.

A1887 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

ప్రజాపక్షం
బుధవారం, 26 నవంబరు


# ప్రమాదంలో లౌకికవాదం!

భారత రాజ్యాంగ ముసాయిదాను బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టిన తేదీన, రాజ్యాంగాన్ని ఆమోదించడానికి ఒక రోజు ముందు.. నవంబర్ 25న అయోధ్య రామ మందిరంపై కాషాయ జెండాను ప్రధాని నరేంద్ర మోదీ ఎగురవేయడం, లౌకికవాద భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తున్నది. సర్వమత సమానత్వం మన రాజ్యాంగం స్పష్టం చేస్తున్న విధానం. ఏ మతానికీ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇవ్వకూడదు లేదా తిరస్కరించకూడదు. కానీ, గంగాహారతి నుంచి అయోధ్యరాముడి విగ్రహ ప్రతిష్ఠ వరకూ ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగాయి. కాషాయ ధ్వజావిష్కరణ ఆ సుదీర్ఘ చిట్టాలో మరొకటి. ప్రభుత్వం నేరుగా ఇలాంటి మతపరమైన కార్యకలాపాల్లో పాల్గొనడం ప్రారంభిస్తే, లౌకిక విధానం బలహీనపడుతుంది. ప్రభుత్వం ఒక మతంతో ప్రత్యక్షంగా జతకడితే, మిగతా మతాలకు ప్రమాదకర సంకేతాలు వెళతాయి. ఇది, రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హామీకి విరుద్ధం. ప్రభుత్వం మత కార్యకపాలాలను చేపట్టడమంటే, ఒక నిర్దిష్ట మతాన్ని అప్రకటితంగా ప్రోత్సహించడమే. ప్రభుత్వం, మతం కలిస్తే రాజకీయాలు విషపూరితం అవుతాయి. మతాన్ని ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుంది. ఇది ప్రజాస్వామ్య మూల సూత్రాలకు విరుద్ధం. సామాజిక న్యాయానికి ప్రమాదకరం. అభివృద్ధి, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి అసలైన సమస్యలు ఎప్పటికీ పరిష్కారానికి నోచుకోవు. మతాన్ని ప్రశ్నించడం 'దేశద్రోహం'గా ముద్రవేసే దుర్మార్గ పోకడలు పెరుగుతాయి. శాస్త్రీయ, తర్కబద్ధ ఆలోచనా విధానం తగ్గిపోతుంది. మరోవైపు మైనారిటీల్లో భయం, అభద్రతా భావనలు తారస్థాయికి చేరుతాయి.

మన దేశం ఎన్నో వర్గాలు, మతాలు, సంప్రదాయాల సమ్మేళనం. ఇది గమనించి, భిన్నత్వంలో ఏకత్వం కోసమే లౌకిక విధానాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఎంచుకున్నారు. కానీ, వారి దూరాలోచనలకు రాజకీయ దురాలోచనలు గండికొడుతున్నాయి. ప్రభుత్వమే ఒక మతం రంగును పులుముకుంటే, ఇతర మతాలకు భద్రతకు భరోసా ఎక్కడ? ఈ పరిస్థితుల్లో మైనారిటీ హక్కులు ప్రమాదంలో పడతాయి. సమాజంలో అశాంతి పెరుగుతుంది. రాజ్యాంగ వ్యవస్థలు కూడా పక్షపాత వైఖరితో వ్యవహరించడం ఆరంభమవుతుంది. మత శక్తులు ప్రజాస్వామ్య విలువలను కూకటివేళ్లతో పెకలిస్తాయి. అరాచకవాదానికి పెద్దపీట వేస్తాయి. మత సామరస్యం ఆవిరవుతుంది. బహుళ మతాలు, భాషలు, జాతులతో కూడిన మన దేశంలో సామరస్యం లోపిస్తే, అశాంతి రాజ్యమేలుతుంది. మత ఘర్షణలు పెరుగుతాయి. ఒక చిన్న సంఘటన కూడా అతి పెద్ద మతసంబంధిత హింసకు దారితీసే భయానక పరిస్థితి ఏర్పడుతుంది. దేశం అంతర్గతంగా బలహీనపడుతుంది. న్యాయ, పోలీస్, విద్యా వ్యవస్థలు మతాల సంకెళ్లు తగిలించుకున్నా ఆశ్చర్యం లేదు. లౌకిక వాదాన్ని బలంగా చెప్పాల్సిన మాధ్యమాలు కూడా మత ఘర్షణను ప్రేరేపిస్తూ, సొంత లాభం చూసుకుంటాయి. చట్టం, న్యాయం బలహీనపడతాయి. స్వతంత్రతను కోల్పోతాయి. సహజ స్వభావమైన మతాల వైవిధ్యాన్ని, వైరుధ్యాన్ని ప్రభుత్వం నియంత్రించడానికి ప్రయత్నిస్తుంది. దేశం మతం ఊబిలో కూరుకుపోతుంది. మన పొరుగునే మత పునాదులు వేసుకున్న పాకిస్తాన్, నేపాల్ వంటి దేశాల దుస్థితిని చూస్తునే ఉన్నాం. అదే మార్గాన్ని అనుసరించడం ఎంత వరకూ సమంజసమో కేంద్రమే తేల్చుకోవాలి. వ్యక్తుల ఇష్టాయిష్టాల కంటే రాజ్యం గొప్పది. మతపరమైన అంశాల కంటే ప్రజల ఐక్యత కీలకం. మత స్వేచ్ఛలేని సమాజం దారుణం. దేశాన్ని మతాల వారీగా విభజించుకుంటూపోతే, చివరికి ఐకమత్యం లేని భూభాగమే మిగులుతుంది. అంతర్యుద్ధాలతో దేశం అట్టుడుకుతుంది. కొన్ని సీట్ల కోసమో... కొన్ని పదవుల కోసమో.. కొంతమంది వ్యక్తుల స్వార్థ ప్రయోజనాలను కాపాడడం కోసమో దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం హేయం. వ్యక్తిగత అభిప్రాయాలు, నమ్మకాలు ఎవరికైనా ఉండవచ్చు. కానీ, అత్యంత కీలకమైన, ప్రజలను ప్రభావితం చేయగల స్థానాలు లేదా హోదాల్లో ఉన్నవారు తమ నమ్మకాలను బహిర్గతం చేయడం అనర్థాలకు మూలం. అయోధ్యలో ప్రధాని మోదీ ఎగరేసిన కాషాయ జెండా సహజంగానే మైనారిటీ మతాలకు ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే, రామనాథ్ గోయెంకా లెక్చర్‌లో మెకాలే విద్యావిధానాన్ని విమర్శిస్తూ, పదేళ్లలో సంపూర్ణ మార్పును తీసుకొస్తామని ప్రధాని చేసిన ప్రకటన మైనారిటీలు, లౌకికవాదులు, సామాజిక కార్యకర్తలను అభద్రతా భావానికి గురి చేస్తున్నది. ఆత్మరక్షణలో పడేస్తుంది. ఈ దారుణాలకు తెరపడాలి. దేశం భవిష్యత్తును.. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు పనిచేయాలి. నాయకులు ఏ స్థాయి వారైనా, రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తే, కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే. ఈ వాస్తవం మతవాదులకు ఎంత త్వరగా అర్థమైతే దేశానికి అంత మంచిది.

## ముస్లింలే కదా అని మౌనంగా ఉంటే

# మహిళలు, బడుగులకూ ముప్పు!



ఎం.కోటేశ్వరరావు

కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన జమ్మూ కాశ్మీరు రాష్ట్రంలో మాతా వైష్ణోదేవి పేరుతో కొత్తగా ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటయింది. నేషనల్ ఎలిజబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) ప్రతిభ ఆధారంగా ఆ రాష్ట్రంలోని వారికి సీట్లు కేటాయిస్తారు. ఇటీవలనే జమ్మూ ప్రాంతంలో ప్రారంభమైన ఆ కాలేజీలో 2025–26 సంవత్సరానికి తొలి బ్యాచ్ సీట్ల కేటాయిం పు జరిగింది. యాభై సీట్లకు గాను 42మంది ముస్లిం సామాజిక తరగతికి చెందిన వారు సీట్లు పొందారు. దాని అనుబంధ ఆసుపత్రిలో వైద్యు లు కూడా ముస్లింలే ఎక్కువగా ఉన్నారట. ఇంకేముంది అక్కడి హిందూత్వ వాదులు గుండెలు బాదుకుంటూ సీట్ల కేటాయింపు విధానాన్ని తాము అంగీకరించటం లేదని, మార్చాల్సిందే అని ఆందోళన కు దిగారు. షరా మామూలుగా బిజెపి వారు కూడా వారితో చేరారు. వారి వాదన ఏమిటి? సీట్ల కేటాయింపు మత సమతూకం ప్రకారం లేదట. ఆ కాలేజీ నిర్వహణ మాత వైష్ణోదేవి ఆలయానికి చెందిన బోర్డు ది గనుక హిందూ భక్తులు ఇచ్చిన నిధులతో ఏర్పాటు చేసినందున మెజారిటీ సీట్లు, సిబ్బంది హిందువులతోనే నింపాలని రభస చేస్తున్నారు. మత ప్రాతిపదికన సీట్లు కేటాయించాలంటున్నారు.

చిత్రం ఏమిటంటే దేశంలోని ఇతర ప్రాంతా ల్లో వీరు మరోవిధంగా రెచ్చగొడుతున్నారు. వెనుకబాటుతనం ఆధారంగా ముస్లింలను ఒబిసి, బిసి జాబితాలో చేర్చి విద్య, ఉపాధి రంగాలలో రిజర్వేషన్లను కల్పించాలంటే ఇదే హిందూత్వ శక్తులు బరాబర్ వ్యతిరేకిస్తూ మత ప్రాతికన రిజర్వేషన్లు ఉండకూడదని రచ్చ చేస్తున్నాయి. ఏ రోటి దగ్గర ఆ పాట పాడుతున్నారు. వీరికి రాజ్యాంగం, చట్టాలు, నిబంధనల పట్ల నిబద్ధత లేదు, వారు చెప్పిందే అమలు జరగాలి. ఈ అడ్డగోలు వాదన ఒక్క మాత వైష్ణదేవి సంస్థకే, ముస్లింలకే పరిమితం అవుతుందా? దేశంలో పన్నులు చెల్లిస్తున్నవారిని మత, కుల ప్రాతిపదికన లెక్కించి అన్నీ ఆ ప్రకారమే చేయాలని కూడా రోడ్డెక్కరన్న గ్యారంటీ ఏముంది ?

ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీ మతాలకు చెందిన వారు నిర్వహించే సంస్థలలో ఆ మతాలకు చెందినవారికే పెద్ద పీట వేస్తార ని, అలాంటిది హిందువులు నిర్వహించే సంస్థలకు ఎందుకు వర్తించదని అమాయకత్వాన్ని నటిస్తున్నారు. మన రాజ్యాంగం మైనారిటీ సంస్థల నిర్వహణకు అలాంటి వెసులుబాటు కల్పించింది. వాటికీ నిబంధనలు ఉన్నాయి తప్ప అడ్డగోలుతనం కుదరదు. దేశంలో హిందువులు మైనారిటీలు కాదు. వైష్ణోదేవి ఆలయ బోర్డు తన విధానాలను మార్చుకొని మతానికి మాత్రమే పరిమితం కావాలని, హిందువులకు మాత్రమే సీట్లు, ఉద్యోగాలు ఇవ్వాలన్న డిమాండ్లను కూడా కొందరు ముందుకు తెచ్చారు. మరి కొందరైతే దేవాలయాలకు వెళ్లని వారిని ఆ కాలేజీలో పనిచేయనివ్వకూడదని కూడా డిమాండ్ చేశారు. వైద్యసేవలు అందించటానికి, దేవాలయాల సందర్శనకు అసలు సంబంధం ఏమిటి? ఈ ఉన్మాదం అంతటితో ఆగుతుందా? అడ్డబొట్లు, నిలువు బొట్ల వివాదాన్ని, చివరకు మనువాద చాతుర్వర్ణ వ్యవస్థను కూడా ముందుకు తీసుకువస్తుంది. మొగ్గగా ఉన్నపుడే మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు ఈ ప్రమాదకర ధోరణుల గురించి ఆలోచించాలి. ముస్లింలే కదా మనకెందుకులే అనుకుంటే చివరికి ఈ తరగతుల వరకు వచ్చినపు డు అయ్యో అనేవారు ఉండరు. ఎందుకంటే చరిత్రలో మనువాద బాధితులు వీరే. హిందూత్వ శక్తుల ఆరాధ్య దైవం హిట్లర్ జర్మనీలో చేసింది అదే. ముందుగా కమ్యూనిస్టులను అణచివేస్తే, యూదులను ఊచకోత కోస్తే జనం పట్టించుకోలేదు, చివరికి తమదాకా వచ్చిన తరువాత ఎవరూ మిగల్లేదు.

మన రాజ్యాంగం దేశం మొత్తాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి మైనారిటీలను గుర్తించింది తప్ప రాష్ట్రాల్లో ఉన్న జనాభాను బట్టి కాదు. జమ్మూ కాశ్మీరులో మొత్తంగా చూసినపుడు మెజారిటీ ముస్లింలు, ఈశాన్య రాష్ట్రాలలో ఎక్కువ చోట్ల మెజారిటీ క్రైస్తవులు. అలాంటి చోట్ల ఇప్పుడు ఉనికిలో ఉన్న మన రాజ్యాంగం ప్రకారం హిందువులను మైనారిటీలుగా గుర్తించే అవకాశం లేదు. అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011 ప్రకారం దేశ జనాభాలో 14.2శాతం మంది ముస్లిం మతానికి చెందిన వారు ఉన్నారు. విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ వంటి హిందూత్వ సంస్థలు కాశ్మీరులో డిమాండ్ చేస్తున్నట్లు మతప్రాతిపదికను తీసుకుంటే దేశమంతటా విద్య, ఉద్యోగాల్లో ముస్లింలకు 14.2శాతం ఇవ్వాల్సి ఉంటుంది. అసలు ఇప్పుడు దేశంలో ఉన్న పరిస్థితి ఏమిటి? ఉన్నత విద్య గురించి 2020–21 సంవత్సరానికి సంబంధించి జరిపిన అఖిలభారత సర్వే(ఎఐఎస్‌హెచ్‌ఇ)ప్రకారం 4.326 కోట్ల మంది ఉన్నత విద్యలో చేరినట్లు నమోదు కాగా వారిలో ముస్లింలు కేవలం 4.87శాతమే(21,08,033) ఉన్నా రు. ఇది హిందూ వ్యతిరేకులో, కమ్యూనిస్టులో జరిపిన సర్వే కాదు. అంటే జనాభాకు అనుగుణంగా వారి శాతం ఉండాలంటే ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పించాల్సి ఉంది.

మన రాజ్యాంగాన్ని రాసుకున్న సమయంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉన్న కారణంగానే మైనారిటీ విద్యాసంస్థలద్వారా వారి స్థాయిని పెంచేందుకు సాధారణ రిజర్వేషన్లకు భిన్నంగా వారికి ఎక్కువ అవకాశం కల్పించారు. అయితే వాటిని దుర్వినియోగం చేసి ఆ సంస్థలను కొంత మంది వ్యాపారంగా మార్చివేశారన్నది వేరే అంశం. ఈ సర్వే ప్రకారం కొన్ని వివరాలను చూద్దాం.

2011 జనాభా లెక్కల ప్రకారం జమ్మూకాశ్మీరు జనాభాలో ముస్లింలు 68.8శాతం, హిందువులు 28.8శాతం ఉన్నా రు. అన్ని రంగాలలో ఆ దామాషా ప్రతిబింబించాలి. కానీ సర్వే ప్రకారం అక్కడ నమోదైన విద్యార్థుల్లో 34.5శాతమే ముస్లింలు ఉన్నారు. మరి జమ్మూలోని హిందూత్వ వాదులు, దేశంలో వారిని సమర్ధించే వారు దీనికి ఏం చెబుతారు? లడఖ్ ప్రాంతంలో 25.8శాతం ముస్లింలు ఉన్నారు.

పైన పేర్కొన్న వివరాల ప్రకారం విద్యా సంస్థలలో చేరిన వారిలో ముస్లింలు రెండంకెలు దాటిన రాష్ట్రాలు జమ్ముకాశ్మీరు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం మాత్రమే. వీటిలో జనాభా రీత్యా ముస్లింలు మెజారిటీగా ఒక్క జమ్ముకాశ్మీరు, కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్ మాత్రమే ఉన్నాయి.

గణనీయ సంఖ్యలో ఉన్న వాటిలో 34 నుంచి 16.87శాతం వరకు ఉన్న రాష్ట్రాలు అసోం, పశ్చిమబెంగాల్, కేరళ, ఉత్తర ప్రదేశ్, బీహార్, మైనారిటీలుగా 14.53 నుంచి 5.86 శాతం మధ్య ఉన్న రాష్ట్రాలు ఝార్కండ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్, గోవా, హర్యానా, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, తమిళనాడు ఉండగా మిగిలిన రాష్ట్రాలు 4.87 శాతం కంటే తక్కువగా ఉండి పెద్దగా లేనివిగా ఉన్నాయి.

ఈ లెక్కలను గమనించినపుడు ముస్లింలు ఉన్నత విద్యలో ఎంత వెనుకబడి ఉన్నదీ కనిపిస్తున్నది. ముస్లింలను సంతుష్టీకరించేందుకు కాంగ్రెస్ పాలనలో వారికి అంతా దోచిపెట్టారన్న ప్రచారాన్ని చూసినపుడు అదంతా తప్పుడు ప్రచారం తప్ప వాస్తవం కాదని తేలుతున్నది. ఓట్లకోసం మెజారిటీ ఉన్మాదాన్ని రెచ్చగొట్టే ఎత్తుగడలో ఇది భాగం తప్ప వేరు కాదు.

జమ్మూలో ఒక మెడికల్ కాలేజీలో అత్యధికులు ముస్లిం విద్యార్థులు ఉన్నందుకే అదీ ప్రతిభ ఆధారంగా పొందినందుకే అంతగా యాగీచేస్తున్న పెద్దలు దేశమంతటా నెలకొన్న పరిస్థితి గురించి ఏమంటారు? సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కేవలం మాటలకేనా? పోనీ హిందువులను వీరు ఉద్ధరించారా? ఏం చేశారో చెప్పమనండి !

రాష్ట్రాల వారీ ఉన్నత విద్యారంగంలో ముస్లింల శాతం దిగువ విధంగా ఉంది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న జనాభాకు అనుగుణంగా ఎక్కడా ప్రాతినిధ్యం లేదు. బ్రాకెట్లలోని అంకెలు 2011 జనాభా లెక్కల ప్రకారం ముస్లింల శాతాలు. (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2014లో విడిపోయిన కారణంగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రస్తుత ముస్లిం జనాభా శాతం అంచనాలుగా గమనించాలి)

| | | | |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ ........... | 2.92(9.56) | మహారాష్ట్ర ...... | 3.38(11.54) |
| అరుణాచల్ ప్రదేశ్ ...... | 0.16(1.95) | మణిపూర్........... | 1.5(8.40) |
| అసోం ............ | 12.5(34.22) | మేఘాలయ........... | 2.2(4.40) |
| బీహార్ ............ | 6.58(16.87) | మిజోరామ్ ........... | 0.28(1.35) |
| చండీఘడ్ ............ | 0.62(1.95) | నాగాలాండ్ ........... | 0.49(2.47) |
| చత్తీస్‌ఘర్ ............ | 0.78(2.02) | ఒడిషా ................. | 0.79(2.17) |
| జమ్ముకాశ్మీర్ ...... | 34.50(68.31) | పుదుచ్చేరి ........... | 3.45(6.05) |
| ఢిల్లీ ................. | 2.47(12.86) | పంజాబ్ ........... | 2.32(1.93) |
| గోవా ................. | 4.72(8.33) | రాజస్థాన్ ................. | 1.73(9.07) |
| గుజరాత్ ........... | 2(9.67) | సిక్కిం ................. | 0.48(1.62) |
| హర్యానా........... | 0.99(7.03) | తమిళనాడు ........... | 3.50(5.86) |
| హిమాచల్ ప్రదేశ్ ...... | 0.41(2.18) | తెలంగాణా ........... | 7.60(12.56) |
| ఝార్ఖండ్........... | 4.34(14.53) | త్రిపుర ................. | 2.98(8.60) |
| కర్ణాటక........... | 6.05(2.18) | ఉత్తర ప్రదేశ్ ........... | 4.68(19.26) |
| కేరళ ................. | 14.36(26.56) | ఉత్తరాఖండ్ ........... | 2.96(13.95) |
| మధ్య ప్రదేశ్ ...... | 1.4 (6.57) | పశ్చిమబెంగాల్.......... | 12.33(27.01) |

# టీవి సీరియల్స్‌లో స్త్రీ పాత్రలు..ఆధునిక చిత్రీకరణలు

ప్రస్తుతకాలంలో ప్రసారం అవుతున్న అంతర్జాల, టీవీ మాధ్యమాల తెలుగు ప్రసార మవుతున్న సీరియళ్ళు, బాపు, ముళ్ళపూడి కార్టూన్ చిత్రాలలో సంక్రాంతి రథం ముగ్గుల్లా వీధివీధికీ సాగి పోతున్నాయి. ఎక్కడా శుభం కార్డు పడిన దాఖలాలు లేవు. కొన్ని పాత్రలైతే ఒక సీరియల్లోంచి మరో సీరియల్ లోకి దూకి, పాపం ఆ సీరియళ్ళలోని పాత్రల సమస్యలను పరిష్కరించి, హటాత్తుగా మాయమై పోతాయి. వెర్రి మొఖాలు వేసుకొని మనం చూస్తూంటాం. 'హమ్మయ్య' అనుకుని ఊపిరి పీల్చుకుంటాం. హృదయం నిండా ప్రేమను నింపుకున్న యువ ప్రేమ జంటలు లేచి పోతుంటారు. ఒకరి మీద ఒకరు నేరాలు మోపుకుంటూ మగ ఆడ కిరాయి రౌడీలను, ఆ రౌడీలకు డబ్బు లిచ్చి, సుపారిలిచ్చితోటి కోడలునో, లేకుంటే అత్త గారినో కార్లతో కిడ్నాప్ చేయించి, తాళాలు బొడ్లో దోపుకుని మామ గారికి తెలియకుండా అండర్ వరల్డ్ డాన్‌లతో ఫోన్లో నే సంభాషిస్తూ, అక్రమాలకు హత్యలకు పాల్పడేపాత్రలు దాదాపు అన్ని సీరియల్స్‌లోనూ దర్శనమిస్తాయి. అక్కడక్కడా మంచి స్ఫూర్తిని పొందే పాత్రలు లేకపోలేదు. అయితే, అవి చాల అరుదు. స్వయంకృషితో రాత్రింబవళ్ళ కష్టపడి చదువుకొని కలక్టరయి, కుటుంబ శ్రేయస్సే ప్రధానంగా పాటుబడే పాత్రలు, అలాగే ఆడపడుచులకు, మరుదులకూ కష్టసుఖాల్లో ఆలంబనగా వుంటూ వారిని ఎక్క దీసుకుని, ఎదగటానికి పాటుబడే పాత్రలు, తనుకన్న సంతానాన్ని సైతం త్యాగం చేసి, అపనిందలు మోసి ప్రేమను పంచిన పాత్రలు కొన్ని దర్శనమిస్తాయి. అయితే, అవి చాలావరకూ సమాజంలో దొరకటం కష్టం. ఇంకాస్త లోపలికి వెళితే, ఆడ విలన్లు, పాత సినిమాలలో విలన్లు, సిఎస్‌ఆర్, రాజనాల, ముక్కామల, అలానే గయ్యాళి అత్త సూర్యకాంతంలా, ఎత్తుకు పైఎత్తులు వేయడం, ఆసపత్రులలో పసిపిల్లలను మార్చడం లాంటి కథలు సీరియల్స్ రాసే వారికి కరతలామలకం! ఇక. కొన్ని జీడిపాకం సీరియల్స్‌లో, పాత్రలు ఆర్థికంగా ఉన్నా లేకున్నా పెద్ద 'బుగాటీ' రెనాల్ట్ కారుల్లో తిరగటం, తుపాకులు చూపించి మనుషలను లొంగదీసుకోవడం.. కాకుంటే బ్లాక్ మెయిల్ చేయడం, మొగుళ్ళచేత సినిమాల్లో చూపినట్లు 'అంతేగా,అంతేగా'అనిపించుకోవడం షరా మామూలు. మరింత లోతుగా పరిశీలిస్తే, తెలుగు వారు అత్యంత పవిత్రంగా చేసుకునే సత్య నారాయణ వ్రతంలాంటి కార్యక్రమాల్లో, అత్త గారిమీదో లేకుంటే తోడికోడలి మీద కోపంతో పూజ సామాగ్రుల్లో, లేదా ప్రసాదంలో విషం కలపటం లాంటి సంఘటనలు నిజంగా ప్రేక్షకులకు ఆలోచనలకు అందవు. ఒళ్ళు గగుర్పాటు చెంది చూసేవారికి హైబిపి రాకమానదు. ప్రేమించానని ప్రియుడి కోసం అమ్మమ్మలు, నాయనమ్మలతో కలసి వద్దన్న వాళ్ళని



యాక్సిడెంట్ జరిపించి, చంపడానికి ప్రయత్నం చేయడం, డాక్టర్లకు డబ్బులిచ్చి కుహనా రిపోర్టులు సృష్టించడం, డిఎన్ఎ ఫలితలు తారుమారు చేయటం లాంటివి బుల్లితెర సీరియళ్ళలో దైనందినం. ఆరు నెల్లు సవాసం చేస్తే 'వారు వీరవ తారని సామెత' రోజుల కొద్దీ ఇలాంటి సంఘటనలు చూస్తూన్న జనం ఏమవుతారో, ఎలా రియక్టవుతారో, రాసే రచయితలకు పట్టదు. తీసే నిర్మాతలకు తీరికేవుండదు. 'వాళ్ళు చూస్తున్నారు మేం తీస్తున్నాం' అంటారు. చానళ్ళ రేటింగులు అమాంతం పెరగటాని కి కసరత్తులు ఎన్నో. పూర్వం 'అత్తా ఒకింటి కోడలు' వంటి సినిమాలు వచ్చాయిగానీ, ఇంత పచ్చి బూతు లేదమ్మా' అంటారు అమ్మలక్కలు. ఒకరిమీద ఒకరు సవాళ్ళు విసరుకోవడం, అత్త గారినో లేకపోతే కోపంగాఉన్న పాత్రలను హింసించడం పరిపాటి. పూజారితో ప్లాన్‌చేసి, వ్యూహాత్మకంగా అత్తగారిని నాగులచవితి నాడు పుట్టలో పాలు పోయించటానికి అని చెప్పి తీసుకెళ్లడం... పాముల వాడి చేత ఓ పామును తెప్పించి అత్త గారిని కాటు వేయించడం కూడా సీరియల్స్‌లో కనిపిస్తున్న వింతలు. ఆస్తులు, వారసత్వ సంపదలను సొంతం చేసుకుందుకు, హత్యలు, రౌడీలతో కిడ్నాపులు, అన్నీ ఆడ విలన్ల పనులే. మరి 'ఉమన్స్ లిబరేషన్' వారేమంటా రో! బుల్లితెర సీరియళ్ళలో ఇలాంటి దృశ్యాలు చూస్తున్నప్పుడు, వారు సమాజానికి ఏమి సందేశం ఇస్తున్నారన్న సందేహం కలగకమానదు. ఈ లోపల ప్రకటనల్లో ప్రశ్నలు జవాబులు, వచ్చే ఎపిసోడ్‌లలో ఏం జరుగుతుందో చెప్పిన వారికి, 'పట్టుకుంటే పట్టుచీరలు'. చీరలు చూస్తే చాలు వళ్ళు మైమరచే ఆడవారికి సహజాతలై, వారి మెదళ్ళను మొద్దు బారిస్తున్నాయి కదా ఈ సీరియళ్లు! ముగింపులో పెండ్లయి వాడిపై మోజు, చదువుకొని మంచి మంచి వృత్తులు చేసుకుంటూ, డాక్టర్లుగా, నర్సులుగా, ఇంజనీర్లుగా చేస్తున్న సీరియల్ పాత్రలు కూడా వారివారి ఔచిత్యం కోల్పోయే వింత ప్రవర్తనలు సమాజానికి ఏమి సంకేతాలు ఇస్తున్నాయి? రచయితలు, మేధావులు, చూసే ప్రేక్షకులే ఆలోచించుకోవాలి. ఆడవారిని అమానుషంగా చిత్రీకరిస్తున్న తీరు ఎంత వరకు సమంజసమో మహిళలే ఆలోచించాలి. లిబరేషన్ సంస్థలు బతుకు బండిలో ప్రయాణం చేస్తూ, అక్రమ సంబంధాలను బహిరంగంగా చూపుతూ, 'ఓహో ఇలాగ కూడా చేయవచ్చు కాబోలు' అని అమాయక యువతను భ్రమింప చేస్తున్నాయి. ఇలాంటి సీరియల్స్ చూసి యువత పెడదారి పడితే తప్పెవరిది? ఒక ప్రక్కన డిజిటల్ మీడియా, మరోపక్క కృత్రిమ మేధస్సు (ఎఐ) మానవ మస్తిష్కాలను దెబ్బతీస్తున్నాయి. మనిషిని ఆలోచనాహీనులను చేస్తున్నాయి. సైబర్‌క్రైమ్స్ ప్రజలను లూటీ చేస్తోంది. ఎఐ మేధస్సు దుర్మార్గుల చేతుల్లోపడి, మహిళలను బహిరంగ మానభంగం చేస్తోంది. రకరకాల 'రీల్సు' యువతీయువకులు కాలాన్ని, శరీరాల్ని నిర్వీర్యం చేస్తోంది. అమ్మలు, అమ్మమ్మలు, ఆడవారు, స్త్రీలు, తల్లిదండ్రులు, ఇల్లాండ్రు అంతా ఆలోచించాలి.

**యువి రత్నం,** 9390411069.

అందాల పాపను చూసి అముల్ బేబీ అని ముద్దుగా పిలవడం మనకు అలవాటు. అముల్ బ్రాండ్ అంటే తెలియని భారతీయులు ఉండరు. అంతటి మహత్తర అముల్ సృష్టికర్త వర్గీస్ కురియన్ను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. భారత శ్వేత విప్లవ పితామహుడు (ఫాదర్ ఆఫ్ వైట్ రెవొల్యూషన్) డా: వర్గీస్ కురియన్ జన్మదినం 26 నవంబర్ రోజున ప్రతి ఏట దేశవ్యాప్తంగా జాతీయ క్షీర దినోత్సవం లేదా నేషనల్ మిల్క్ డే పాటించుట ఆనవాయితీగా మారింది. పాలు, పాల ఉత్పత్తుల్లో పోషక విలువలు, నిత్యం పాలు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పాల ఉత్పత్తులను పెంచే మార్గాలు, పాడి పరిశ్రమల లాభసాటి నిర్వహణ, పాల ఉత్పత్తిదారులను కొనియాడడం, పాడి పరిశ్రమను వ్యవసా య అనుబంధ పరిశ్రమగా రైతులకు పరిచయం చేయడం లాంటి ప్రధాన అంశాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా జాతీయ క్షీరదినం వేదికలను వినియోగిస్తారు.

**'అముల్ డైరీ' సృష్టికర్త డా: వర్గీస్ కురియన్:** భారత్‌లో శ్వేత విప్లవానికి నాంది పలికిన డా:

## అన్ని వయస్సుల వారికీ అమృత పోషకాహారం పాలు

వర్గీస్ కురియన్ కృషితో నేడు పాల ఉత్పత్తుల్లో మన దేశాన్ని అగ్రస్థానంలో నిలిచింది.

కోట్ల పేద రైతుల కుటుంబాల దృష్టిని పాడి పరిశ్రమ వైపుకు మరల్చి, వారి కుటుంబాల్లో/జీవితాల్లో వెలుగులు నింపి, పా ల ఉత్పత్తులను ప్రజలకు చేరువచేసి, భారతీయుల ఆరోగ్యాలను కాపాడిన మహోన్నతుడిగా కురియన్ సేవలను కొనియాడాల్సిందే. కురియన్ దూరదృష్టి, దార్శనికత ఫలితంగా నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు ఏర్పడడం, దాని వ్యవస్థాపక చైర్మన్‌గానే కాకుండా గుజరాత్‌లో కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్(అముల్ డైరీ) స్థాపన, ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ స్థాపన, అలహాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విసిగా పని చేయడం లాంటి అమూల్య సేవలతో తన జీవితాన్ని ఆసాంతం దేశాభివృద్ధికి అంకితం చేశారు.

కురియన్ కృషితో ప్రపంచంలోనే అతి పెద్ద ఆపరేషన్ ఫ్లడ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కురియన్ కృషిని గుర్తించిన పౌర సమాజం ఆయనకు పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్, రామన్‌మెగసెసె, కృషి రత్న, వరల్డ్ ఫుడ్ ప్రైజ్ లాంటి పురస్కారాలను అందజేశాయి.

# అభద్రతా భావంలో ఆర్టీసి సిబ్బంది



ఎస్.బాబు
టిజిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు
9951801191

తెలంగాణ ఆర్టీసిలో డ్రైవర్ కండక్టర్ల పరిస్థితి దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా మారింది. ఇంట్లో నుండి వారు డ్యూటీకి వెళుతున్నప్పుడు భార్యాబిడ్డలు ఎదురుగా వచ్చి క్షేమంగా వెళ్ళిరండి, అతి వేగం ప్రమాదకరం అంటూ జాగ్రత్త లు చెప్పి పంపిస్తారు. పిల్లలైతే మేమందరం నీకోసం ఎదురు చూస్తూ ఉంటాం అంటూ హగ్ ఇచ్చి పంపిస్తారు. ఇది ప్రతిరోజూ జరిగేదే. క్రూ కూడా విధి నిర్వహణలో తప్పులకు అవకాశం ఇవ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అయినా సరే కొన్ని ఊహించని సంఘటనల లో వారు ఇరుక్కుని ఇబ్బందుల పాలవుతున్నారు. డ్రైవర్ తన బస్సు తీసుకుని డ్యూటీ చేస్తున్నప్పుడు వెనకనుండి వచ్చే వాహనదారులు సైడ్ ఇవ్వాలంటూ హారన్‌లు కొడుతూ డ్రైవర్ యొక్క మానసిక స్థితిని భంగపరుస్తూ ఉంటారు. ఆ సమయంలో డ్రైవర్ ఏమాత్రం ఏమరుపాటుకు గురైనా యాక్సిడెంట్ తప్పదు. ఇది తను కావాలని చేసేది కాదు. చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావం వల్ల ఆ దుస్థితిని ఎదుర్కొంటున్నాడు. ఆర్టీసిలో డ్రైవర్, కండక్టర్లు చేస్తున్న ఉద్యోగం అసిధారావ్రతం అంటే అతిశయోక్తి కాదు.

మహాభారత కాలంలో కురుక్షేత్ర సంగ్రామం జరుగుతున్నప్పుడు ద్రోణాచార్యుడు పద్మవ్యూహ రచన చేశాడు. ఆ వ్యూహాన్ని ఛేదించలేక అభిమన్యుడు కాలగర్భంలో కలిసిపోతాడు. అటువంటి పద్మవ్యూహం ప్రతిరోజూ రోడ్లపై ఆర్టీసి సిబ్బంది ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ పద్మ వ్యూహంలో చిక్కుకుని అభిమన్యునిలా మరణించకుండా డ్రైవర్లు అర్జునునిలా విజేతలై గమ్యం చేరుతున్నారు. ప్రయాణీకులను గమ్యం చేర్చే పనిలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. కార్పొరేషన్ ఇచ్చినటువంటి షెడ్యూల్ టైమ్‌లో బస్సును గమ్యస్థానం చేర్చలేకపోతారు. దీనికి కారణం పెరిగిన ట్రాఫిక్, ట్రాఫిక్ సిగ్నల్స్. కార్పొరేషన్ షెడ్యూల్‌లో ఇచ్చిన టైమ్ కంటే ఒకటి మించి రెండు గంటలు అదనంగా ట్రాఫిక్‌లోనే జరిగిపోతూ ఉంటాయి. ఇన్ని టెన్షన్లు పెట్టుకుని విధి నిర్వహణ చేస్తున్నప్పుడు మిగిలిన రోడ్ యూజర్స్ అజాగ్రత్త వల్ల కూడా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఒకసారి డ్రైవర్ ఫాటల్ యాక్సిడెంట్‌లో ఇరుక్కుంటే అతడి కుటుంబ పరిస్థితి అగమ్య గోచరం. ఆ డ్రైవర్ నే రిమూవల్ ఫ్రం సర్వీస్ చేస్తున్నారు. ఉరిశిక్ష పడ్డ ఖైదీని చివరి కోరిక ఏమిటి అని అడుగుతారు. కాని ఆర్టీసిలో డ్రైవర్ ఫాటల్ ఆక్సిడెంట్ చేశాడంటే ఉరిశిక్షే. గజేంద్ర మోక్షంలో గజేంద్రుణ్ణి రక్షించటానికి విష్ణుమూర్తి ఉన్నట్లుగా, ఇక్కడ ఆర్టీసి డ్రైవర్ కండక్టర్లను రక్షించటానికి ఏ రాజేంద్రుడూ లేడు. ఫాటల్ యాక్సిడెంట్ అనగానే కార్పొరేషన్‌లో ఉన్న అధికారులు రిమూవల్ ఫ్రం సర్వీస్ చేయాల్సిందే అనే ఒక నిబంధన పెట్టుకున్నారు. కాని అది సమంజసం కాదు.

ఒక డ్రైవర్ లేదా కండక్టర్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని అనుకున్నప్పుడు అతని గత రికార్డు కూడా చూడాల్సిన అవసరం ఉందని సర్క్యులర్లు చెబుతున్నాయి. కాని అధికారులు ఈ సర్క్యులర్ల సూచనలను ఉల్లఘించి ఉద్యోగులను రిమూవల్ ఫ్రం సర్వీస్ చేస్తున్నారు. ఇది చాలా అమానవీయ చర్య. కండక్టర్లు కూడా ప్రయాణీకులు చేసిన తప్పిదాలకు ఉద్యోగం పోగొట్టుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎంక్వైరీ అధికారి కానీ, శిక్షించే అధికారి కానీ ఎవ్వరూ కూడా ఈ తప్పిదం ఎలా జరిగింది? అనేది విశ్లేషించకుండా జరిగినదాన్ని తప్పిదంగానే వాళ్ళు రుజువు చేస్తారు. ఎంక్వైరీ అధికారి ఇచ్చే రిపోర్టులో కేస్ ప్రూవ్డ్ బియాండ్ రీజనబుల్ డౌట్ అని ఇస్తారు. కానీ దీనిలో ఆ బెనిఫిట్ ఆఫ్ డౌట్ ఆ కేసులో ఉన్న డ్రైవర్ కండక్టర్లకు ఇవ్వకుండానే రిమూవల్ చేయటం ప్రిన్సిపుల్స్ ఆఫ్ నేచురల్ జస్టిస్‌కి వ్యతిరేకమని నా భావన. ఛార్జి మెమో ఇస్తున్న సందర్భంలో క్యాష్ & టికెట్ అక్రమాలలో చెకింగ్ అధికారి కండక్టర్‌ను బెదిరించి, భయపెట్టి కేసు చెకింగ్ వారికి అనుకూలంగా వచ్చే విధంగా స్పాట్ ఎక్స్‌ప్లనేషన్ రాయిస్తున్నారని కండక్టర్లు చెప్తున్నారు. అప్పటికే గువ్వలా వణికిపోతున్న కండక్టర్ వారు చెప్పినట్లుగానే చేసి కేసులో నిండా ఇరుక్కుంటున్నాడు. వారు చెప్పినట్లు వ్రాయకపోతే ఇన్ సబార్డినేషన్ అనే మరో కేసు బనాయిస్తున్నారు. కొన్ని సందర్భాలలో ప్యాసింజర్ టికెట్ పోగొట్టుకుని మరీ కండక్టరే టికెట్ ఇవ్వలేదని నేరారోపణ చేస్తుంటాడు. చెకింగ్ అధికారులు కూడా వాస్తవాలు ఆలోచించకుండా ప్రయాణీకులు చెప్పిందే ధ్రువపరచి కండక్టర్లమీద కేసులు నమోదు చేస్తున్నారు.

ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్ తప్పిదం లేకపోయినా, డ్రైవర్ దే తప్పంటూ నివేదికలు తయారు చేస్తారు. జరిగిన ప్రమాదంలో డ్రైవర్ తప్పిదం లేదు అని అన్న కేసులు బహుశా లేవేమో. ప్రతి తప్పిదానికి డ్రైవర్ నే బాధ్యుణ్ణి చేస్తూ క్రమశిక్షణా చర్యలకు గురి చేయటం అధికారులకు ఆనవాయితీగా మారింది.

బస్సుకు డ్యామేజీలు ఏవైనా జరిగితే దాని టోటల్ కాస్ట్ ఆఫ్ డ్యామేజి ఎస్టిమేట్ వేసి డ్రైవర్ శాలరీ నుంచి రికవరీ చేయటం సమంజసం కాదు. కాస్ట్ ఆఫ్ డామేజి ఎంత ఉన్నా కేవలం 1000 రూపాయలు మాత్రమే డ్రైవర్ జీతంలో నుండి రికవరీ చేసి మిగిలినది డిపో మేనేజర్, పై అధికారుల వద్ద రైట్ ఆఫ్ చేయించాలి. కాని వాస్తవంగా ఇది జరగటం లేదు. రైట్ ఆఫ్ దాకా వెళ్ళకుండా టోటల్ కాస్ట్ ఆఫ్ డ్యామేజీ డ్రైవర్ జీతంలోంచి రికవరీ చేయటం సర్క్యులర్ సూచనలను ఉల్లంఘించటమే అవుతుంది. ఇలా సర్క్యులర్ సూచనలను ఉల్లంఘిస్తూ రైట్ ఆఫ్ చేయకుండా 1,00,000 రూపాయలు కూడా డ్రైవర్ జీతం నుండి రికవరీ చేస్తున్నారు. టైర్ డ్యామేజీకి వచ్చేసరికి కొత్త టైర్ డ్యామేజీ అయితే కేవలం 500 రూపాయలు రికవరీ చేస్తే సరిపోతుందని సర్క్యులర్ సూచనలు ఉన్నాయి. కాని డిపో అధికారులు ఆ టోటల్ టైర్ కాస్ట్ ఉద్యోగి నుండి రికవరీ చేస్తున్నారు. ఇన్ని ఇబ్బందులు, మానసిక వేదనలతో డ్యూటీ నిర్వహిస్తున్న డ్రైవర్ కండక్టర్లకు బయటినుండి ఎదురయ్యే సంఘటనలు తీవ్ర మనస్తాపాన్ని కలిగిస్తుంటాయి.

ఇవన్నీ ఒకెత్తైతే, డ్యూటీ చేయటానికి వచ్చిన రెగ్యులర్ డ్రైవర్ కండక్టర్ల డ్యూటీలు డీవియేట్ చేసి కాంట్రాక్ట్ బేసిస్‌లో రిక్రూట్ అయిన డ్రైవర్ కండక్టర్లకు డ్యూటీ ఇచ్చి రెగ్యులర్ ఉద్యోగులను గంటల తరబడి యాజమాన్యం స్పేర్ లో ఉంచుతోంది. స్పేర్‌లో ఉన్న సిబ్బంది డ్యూటీలో ఉన్నట్లే. కానీ వారికి మస్టర్ ఇవ్వకుండా లీవులు వేసి పంపుతున్నారు. ఇది చాలా అన్యాయం. ఇదేమిటని వారు ప్రశ్నిస్తే, క్రూ పై ఇన్ సబార్డినేషన్ కేసులు క్రింది స్థాయి సూపర్ వైజర్లు వ్రాస్తున్నారు. ఇలా డ్రైవర్ కండక్టర్ల లీవులన్నీ ఆర్టీసి అధికారులు వృథా చేస్తూ వారిని నష్టపరుస్తున్నారు. ఎంటి.డబ్ల్యు.యాక్ట్ ప్రకారం డబల్ డ్యూటీ చేస్తే డబల్ వేజెస్ ఇవ్వాలి. కాని ఇక్కడ యాజమాన్యం ఆ చట్టాన్ని ఉల్లంఘిస్తూ డ్రైవర్ కి 1,000 రూపాయలు, కండక్టర్‌కి 700 రూపాయలు మాత్రమే ఇస్తోంది. మోటార్ వాహనాల చట్టం ప్రకారం డ్రైవర్, కండక్టర్లు 8 గంటల డ్యూటీ చేయాలి. ఇది శాస్త్రీయ పద్ధతి. కాని మేనేజిమెంట్ అశాస్త్రీయ పద్ధతుల్లో 16 గంటల డ్యూటీ చేయిస్తున్నారు. అందువల్ల క్రూ జీవితకాలం తగ్గిపోయి తొందరగా మరణిస్తున్నారు. ఒక్కొక్క డ్రైవర్ చేత 650 కిలోమీటర్లు, 450 కిలోమీటర్లు డ్యూటీ చేయిస్తూ వారి నడ్డి విరుస్తోంది యాజమాన్యం. ఈ విషయాలన్నీ లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళినా యూనియన్లది అరణ్య రోదనే అవుతోంది.

సిటీ సర్వీసులో క్రూ డ్యూటీ చేయాల్సిన కిలోమీటర్లు 125. జిల్లా ఆర్డినరీ సర్వీసుల్లో 150 కిలోమీటర్లు ఆపరేట్ చేయాలి. సూపర్ లగ్జరీ లాంగ్ డిస్టెన్స్ సర్వీసుల్లో 300 కిలోమీటర్లు ఆపరేట్ చేయాలని ఆపరేషన్ మాన్యువల్ చెప్తున్నా రూల్స్‌ను పక్కన పెట్టి కిలోమీటర్లు విపరీతంగా పెంచుతూ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికారులు ఈ విషయాలన్నింటినీ గమనంలోకి తీసుకుని వారిపై చర్యలు తీసుకునేటప్పుడు పూర్వాపరాలు క్షుణ్ణంగా పరిశీలించటం వల్ల వారికి న్యాయం జరుగుతుంది.

## ట్రెసా అధ్యక్షుడుగా విజేందర్



ప్రజాపక్షం/వికారాబాద్ : వికారాబాద్ జిల్లా ట్రెసా అధ్యక్షులుగా జి. విజేందర్, ఉపాధ్యక్షులుగా దీపక్, రాష్ట అధ్యక్షులుగా నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, గౌతమ్‌కుమార్, మనోహర్‌చక్రవర్తి, అధ్వర్యంలో నియమించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని రెవెన్యూ ఎంప్లాయి సమస్యల పరిష్కరంకోసం కృషి చేస్తామని తెలిపారు. వైస్ ప్రసిడెంట్‌గా నేమత్ హలీ, విజయ్‌కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వరి, జనరల్ సెక్రటరీగా మునిరోద్దిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అనద్‌రావు, సురేష్, స్పోర్ట్స్ బి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై చర్యలకు వినతి




ప్రజాపక్షం/మల్కాజిగిరి : నేరేడ్‌మెట్ డివిజన్ జెజె నగర్‌లోని ప్లాట్ నంబర్ సి 10 యాప్రాల్‌లో రోడ్డుకు అడ్డంగా నిర్మించిన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయ ప్రజావాణిలో స్థానిక కాంగ్రెస్ నేతలు డిసి జకియా సుల్తానాకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పి.చంద్రశేఖర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, రాజేష్‌లు పాల్గొని ఈ విషయంలో గతంలో టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ స్కీం, నష్టపరిహారం లాంటి పలు సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఏజన్సీల ద్వారా కాకుండా సంక్షేమ బోర్డు ద్వారానే కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి ఉపాధ్యక్షులు ఉమామహేష్ డిమాండ్ చేసారు. రాష్ట్రవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996లో భవన నిర్మాణ కార్మికలకోసం నిర్మాణ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటుచేసి ప్రతి భవన నిర్మాణ కార్మికుల వద్ద రుసుం వసూలు చేసి ఏదైనా ప్రమాదంలో క్షతగాత్రులవటమో, మృతి చెందటమో జరిగితే వారికి సంక్షేమ సంఘం నుండి నిధులు అందచేసేదన్నారు. కానీ నేడు ప్రభుత్వం దీన్ని ప్రైవేట్ ఏజన్సీలకు ఇవ్వటంవల్ల వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నష్టపరిహారాన్ని సక్రమంగా చెల్లించటం లేదన్నారు. మరో పక్క అవినీతి సైతం కొనసాగుతోందన్నారు. వెంటనే ఈ బాధ్యతను సంక్షేమ బోర్డు ద్వారానే కొనసాగేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. దీంతోపాటు భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ కార్డులను అందచేయాలని, ప్రమాద బీమాను రూ. 5 నుండి 10 లక్షలకు పెంచాలని, 60 ఏళ్లు పై బడిన వారికి పెన్షన్ వర్తింపచేయాలని డిమాండ్ చేసారు. డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాలతో ఏర్పడే జెఏసి ద్వారా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, భవన నిర్మాణ సంఘ అధ్యక్ష కార్యదర్శులు పరమేశ్వర్, హరినాథ్, సిఐటియు వెంకన్న, టియుసిఐ కార్యదర్శి ప్రవీణ్, ఐఎఫ్‌టియు యాదన్న, స్ఫూర్తి భవన నిర్మాణ సంఘానికి చెందిన కుమార్, తదితరులు మాట్లాడారు. ఎఐటియుసి నాయకులు, టియుసిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల్లో సెరినిటీ విద్యార్థులు



ప్రజాపక్షం/నాగారం: చెకుముకి సైన్స్ సంబరాలు 2025లో మా విద్యార్థులు ఎంపిక కావడం పట్ల సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అభినందనీయమని అన్నా రు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సంబరాలు–2025 కి జిల్లా స్థాయిలో సెరినిటీ పాఠశాల పదవ తరగతికి చెందిన భాగశ్రీ, 9వ తరగతికి చెందిన కృష్ణచైతన్య, ఎనిమిదవ తరగతికి చెందిన త్రిలోచన ఎంపికైన సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు ఆట పాటల పోటీలు

ప్రజాపక్షం/మల్కాజిగిరి: ఈ నెల అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి డివిజన్‌లో దివ్యాంగులకు బుధవారం ఆట పాటల పోటీలు నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వినయ్‌కుమార్ తెలిపారు. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ డిజేబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని మల్కాజిగిరి జిహెచ్‌ఎంసి డిప్యూటి కమిషనర్ జాకియా సుల్తానాను కోరారు. దీంతోపాటు దివ్యాంగుల సేవా కార్యక్రమంలో పాల్గొనే వారిని గుర్తించి ప్రభుత్వం పక్షాన సన్మానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆర్.శంకర్‌నాయక్, అహ్మద్, పెంటమ్మ, మాస్తాన , తదితరులు పాల్గొన్నారు.



## అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేట కు చెందిన ప్రణవీ ఇన్ఫ్రా దేవలపర్స్ ఎండి ఎం నాగ మురళి కృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, ఆలయ శిఖర నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశాడు. ముఖ్య అతిథిగా నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట నగరాలలో అష్టలక్ష్మి సమేత ఆలయాలు అరుదుగా ఉన్నాయన్నారు. మధురానగర్ కాలనీలో అష్ట లక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయం అన్నారు. దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దాతలు ముందుకు వచ్చి వస్తురూపేణీ, ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ గర్భగుడి నిర్మాణం, ఆలయ శిఖర నిర్మాణానికి ముందుకు వచ్చి 3 లక్షల రూపాయలు విరాళంగా అందజేసిన ఎం.నాగమురళి కృష్ణను అభినందించారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాడు. ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానాని, ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణు వర్ధన్ రావు, పి.రాంబాబు, సిహెచ్.లింగయ్య, చలసాని హేమంత్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### నందివాగు ప్రాజెక్ట్‌లో ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన స్పీకర్ ప్రసాద్‌కుమార్



ప్రజాపక్షం/మోమిన్‌పేట్ : వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్‌పేట్ మండల పరిధిలోని నందివాగు ప్రాజెక్ట్‌లో రాష్ట ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న చేప పిల్లలను విడుదల చేసిన తెలంగాణ రాష్ట శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకార సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసి, రాష్ట ఆర్థిక వ్యవస్థలో మత్స్యశాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. మత్స్యకార వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులను గౌరవించాలి అని అన్నారు. కోట్‌పల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిందని అన్నారు. అవసరమైన చోట మత్స్య కార భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తాను, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసుకోవాలి అన్నారు.



**మూడు కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం:** మోమిన్‌పేట్ మండల పరిధిలోని దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాల్లో జరిగిన మూడుకోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా స్పీకర్ హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైతు వేదికలో 48 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అంద జేశారు. దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాలలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మోమిన్‌పేట్ మండలానికి ఆర్‌ఎంబి రోడ్లుకు 545 కోట్లతో కొత్తగా 162 కోట్లతో పంచాయతీ రాజ్ రోడ్డు వేయిస్తున్నాను అని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్థక అధికారి మండల ప్రత్యేక అధికారి సదానందం, బిసి సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఒ సృజన, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, నందివాగు చైర్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు దూరంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

* గ్రామాలన్నీ మున్సిపాలిటీల్లో విలీనం అవటమే కారణం
* తొలి, చివరి స్థానిక సంస్థ ఎన్నికలుగా జిల్లా రికార్డు





ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి: తెలంగాణా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మేడ్చల్ మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల్లోనూ నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేసింది. అయితే ఈ జిల్లాలోని అన్ని గ్రామాలన్నీ సమీపంలోని మున్సిపాలిటీలలో విలీనం అయిన కారణంగా ఈ జిల్లా మాత్రం ఎన్నికలకు దూరమైంది. ఫలితంగా రాష్ట్రమంతటా స్థానిక సంస్థ ఎన్నికల సందడి ప్రారంభమైనప్పటికీ రాజధాని శివారులోని ఉన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాత్రం ఎలాంటి హడావిడి జోలికి పోకుండా మూగబోయింది.

**తొలి, చివరి స్థానిక సంస్థ ఎన్నికలుగా జిల్లా రికార్డు**

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైన అనంతరం కొత్త రాష్ట్రంగా అవతరించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో తొలిసారిగా 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలో కొత్త జిల్లాల్లో రెండవసారి జరుగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లా లేక పోవటంతో ఈ జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలు మొదటి, చివరి అవటంతో చరిత్రలో రికార్డుగా చరిత్రలో నిలిచిపోనుంది. 2021 లో తొలిసారిగా జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో సైతం కేవలం ఒక నలుగురు జడ్‌పిటిసి సభ్యుల లో ఒకరు జడ్‌పి చైర్మన్‌గా, మరొకరు వైస్ చైర్మన్‌గా ఉండటంతో జిల్లా పరిషత్ సమావేశాల్లో ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికార్లతో కలిపి దాదాపు 50 మందితో రాష్ట్రంలోనే అతి తక్కువ సంఖ్యతో కొనసాగింది.

## మహిళల ఎదుగుదలకు ప్రభుత్వం కృషి

### పట్నం మహేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వాములను చేయటం ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట మండలం ఆలియాబాద్‌లోని శుభం కన్వెన్షన్ హాలులో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ.2 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు విద్యావంతులై ఆర్థికంగా బలపడితే తమ పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లగలుగుతారన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేయ టం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, దీని కోసం ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలు గతం మాదిరి వంట ఇంటికే పరిమితం కాకుం డా రాజకీయ రంగంతో పాటు అన్నింటిలోనూ రాణించేందుకు ముందుకు రావాలని సూచించారు. మహిళలు నిరంతరం సైనికుల్లా కష్ట పడుతూనే ఉంటరన్నారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రపంచంలో పాలనా రంగంలోనే కాకుండా పలు కార్పొరేట్ సంస్థ నిర్వాహకులుగా మహిళలే కొనసాగుతున్న విషయాన్ని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆర్టీఐ కమిషన్ సభ్యులు జైపాల్‌రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజేయ లక్ష్మి, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, డిఆర్డీఓ సాంబశివరావు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దులను నిర్ణయించండి.. హైడ్రా కమిషనర్‌కు వినతి..




ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం జోన్‌లోని పరికి చెరువు, జగద్గిరిగుట్టలో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించి, చుట్టూ ఫెన్సింగ్ వేయాలని సోమవారం పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పరికి చెరువు పరిరక్షణ కమిటీ నాయకులు ఉమా మహేష్, సాయి పంతుల, పవన్, వంశీలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని ప్రజావాణిలో కలిసి గతంలో పరికి చెరువు, ఆలయ భూములకు సంబంధించి అన్యాక్రాంతం కాకుండా హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారని దానివల్ల భూకబ్జాలు తగ్గిపోయినప్పటికీ, సరిహద్దులు నిర్ణయించకపోతే ఏదో ఒక రోజు వాటిని కూడా కబ్జాదారులు అమ్మేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అలా జరగకుండా ముందస్తుగానే సరిహద్దుల్లను నిర్ణయించి ఫెన్సింగ్ వేయాల్సిందిగా కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించి స్థానిక అధికారులకు ఫెన్సింగ్ వేయడానికి చర్యలు చేపట్టాలని అక్కడే ఆదేశాలు జారీ చేశారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం

ప్రజాపక్షం/వికారాబాద్ : 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి భవిష్యత్తు తరాలకు అంబేద్కర్ చేసిన కృషిని తెలియజేల్సిన అవసరం ఉందని మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు విద్యాధికారికి అంబేద్కర్ దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 949 నంవబర్ 26 భారత రాజ్యాంగ పరిషత్తులో అంబేద్కర్ 76 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా భారతరాజ్యాంగం రూపొందించడానికి చారిత్రాత్మక రోజున మనం స్మరించుకోవాలని అన్నారు. 1949 నంవబర్ 26న అబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగ ఆమోదించిన ఈ రాజ్యాంగం న్యాయం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సామానత్వం సోదరభావం వంటి ప్రాథమిక విలువలకు పునాది వేస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో దళిత సంఘనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు బాధ్యతాయుతంగా మెలగాలి

ప్రజాపక్షం/తాండూరు:ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య సూచించారు. పోలీసు స్టేషన్ల తనిఖీలో భాగంగా మంగళవారం తాండూరు సబ్ డవిజన్ పరిధిలోని పెద్దేముల్ పోలీసు స్టేషన్ డిఎస్పీ నర్సింగ్ యాదయ్య, రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డితో పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పనితీరును, నేరనియంత్రణ చర్యలు, ప్రజా భద్రత కార్యక్రమాలు, పెండింగ్ కేసుల వివరాలను ఎస్ఐ శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై డిఎస్పీ సమీక్షించారు. అంతకు ముందు పోలీసుల నుండి తాండూ రు డిఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాత్రివేళలో పోలీసు పహారా గస్తీని మమ్మురం చేయాలని అన్నారు. మహిళా భద్రత, యువతలో నేరాల నియంత్రణ, సైబర్ క్రైమ్‌పై నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను స్వయంగా డిఎస్పీ పోలీసులకు వివరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు మెరుగైవ సేవలు అందించేందుకు పోలీసు సిబ్బంది ప్రజల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరించాలని డిఎస్పీ సూచించారు. ఈ సందర్శనలో రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పెద్దేముల్ ఎస్ఐ శంకర్, పోలీలు సిబ్బంది పాల్గోన్నారు.



## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రజాపక్షం/ఉప్పల్: ఉప్పల్ పారిశ్రామికవాడలో ఉన్న యన్‌ఆర్‌బి బెరింగ్స్ కంపెనీ కార్మికులు నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలంటూ ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నేడు హైదరాబాద్ ఇందిరా పార్కులో జరగనున్న దేశవ్యాప్త ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వారు ప్లాంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్మిక చట్టాలు నియామకాలు, తొలగింపులు, పని గంటలు వంటి అంశాలలో కార్మికులకు నష్టం కలిగించేలా ఉన్నాయని కార్మికులు ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యన్‌ఆర్‌బి బెరింగ్స్ ఆఫీస్ బేరర్లు ఎన్.జంగారెడ్డి, కె.మధుసూదన్, జి.బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు



ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కొర్రెముల గ్రామంలోని సర్వే నెంబర్ 867 ఫ్లాట్ నెంబర్లు 65,66లో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన హైడ్రా సిబ్బంది మంగళవారం నిర్మిణాలను కూల్చివేశారు. వైన్స్ ఏర్పాటు చేస్తే కాలనీవాసులకు ఇబ్బందికరంగా ఉంటుందని ఫిర్యాదులో పేర్కొనడంతో నిర్మిణాలు నేలమట్టమయ్యాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తన స్థలములో నిర్మించిన రేకుల రూములను హైడ్రా అధికారులు కూల్చివేశారని బాధితుడు ముగ్దం ఈశ్వర్ ఆరోపించారు. రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన రెండు ప్లాట్లకు ఎల్‌ఆర్ఎస్ ప్రోసీడింగ్ కాపీలు ఉన్నాయని వీటికి ఇంటి నెంబర్ తీసుకొని సకాలంలో ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నామని తెలిపారు. తాను కొనుగోలు చేసిన భూమికి మధ్యవర్తిగా ఉన్న వ్యక్తే ఫిర్యాదు చేయడం బాధకరమని అన్నారు.



## అగ్నిమాపక ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు : అగ్నిమాపక అధికారి

ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : అగ్నిమాపక ప్రమాదాలపై స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సును చర్లపల్లి అగ్నిమాపక అధికారులు కె. చంద్రశేఖర్, సునీల్ కేతిరెడ్డి, లీడింగ్ ఫైర్ ఫైటర్ సిహెచ్ శ్రీశైలం, టెక్నికల్ వి శ్రీనివాస్, మురుగేష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో కంబస్టబుల్, ఆయిల్, గ్యాస్, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా మనం ప్రమాదాల నుండి రక్షించుకోవాలనే అవగాహన విదార్థులకు కలిగించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : ఎస్‌పి స్నేహమెహ్రా

ప్రజాపక్షం/వికారాబాద్ : పెడింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి,అలాగే విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి స్నేహమెహ్రా సూచించారు. వికారాబాద్ జిల్లా పోలీస కార్యాలయంలోని వివిధ విభాగాలను జిల్లా ఎస్‌పి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్,డిసీఆర్బీ, స్పెషల్ బ్యాంచ్ ,సైబర్ క్రైమ్,తదితర విభాగాలను క్షుణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న,రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖీగా మాట్లాడి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం ఆవరణను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయ చేసుకుంటూ పనిచేయాలని ఎస్‌పి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## నాయకులతో డిసిసి అధ్యక్షుల భేటీ

ప్రజాపక్షం/తాండూరు:వికారాబాద్ జిల్లా డిసిసి నూతన అధ్యక్షులుగా నియమితులైన ధారాసింగ్ జాదవ్ వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రమైన వికారాబాద్ పట్టణంలోని సీనియర్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సిహెచ్. మంజుల రమేష్, సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, పిలారం మహిపాల్‌రెడ్డి, కిషన్ నాయక్ , గొట్టిముక్కల శ్రీనివాస్,అనంత్‌రెడ్డిలను డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.


ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులను వారు ఘనంగా సత్కరించడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఆయన వెంట తాండూరు ఎ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లొంక నర్సింహులు, తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి మాజీ సర్పంచ్ పద్మానరేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి లలితమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. మృతురాలు నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు మాజీ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్ళగా స్పంధించిన పద్మా నరేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్థికసాయం అందజేసిన పద్మా నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విమర్శించారు. మంగళవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి పాల్గొని డివిజన్ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ డివిజన్ శానిటేషన్ విభాగం విధులు నిర్వహణల్లో అధికారులు విఫలమైయ్యారన్నారు. శివారు కాలనీలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలేదన్నారు. డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్, సిసి రోడ్లు, వీధి లైట్లు, నూతన స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు వస్తే పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నిధులు కేటాయించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కౌన్సిల్‌లో కోరారు.

## వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** వాసవీ క్లబ్ హైదరాబాద్ సేవలు అభినందనీయం అని రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం దిల్‌షుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నవర క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో వాసవీ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తతో కలిసి కె.లక్ష్మణ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. వాసవీ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు దేవత శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ దేవరం లింగారెడ్డి, కోశాధికారి వక్కలంక శ్రీనివాస్‌రావు, భాషాపాక సంతోష్, ప్రొద్దుటూరు కుమారస్వామి, వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కెవి.లక్ష్మీనారాయణ, కోశాధికారి చింతల శ్రీరామ్, రాంబాబు, కూన వెంకట గోపాల కృష్ణ, పబ్బతి రవి, ప్రసన్న, ప్రొద్దుటూరి వేణుగోపాల్, లింగాల హరిగౌడ్, రాంరెడ్డి, దాసరి జయప్రకాష్, సుబ్బారెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరల పంపిణీ : కందూరు



**ప్రజాపక్షం/కొందుర్గు:** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కందూరి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇస్తున్న ఇందిరమ్మ చీరలు చీరలు ఎన్నికల తాయిలమే తప్ప మరోకటి కాదనే విషయం స్పష్టంగా అర్థమవుతుందన్నారు. సమావేశంలో మంగన్నగారి బలవంత్‌రెడ్డి, బోయ శంకర్, శ్రీశైలం, సున్నాల అంజయ్య, బోయ అశోక్, మంగలి యాదయ్య, బోయ శేఖర్, యాదగిరిలు పాల్గొన్నారు.

## శాంతియుతంగా దర్గా ఉత్సవాలు



**ప్రజాపక్షం/కొత్తూరు:** కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామ పంచాయతీలో ఉన్న జెపి దర్గాలో మంగళవారం కొత్తూరు సిఐ నర్సయ్య ఆధ్వర్యంలో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. శాంతి సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ జహాంగీర్ ఫీర్ దర్గాను అభివృద్ధి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. శాంతి సమావేశంలో ఎసిపి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ జెపి దర్గా ఉర్సు ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు భక్తులు, గ్రామస్తులు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ గోపాల కృష్ణ, ఆగీరు రవికుమార్ గుప్తా, రాజేష్ నాయక్, రవికుమార్ ముదిరాజ్, మహ్మద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ చీరలు : తాండ్ర



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్/కేశంపేట:** మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేశంపేట, ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయానికి విరాళం

**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** సంకేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మల్లన్న స్వామి దేవాలయానికి లక్ష వెయ్యి రూపాయలను శంకరపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీడి వెంకటేశం మంగళవారం విరాళంగా అందజేశారు. నగదు సహాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ఎంకేపల్లి లక్ష్మణ్, కురుమ సంఘం గ్రామ అధ్యక్షులు పత్తి నరసింహ అందజేశారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మణ్, పత్తి నరసింహ తెలిపారు.

## శివారు ప్రాంతాల విలీనం ప్రజలకు పెనుభారం : మంచిరెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి :** ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న నగర శివారు ప్రాంత మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేయడం పేద , మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారుతుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో జిహెచ్‌ఎంసి లో శివారు ప్రాంతాల విలీనంపై జరిగిన నిర్ణయంపై ఆయన మాట్లాడుతూ , ప్రజల స్థితిగతులపై ఏమాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. శివారు ప్రాంతాల విలీనంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, లేదంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.


# సువిశాలంగా జిహెచ్‌ఎంసి

**ఒఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపల్ కార్పొరేషన్‌లు విలీనం**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ ఇక సువిశాల నగరంగా విస్తరించనుంది. నగర శివారులోని ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల విలీనంతో అతి పెద్ద నగరంగా అవతరించనుంది. రాష్ట్ర మంత్రివర్గం భేటీలో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మహానగర పాలక సంస్థ( జిహెచ్‌ఎంసి) పాలకమండలి సమావేశం కొనసాగుతుండగానే దీనిపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం సిఫార్సు చేసింది. ప్రభుత్వం నుండి అందిన ప్రతిపాదనకు జిహెచ్‌ఎంసి సర్వసభ్య సమావేశం ఆమోదించింది. మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన పాలక మండలి సర్వసభ్య సమావేశంలో మేయర్ ప్రభుత్వ ప్రతిపాదనను సభలో ప్రవేశపెట్టారు. అయితే ఎంఐఎం ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ విలీన ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఎంఐఎం కార్పొరేటర్లు జుల్ఫికర్ అలీకి మద్దతుగా నిలిచారు. మేయర్ విజయలక్ష్మి స్పందిస్తూ ఇప్పటికే నగరంలోని ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ఈ విలీన ప్రతిపాదనపై చర్చించారని, ఎంఐఎం ఎమ్మెల్యేలు కూడా మద్దతు తెలిపారని జుల్ఫికర్‌కు తెలిపారు. అయినా ఆయన మాత్రం తమకు పార్టీ నుంచి ఎలాంటి సందేశం రాలేదని, ఈ విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. బిజెపి కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కూడా ఈ విలీన ప్రతిపాదనను వ్యతిరేకించారు. 10 నిమిషాల పాటు మేయర్ టీ బ్రేక్ ఇచ్చారు. అనంతరం సభ ప్రారంభమైన అనంతరం కూడా ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ విలీన ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. జిహెచ్‌ఎంసిలో 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లను విలీన ప్రతిపాదనను ఆమోదిస్తున్నట్లు మేయర్ విజయలక్ష్మి సభలో ప్రకటించారు.

### విలీనం చేయనున్న మున్సిపాలిటీలు..

పెద్దఅంబర్‌పేట, జల్‌పల్లి, తుర్కయంజాల్, శంషాబాద్, నార్సింగి, మణికొండ, మేడ్చల్, ఆదిభట్ల, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, బోడుప్పల్, ఫిర్జాదిగూడ, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, అమీన్‌పూర్, తెల్లాపూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, నిజాంపేట, జవహర్‌నగర్, జిహెచ్‌ఎంసి చట్టం1955 ప్రకారం, ఈ విలీన ప్రతిపాదనపై కార్పొరేషన్ అధ్యయనం చేసి, తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రతిపాదన ఆధారంగా పాలకమండలి ఆమోద ముద్ర వేసింది.



### విలీనం ఎందుకు.. ?

- శివారు ప్రాంతాల్లో అభివృద్ధి వ్యత్యాసాలు, వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ ఒత్తిడి, ఏకరీతిగల ప్రణాళిక అవసరం, మెరుగైన పౌరసేవలు, సమన్వయత మెట్రోపాలిటన్ అభివృద్ధి అవసరాలను ప్రభుత్వం ప్రస్తావించింది. సమగ్ర నగర పరిపాలన కోసం విలీనం అవసరమని ప్రతిపాదనల్లో పేర్కొంది.
- వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ ఒత్తిడిని సమన్వయం చేయడం.
- మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఒకే విధమైన ప్రణాళికను అమలు చేయడం.
- పౌరులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించడం.
- సమన్వయ మెట్రోపాలిటన్ అభివృద్ధి: సమగ్రమైన మెట్రోపాలిటన్ అభివృద్ధిని సాధించడం.
- ఈ అంశాలను ప్రభుత్వం ప్రధానంగా ప్రస్తావిస్తూ విలీనం అవసరమని తన అభిప్రాయాన్ని జిహెచ్‌ఎంసికి తెలియజేసింది.

### తదుపరి ప్రక్రియ..

జిహెచ్‌ఎంసి కౌన్సిల్ ఈ ప్రతిపాదనపై పరిశీలన చేసి, అవసరమైన అధ్యయనం నిర్వహించి, తన అభిప్రాయాలను తెలియజేయాలని ప్రభుత్వం కోరింది. జిహెచ్‌ఎంసి చట్టం1955 ప్రకారం ఈ ప్రక్రియ జరుగుతుంది. జిహెచ్‌ఎంసి పాలకమండలి ఈ విలీన ప్రతిపాదనకు ఆమోదం తెలపడంతో, తదుపరి అధ్యయనం, ప్రభుత్వానికి అభిప్రాయం తెలియజేసే ప్రక్రియ మొదలుకానుంది.

## దేసింగరాజును సన్మానించిన నారాయణ



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** ఎఐటియుసి అనుబంధ రైల్వే యూనియన్ నాయకులు సిఆర్ ఫౌండేషన్ శ్రేయోభిలాషి సి.దేసింగరాజు 98వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ, ఎఐటియుసి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పిజె.చంద్రశేఖర్‌రావు, సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవరావులు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెక్ కట్ చేశారు. కార్యక్రమంలో సి.దేసింగరాజు కుమారులు విశ్వం, విజయకుమార్, కోడళ్ళు ఝాన్సీ, శ్రీదేవి, కుమార్తెలు విమలాదేవి, లక్ష్మీ దేవి, అల్లుడు బంగారు రాజు పాల్గొన్నారు.

## బిసి సమాజానికి తీరని ద్రోహం : జాజుల




**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదరబాదరగా తెచ్చిన పంచాయతీ రిజర్వేషన్లు తప్పుల తడక అని, దీంతో బిసి సమాజానికి తీరని ద్రోహం చేసిందని బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. సుమారుగా బిసిలకు రావాల్సిన 600 స్థానాలు జనరల్ క్యాటగిరీకి కేటాయించారని మండిపడ్డారు. ప్రాథమిక సమాచారం 30 మండలాల్లో ఒక సర్పంచ్ సీటు బిసిలకు కేటాయించలేదని తెలిపారు. దీన్నిబట్టి జిఒ 46ను కూడా సక్రమంగా అమలు చేయకుండా అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం వ్యవహరించిందని దుయ్యబట్టారు. బిసిలను నమ్మించి మోసం చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఈ నెల 30న రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా, డిసెంబర్ 8, 9 తేదీల్లో ఢిల్లీలో ధర్నా చేస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కుల సంఘాల జెఎసి కన్వీనర్ కుందారపు గణేశాచారి అధ్యక్షతన జరిగిన బిసి జెఎసి మీడియా సమావేశానికి జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. తమకు రావాల్సిన స్థానాల్లో జనరల్‌కు కేటాయించారని, అలాంటి స్థానాల్లో బిసి అభ్యర్థులను నిలబెడుతామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయాలని, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సమావేశంలో బిసి జెఎసి కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, నేతలు దీటి మల్లయ్య, వేముల రామకృష్ణ, విక్రమ్‌గౌడ్, శ్యాంకుర్మ, మణిమంజిర, కౌవుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హయత్ నగర్ :** నాగోల్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌లో 74 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జైపూరి కాలనీ పార్క్‌లో వాకింగ్ ట్రాక్, ఫన్సింగ్, పెయింటింగ్, ఆర్చి శంకుస్థాపన, జైపూరి కాలనీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, చాణక్యపురి కాలనీలోని పెద్ద పార్క్‌లో ఫన్సింగ్, పేయింటింగ్ పనులకు శంకుస్థాపన, చాణక్యపురి కాలనీలో చిల్డ్రన్ పార్క్ లో వాకింగ్ ట్రాక్, పేయిటింగ్, ఫన్సింగ్ పనులకు శంకుస్థాపన, సౌత్ ఎండ్ పార్క్ చిల్డ్రన్ పార్క్‌లో ఫన్సింగ్, పెయింటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా గుర్తించి వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్, నాయకులు ఆనంతుల రాజారెడ్డి, తూర్పాటి చిరంజీవి, సతీష్ యాదవ్, పల్లె సీతారాములు గౌడ్, శిల్పరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సిఎంఆర్‌ఎఫ్ భరోసా

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



**ప్రజాపక్షం/మియాపూర్:** ఆపదలో ఉన్న వారికి సి ఎంఆర్‌ఎఫ్ భరోసాగా నిలుస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. మంగళవారం హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీకి చెందిన సంపత్ కుమార్‌కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2,50,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఒసి మంజూరి పత్రాన్ని ఎమ్మెల్యే ఆర్కపుడి గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద, నిరుపేద ప్రజలకు గొప్ప వరమని, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేయించుకోలేని వారికి ఈ నిధి ఆపన్న హస్తంలా నిలుస్తుందన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని గాంధీ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళలను అన్నివిధాల ఆదుకుంటున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే యాదయ్య



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి మహిళలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, గ్రామ సెక్రెటరీ శేఖర్, నాయకులు నయీమ్, రాఘవేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, సల్మాన్, మహిళ సంఘాల నాయకురాలు సుల్తానా బేగం, పుష్పమ్మ, మాధవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.48కోట్ల వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ


షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మహిళలను ఆర్థికాభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డివిజన్‌లోని 3215 మహిళా సంఘాలకు రూ.3.48కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి సహాయ సంఘాలను అన్ని రంగా ల్లో అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. మహిళా సంఘాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయాల నిధులు వడ్డీ లేకుం డా అందిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సాధికర కోసం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వం పెంచడమే లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఆర్‌డిఓ సరిత, కమీషనర్ సునీత, తహసీల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్ ఖాన్, ఎంపిడిఒ బన్సీలాల్, ఎపిఎం భగవాన్‌తో పాటు నేతలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు

ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి




**ప్రజాపక్షం/రంగారెడ్డి:** వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో గల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్‌లో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, వారి ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. మహిళలు వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాక్షించారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 3508 స్వయం సహాయ సంఘాల సభ్యులకు 4 కోట్ల 43 వేల 782 రూపాయల వడ్డీ రుణాల చెక్కులను ఎంపి, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కె.గురునాథ్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్‌డిఒ అనంత్ రెడ్డి, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి మాజీ సర్పంచ్ పద్మానరేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి లలితమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. మృతురాలు నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు మాజీ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్ళగా స్పంధించిన పద్మా నరేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్థికసాయం అందజేసిన పద్మా నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బివిన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి విమర్శించారు. మంగళవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి పాల్గొని డివిజన్ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ డివిజన్ శానిటేషన్ విభాగం విధులు నిర్వహణల్లో అధికారులు విఫలమైయ్యారన్నారు. శివారు కాలనీలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలేదన్నారు. డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్, సిసి రోడ్లు, వీధి లైట్లు, నూతన స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు వస్తే పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నిధులు కేటాయించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కౌన్సిల్‌లో కోరారు.

## వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

### రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** వాసవీ క్లబ్ హైదరాబాద్ సేవలు అభినందనీయం అని రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం దిల్‌షుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నవర క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో వాసవీ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తతో కలిసి కె.లక్ష్మణ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. వాసవీ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు దేవత శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ దేవరం లింగారెడ్డి, కోశాధికారి వక్కలంక శ్రీనివాస్‌రావు, భాషాపాక సంతోష్, ప్రొద్దుటూరు కుమారస్వామి, వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కెవి.లక్ష్మీనారాయణ, కోశాధికారి చింతల శ్రీరామ్, రాంబాబు, కూన వెంకట గోపాల కృష్ణ, పబ్బతి రవి, ప్రసన్న, ప్రొద్దుటూరి వేణుగోపాల్, లింగాల హరిగౌడ్, రాంరెడ్డి, దాసరి జయప్రకాష్, సుబ్బారెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరల పంపిణీ : కందూరు



**ప్రజాపక్షం/కొందుర్గు:** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కందూరి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇస్తున్న ఇందిరమ్మ చీరలు చీరలు ఎన్నికల తాయిలమే తప్ప మరోకటి కాదనే విషయం స్పష్టంగా అర్థమవుతుందన్నారు. సమావేశంలో మంగన్నగారి బలవంత్‌రెడ్డి, బోయ శంకర్, శ్రీశైలం, సున్నాల అంజయ్య, బోయ అశోక్, మంగలి యాదయ్య, బోయ శేఖర్, యాదగిరిలు పాల్గొన్నారు.

## శాంతియుతంగా దర్గా ఉత్సవాలు



**ప్రజాపక్షం/కొత్తూరు:** కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామ పంచాయతీలో ఉన్న జెపి దర్గాలో మంగళవారం కొత్తూరు సిఐ నర్సయ్య ఆధ్వర్యంలో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. శాంతి సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ జహంగీర్ ఫీర్ దర్గాను అభివృద్ధి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. శాంతి సమావేశంలో ఎసిపి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ జెపి దర్గా ఉర్సు ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు భక్తులు, గ్రామస్తులు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ గోపాల కృష్ణ, ఆగీరు రవికుమార్ గుప్తా, రాజేష్ నాయక్, రవికుమార్ ముదిరాజ్, మహ్మద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ చీరలు : తాండ్ర



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్/కేశంపేట:** మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేశంపేట, ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయానికి విరాళం

**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** సంకేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మల్లన్న స్వామి దేవాలయానికి లక్ష వెయ్యి రూపాయలను శంకరపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీడి వెంకటేశం మంగళవారం విరాళంగా అందజేశారు. నగదు సహాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ఎంకేపల్లి లక్ష్మణ్, కురుమ సంఘం గ్రామ అధ్యక్షులు పత్తి నరసింహ అందజేశారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మణ్, పత్తి నరసింహ తెలిపారు.

## శివారు ప్రాంతాల విలీనం ప్రజలకు పెనుభారం : మంచిరెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి :** ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న నగర శివారు ప్రాంత మున్సిపాలిటీలను గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేయడం పేద , మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారుతుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో జిహెచ్‌ఎంసి లో శివారు ప్రాంతాల విలీనంపై జరిగిన నిర్ణయంపై ఆయన మాట్లాడుతూ , ప్రజల స్థితిగతులపై ఏమాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. శివారు ప్రాంతాల విలీనంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, లేదంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సువిశాలంగా జిహెచ్‌ఎంసి

### ఒఆర్‌ఆర్ పరిధిలోని 27 మున్సిపల్ కార్పొరేషన్‌లు విలీనం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ ఇక సువిశాల నగరంగా విస్తరించనుంది. నగర శివారులోని ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల విలీనంతో అతి పెద్ద నగరంగా అవతరించనుంది. రాష్ట్ర మంత్రివర్గం భేటీలో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మహానగర పాలక సంస్థ( జిహెచ్‌ఎంసి) పాలకమండలి సమావేశం కొనసాగుతుండగానే దీనిపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం సిఫార్సు చేసింది. ప్రభుత్వం నుండి అందిన ప్రతిపాదనకు జిహెచ్‌ఎంసి సర్వసభ్య సమావేశం ఆమోదించింది. మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన పాలక మండలి సర్వసభ్య సమావేశంలో మేయర్ ప్రభుత్వ ప్రతిపాదనను సభలో ప్రవేశపెట్టారు. అయితే ఎంఐఎం ఎమ్మెల్యే జూల్ఫికర్ అలీ విలీన ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఎంఐఎం కార్పొరేటర్లు జూల్ఫికర్ అలీకి మద్దతుగా నిలిచారు. మేయర్ విజయలక్ష్మి స్పందిస్తూ ఇప్పటికే నగరంలోని ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ఈ విలీన ప్రతిపాదనపై చర్చించారని, ఎంఐఎం ఎమ్మెల్యేలు కూడా మద్దతు తెలిపారని జూల్ఫికర్‌కు తెలిపారు. అయినా ఆయన మాత్రం తమకు పార్టీ నుంచి ఎలాంటి సందేశం రాలేదని, ఈ విలీన ప్రతిపాదనను ఉపసంహకరించుకోవాలని కోరారు. బిజెపి కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కూడా ఈ విలీన ప్రతిపాదనను వ్యతిరేకించారు. 10 నిమిషాల పాటు మేయర్ టీ బ్రేక్ ఇచ్చారు. అనంతరం సభ ప్రారంభమైన అనంతరం కూడా ఎమ్మెల్యే జూల్ఫికర్ అలీ విలీన ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు. జిహెచ్‌ఎంసిలో 27 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లను విలీన ప్రతిపాదనను ఆమోదిస్తున్నట్లు మేయర్ విజయలక్ష్మి సభలో ప్రకటించారు.

### విలీనం చేయనున్న మున్సిపాలిటీలు..

పెద్దఅంబర్‌పేట, జల్‌పల్లి, తుర్కయంజాల్, శంషాబాద్, నార్సింగి, మణికొండ, మేడ్చల్, ఆదిభట్ల, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, బోడుప్పల్, ఫిర్జాదిగూడ, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, అమీన్‌పూర్, తెల్లాపూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, నిజాంపేట, జవహర్‌నగర్, జిహెచ్‌ఎంసి చట్టం1955 ప్రకారం, ఈ విలీన ప్రతిపాదనపై కార్పొరేషన్ అధ్యయనం చేసి, తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రతిపాదన ఆధారంగా పాలకమండలి ఆమోద ముద్ర వేసింది.



### విలీనం ఎందుకు.. ?

- శివారు ప్రాంతాల్లో అభివృద్ధి వ్యత్యాసాలు, వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ ఒత్తిడి, ఏకరీతిగల ప్రణాళిక అవసరం, మెరుగైన పౌరసేవలు, సమన్వయత మెట్రోపాలిటన్ అభివృద్ధి అవసరాలను ప్రభుత్వం ప్రస్తావించింది. సమగ్ర నగర పరిపాలన కోసం విలీనం అవసరమని ప్రతిపాదనల్లో పేర్కొంది.
- వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ ఒత్తిడిని సమన్వయం చేయడం.
- మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఒకే విధమైన ప్రణాళికను అమలు చేయడం.
- పౌరులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించడం.
- సమన్వయ మెట్రోపాలిటన్ అభివృద్ధి: సమగ్రమైన మెట్రోపాలిటన్ అభివృద్ధిని సాధించడం.
- ఈ అంశాలను ప్రభుత్వం ప్రధానంగా ప్రస్తావిస్తూ విలీనం అవసరమని తన అభిప్రాయాన్ని జిహెచ్‌ఎంసికి తెలియజేసింది.

### తదుపరి ప్రక్రియ..

జిహెచ్‌ఎంసి కౌన్సిల్ ఈ ప్రతిపాదనపై పరిశీలన చేసి, అవసరమైన అధ్యయనం నిర్వహించి, తన అభిప్రాయాలను తెలియజేయాలని ప్రభుత్వం కోరింది. జిహెచ్‌ఎంసి చట్టం1955 ప్రకారం ఈ ప్రక్రియ జరుగుతుంది. జిహెచ్‌ఎంసి పాలకమండలి ఈ విలీన ప్రతిపాదనకు ఆమోదం తెలపడంతో, తదుపరి అధ్యయనం, ప్రభుత్వానికి అభిప్రాయం తెలియజేసే ప్రక్రియ మొదలుకానుంది.

## దేసింగరాజును సన్మానించిన నారాయణ



**ప్రజాపక్షం/శేరిలింగం-పల్లి :** ఎఐటియుసి అనుబంధ రైల్వే యూనియన్ నాయకులు సిఆర్ ఫౌండేషన్ శ్రేయోభిలాషి సి.దేసింగరాజు 98వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ, ఎఐటియుసి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పిజె.చంద్రశేఖర్‌రావు, సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవరావులు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెక్ కట్ చేశారు. కార్యక్రమంలో సి.దేసింగరాజు కుమారులు విశ్వం, విజయకుమార్, కోడళ్ళు ఝూన్సీ, శ్రీదేవి, కుమార్తెలు విమలాదేవి, లక్ష్మీ దేవి, అల్లుడు బంగారు రాజు పాల్గొన్నారు.

## బిసి సమాజానికి తీరని ద్రోహం : జాజుల



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదరబాదరగా తెచ్చిన పంచాయతీ రిజర్వేషన్లు తప్పుల తడక అని, దీంతో బిసి సమాజానికి తీరని ద్రోహం చేసిందని బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. సుమారుగా బిసిలకు రావాల్సిన 600 స్థానాలు జనరల్ క్యాటగిరీకి కేటాయించారని మండిపడ్డారు. ప్రాథమిక సమాచారం 30 మండలాల్లో ఒక సర్పంచ్ సీటు బిసిలకు కేటాయించలేదని తెలిపారు. దీన్నిబట్టి జిఒ 46ను కూడా సక్రమంగా అమలు చేయకుండా అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం వ్యవహరించిందని దుయ్యబట్టారు. బిసిలను నమ్మించి మోసం చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఈ నెల 30న రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా, డిసెంబర్ 8, 9 తేదీల్లో ఢిల్లీలో ధర్నా చేస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కుల సంఘాల జెఎసి కన్వీనర్ కుందారపు గణేశాచారి అధ్యక్షతన జరిగిన బిసి జెఎసి మీడియా సమావేశానికి జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. తమకు రావాల్సిన స్థానాల్లో జనరల్‌కు కేటాయించారని, అలాంటి స్థానాల్లో బిసి అభ్యర్థులను నిలబెడుతామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయాలని, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సమావేశంలో బిసి జెఎసి కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, నేతలు దీటి మల్లయ్య, వేముల రామకృష్ణ, విక్రమ్‌గౌడ్, శ్యాంకుర్మ, మణిమంజిర, కౌవుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హయత్ నగర్ :** నాగోల్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌లో 74 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జైపూరి కాలనీ పార్క్‌లో వాకింగ్ ట్రాక్, ఫన్సింగ్, పెయింటింగ్, ఆర్చి శంకుస్థాపన, జైపూరి కాలనీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన, చాణక్యపురి కాలనీలోని పెద్ద పార్క్‌లో ఫన్సింగ్, పేయిటింగ్ పనులకు శంకుస్థాపన, చాణక్యపురి కాలనీలో చిల్డ్రన్ పార్క్ లో వాకింగ్ ట్రాక్, పేయిటింగ్, ఫన్సింగ్ పనులకు శంకుస్థాపన, సౌత్ ఎండ్ పార్క్ చిల్డ్రన్ పార్క్‌లో ఫన్సింగ్, పెయింటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా గుర్తించి వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్, నాయకులు ఆనంతుల రాజారెడ్డి, తూర్పాటి చిరంజీవి, సతీష్ యాదవ్, పల్లె సీతారాములు గౌడ్, శిల్పరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సిఎంఆర్‌ఎఫ్ భరోసా

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



**ప్రజాపక్షం/మియాపూర్:** ఆపదలో ఉన్న వారికి సి ఎంఆర్‌ఎఫ్ భరోసాగా నిలుస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. మంగళవారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీకి చెందిన సంపత్ కుమార్‌కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2,50,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఒసి మంజూరి పత్రాన్ని ఎమ్మెల్యే ఆర్కపుడి గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద, నిరుపేద ప్రజలకు గొప్ప వరమని, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేయించుకోలేని వారికి ఈ నిధి ఆపన్న హస్తంలా నిలుస్తుందన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని గాంధీ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళలను అన్నివిధాల ఆదుకుంటున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే యాదయ్య



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి మహిళలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, గ్రామ సెక్రెటరీ శేఖర్, నాయకులు నయీమ్, రాఘవేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, సల్మాన్, మహిళ సంఘాల నాయకురాలు సుల్తానా బేగం, పుష్పమ్మ, మాధవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.48కోట్ల వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మహిళలను ఆర్థికాభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డివిజన్‌లోని 3215 మహిళా సంఘాలకు రూ.3.48కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి సహాయ సంఘాలను అన్ని రంగా ల్లో అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. మహిళా సంఘాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయాల నిధులు వడ్డీ లేకుం డా అందిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సాధికార కోసం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వం పెంచడమే లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఆర్‌డిఓ సరిత, కమీషనర్ సునీత, తహసీల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, ఎంపిడిఓ బన్సీలాల్, ఎపిఎం భగవాన్‌తో పాటు నేతలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు

### ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో గల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్‌లో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, వారి ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. మహిళలు వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాక్షించారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 3508 స్వయం సహాయ సంఘాల సభ్యులకు 4 కోట్ల 43 వేల 782 రూపాయల వడ్డీ రుణాల చెక్కులను ఎంపి, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కె.గురునాథ్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్‌డిఓ అనంత్ రెడ్డి, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం REGIONAL NEWS

మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## రేపు సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** సిపిఐపార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈనెల 27వతేదిన ఉదయం 11గంటలకు నిర్వహించబడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అత్యధికస్థానాల్లో పోటీచేస్తుందని ఎక్కడ ఏపార్టీతో పొత్తులు ఇతర అంశాలన్ని ఈ సమావేశంలో చర్చించబడతాయన్నారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐరాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎం.బాల్‌నర్సింహ్మ హాజరవుతారని సభ్యులంతా సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## నాణ్యమైన విద్యను అందించాలి



**ప్రజాపక్షం/ మక్తల్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఖాజా అమీరుద్దీన్ సూచించారు. మక్తల్ పట్టణంలోని బ్రైట్ స్టార్స్ గ్రామర్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఖాజా అమీరుద్దీన్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థుల విద్య సామర్థ్యాన్ని పరీక్షించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల పునరుజ్జీవానికి కట్టుబడివున్న ప్రజాప్రభుత్వం: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్లలో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) అభివృద్ధి, మహిళా సాధికారత పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఆయన గత ప్రభుత్వం ఈ పథకాలను నిర్లక్ష్యం చేసి మహిళా సంఘాలను మరుగున పడేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటూ, వడ్డీ లేని రుణాల పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు, మహిళలకు స్వయం ప్రతిపత్తిని పెంచే విధంగా వివిధ అవకాశాలను కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జడ్చర్ల నియోజకవర్గంలోని 3455 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.3,73,67,152 వడ్డీ లేని రుణాల చెక్కులను ఇవాళ అందజేయడం జరిగినట్లు వివరించారు. మహిళల ఆర్థిక స్థిరత్వం, కుటుంబాల అభివృద్ధి, గ్రామీణ సమగ్ర పురోగతిలో స్వయం సహాయక సంఘాల పాత్ర అపారమని గుర్తు చేశారు. అనంతరం ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, నర్సింహులు, ఎయంసి చైర్ పర్సన్ తంగెళ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రత పోలీసుల బాధ్యత:ఎస్ఐ



**ప్రజాపక్షం/జడ్చర్ల :** ప్రజల భద్రతనే పోలీసుల బాధ్యతని ప్రజల మానప్రాణాలు ఆస్తులను కాపాడేందుకు తామున్నామని జడ్చర్ల ఎస్సై మల్లేష్ అన్నారు. మంగళవారం నాడు జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలోగల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా భద్రత పోలీసు బాధ్యత అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు ధూమపానం , ఇతర చెడు అలవాట్లకు పోకుండా జాగ్రత్త తీసుకుని మంచి విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు అరుంధతి, మాధవిలతో పాటు రంజిత్ కుమార్, నాగరత్నం, కృష్ణ, మక్బూల్, ఆనంద్ కుమార్, వసంత, బూడియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ సతాయింపు.. జనన,మరణ ధృవపత్రాల జారిలో జాప్యం

**ప్రజాపక్షం /మద్దూర్ :** పట్టణ కేంద్రంలోని ప్రజలకు, మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలోని ప్రజలు జనన మరణ ధ్రువీకరణ పత్రాలు మీసేవలలో అందడం లేదు. ధృవీకరణ పత్రాల కోసం మీ సేవ కేంద్రాలను ఆశ్రయిస్తుండగా అక్కడ సిడిఎంఎ సర్వర్ సమస్య నెలకొంది. కొత్త ఆధార్ కార్డులు, పట్టా భూములవిరాసత్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్,పాస్‌పోర్టు తీసుకునే వారు తదితర సేవలు బర్త్, డేత్ సర్టిఫికేట్‌ల మీద ఆధారపడి ఉన్నాయి. గత వారం పది రోజులుగా జనన ,మరణ ధ్రువపత్రాలు డౌన్ లోడ్ కాక ధరఖాస్తుదారులు తిప్పలు పడుతున్నారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ( సిడిఎంఎ) సర్వర్ మొరాయించడంతో సమస్య ఉత్పన్నమైందని, త్వరగా పరిష్కరించాలని మండల ప్రజలు కొరుతున్నారు.

## యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

ప్రభుత్వ భూమిని అక్రమించే ప్రయత్నం

**ప్రజాపక్షం/నర్వ :** మండలంలోని ఉందేకోడ్ గ్రామంలో సర్వే నెంబర్ 202లో పది ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో ఎర్రమట్టి ఉండడంతో మట్టి మాఫియా అడ్డు అదుపు లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. తవ్వకాల్లో రూ.లక్షల్లో దండుకుంటున్నారు. గత కొంతకాలంగా రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా జేసిబితో ట్రాక్టర్లు టారస్‌ల సహాయంతో దందా కొనసాగుతుంది. ఇదే అనసుగా చేసుకుని చుట్టుపక్కల రైతులు అట్టి ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఒక బిల్డర్ వెంకట్రావు మేస్త్రి అనే వ్యక్తి సోమవారం రాత్రిపూట తరలిస్తున్న సమయంలో పోలీసులకు నమ్మదగిన వ్యక్తులతో సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకోవడంతో పరారయ్యారు. గత ప్రభుత్వ హయాంలో ఆ గుట్టపై కమ్యూనిటీ పల్లె ప్రకృతి క్రింద 4 వేల మొక్కలు ఏర్పాటు చేశారు. ఆ చెట్లను తొలగించి మట్టిని తరలిస్తున్నారు. అట్టి విషయంపై తాహసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. మంగళవారం తాహసీల్దార్ మల్లారెడ్డి గుట్టను పరిశీలించి వెంటనే భూమి సర్వే చేసి మట్టిని అమ్ముకున్న వ్యక్తులపై, జేసీబీ ఓనర్ అలాగే భూమి కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# మహిళల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**ప్రజాపక్షం/పెబ్బేరు :** ఇందిరమ్మ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అన్ని అభివృద్ధి పథకాలు మహిళలకే, మహిళా సాధికారతతో ప్రతి కుటుంబం, గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని పెబ్బే రు మండలం వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంపై పెట్టడం జరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పతకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం, అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్లరేషన్ కార్డు, రేషన్‌కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. రైతులకు రైతు భరోసా, రైతు భీమా, సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలకే ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, వడ్ల కొనుగోలు కేంద్రాలు మహిళలకే అప్పగించడం, ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరున మంజూరు చేయడం, పెట్రోల్ పంపు, ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం, సోలార్ యూనిట్, మహిళా క్యాంటీన్‌లు తదితర అన్ని రంగాల్లో మహిళలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నేడు మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా వారి కుటుంబాలు, తద్వారా గ్రామాలు బాగుపడుతున్నాయని వివరించారు. వనపర్తి జిల్లాలోని మహిళా సంఘాలకు రూ.3.12 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని అందులో వనపర్తి నియోజకవర్గానికి రూ.1,24,95,000 లు మహిళల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ఎంపిక చేసినవి నాణ్యమైన చీరలు ఇందిరా మహిళా శక్తి చీరగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘంలో చేరడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని అందువల్ల ప్రస్తుతం మహిళా సంఘాల్లో లేని వాళ్లని సైతం సంఘంలో చేర్చుకోవాలని సూచించారు. పెబ్బేరు మండలంలో ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రూ.3.00 కోట్ల నిధులతో నిర్మించిన వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని ఎంఎల్ఏ జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యా లు సాధించాలని శాసనసభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిడి ఆర్డీఓ ఉమాదేవి, బిసి సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, అడిషనల్ డిఆర్‌డిఓ రాజు, ఎంపిడిఓ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీలత, పద్మమ్మ, అక్కమ్మ, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయలన్నదే ప్రభుత్వ సంకల్పం

జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** మహిళా సాధికారత సాధనలో భాగంగా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం మహిళ అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గపరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాలులో 1.70కోట్ల వడ్డిలేని రుణాల చెక్కులను కలెక్టర్ మహిళాసంఘాల సభ్యులకు పంపిణీ చేశారు. ఈమేరకు మహిళా సమాఖ్యకు కలెక్టర్ లాంఛనంగా చెక్కును పంపిణీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు వడ్డిలేని రుణాల కింద ప్రభుత్వం రూ.9.57కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2034 నాటికి కోటిమంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రణాళికబద్దంగా ఆయా కార్యక్రమాలను అమలుచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రతి మహిళా సభ్యురాలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే అర్హులైనవారు వాటిని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ లక్ష్యందిశగా ముందుకు సాగుతారని సూచించారు. మండల సమాఖ్య సమావేశాలలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలగురించి విస్తృత చర్చ జరపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను మహిళలపేరిట మంజూరు చేస్తుందని, మహిళా సంఘాల సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం రుణాలను కూడా అందజేస్తున్నామని తెలిపారు. జిల్లాలో రూ.9.57కోట్ల రుణాలు అందజేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వ తోడ్పాటును పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమలో పిడి డిఆర్‌డిఎ చిన్న ఓబులేసు, కొల్లాపూర్ ఆర్‌డిఓ భన్సీలాల్, ఇతర ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవనంలో కల్వకుర్తి, వెల్దండ మండలాలకుచెందిన మహిళా సంఘాలకు రూ.1.27లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారిని ప్రోత్సహిస్తుందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని కొనియాడారు. మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని వ్యాపారరంగాలలో రాణించాలని కొనియాడారు. ఇప్పటికే మహిళల అభివృద్ధికి అద్దెబస్సుల నిర్వహణ, పెట్రోల్‌బంకులు, సోలార్‌పవర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు.

కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాస్, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపిడిఓ వెంకటరాములు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీసర్పంచులు ఆనంద్‌కుమార్, భూపతిరెడ్డి, మార్కెట్‌డైరెక్టర్లు రమాకాంత్‌రెడ్డి, మసూద్, ఎపిఎంలు చం ద్ర య్య, శ్రీదేవి, సిసిలు, మహిళా నాయకురాలు రేష్మబేగం, మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# మహిళల గౌరవాన్ని పెంచుతున్నాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/ మహబూబ్‌నగర్ :** మహిళ అంటే కుటుంబానికి పునాది, సమాజానికి దిశనిర్దేశకురాలు అంటువంటి మహిళల జీవితాల్లో ఆత్మగౌరవం, ధైర్యం, ఆర్థిక స్థిరత్వం, భద్రతను నింపే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నియోజవకర్గంలోని 1539 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.1,84,39,513 విలువైన వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ రుణాలు మహిళల చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి యూనిట్లు, కుటుంబ ఆర్థికాభివృద్ధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేసిన పాలకులు వడ్డీలేని రుణాల పంపిణీని నిలిపివేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని వడ్డీ లేని రుణాలను పునః ప్రారంభించిందన్నారు. గత రెండు సంవత్సరాలలోనే జిల్లాలో మహిళలకు సుమారు 21 కోట్ల మేర రుణాలు అందించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిందని తెలిపారు. దీని ద్వారా మహిళలు ఉపాధి, విద్య, వైద్య, దైవ, శుభ కార్యాలకు కోసం ధైర్యంగా ప్రయాణిస్తున్నారని, రెండు సంవత్సరాలుగా జిల్లాలోనే ఉచిత ఆర్.టి.సి బస్‌లలో ప్రయాణం ద్వారా రూ.1292 కోట్ల మేర లబ్ధి చేకూరడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల గౌరవాన్ని మరింత పెంచామని, పద్దెనిమిది యేళ్ళు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలు చేత నిర్వహించే సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు సొసైటీ ఏర్పాటు జరిగిందని, వీరికి జిల్లా కలెక్టర్ తోడ్పాటు నందించాలని అన్నారు. " మీరు మాకు ఓటు మాత్రమే కాదు, మా విజయం వెనుక ఉన్న శక్తి మీరే. మిమ్మల్ని మా కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం మా బాధ్యత. మీ అభివృద్ధే మా పరిపాలన ధర్మం" అని ఎమ్మెల్యే భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం విశిష్ట విధానాలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఇప్పటి వరకు గత రెండు సంవత్సరాలలో మూడు విడతలుగా వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం పంపిణీ చేసిందని, మొదటి విడతగా 58.90 లక్షల రూ.లు, రెండవ విడతగా 9.81 కోట్ల రూ.లు, నేడు మూడవ విడతగా 10.49 కోట్ల రూ.లు జిల్లాలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిందని తెలిపారు. మహిళల గౌరవం పెంచేలా ఇందిరా మహిళ శక్తి చీరల ను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత , మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా వర్సెస్ పోలీస్ ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్



**ప్రజాపక్షం/నారాయణపేట్ జిల్లా :** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నిలో భాగంగా మంగళవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్‌లో మీడియా వర్సెస్ పోలీస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా కొనసాగింది. ఇలాంటి క్రీడా పోటీలు సామాజిక సమన్వయం, క్రీడాస్ఫూర్తి, స్నేహబంధాన్ని పెంపోందించడానికి దోహదపడతాయని ఈ క్రికెట్ మ్యాచ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ పోలీస్, మీడియా రెండు సమాజానికి సేవ చేసే ముఖ్యమైన రంగాలు అని, ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు పరస్పర అర్థం చేసుకునే స్వభావాన్ని, టీమ్ స్పిరిట్‌ను మరింత పెంచుతాయన్నారు. అయితే టాస్ గెలిచిన మీడియా జట్టు నిర్ణీత 8 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేశారు. అనంతరం 45 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పోలీసు జట్టు 6 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్‌లో మీడియా టీమ్, పోలీస్ టీమ్‌లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాయి. (ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్, హుల్ హాక్, డిపిఆర్‌ఓయండి రషీద్, సిఐ శివ శంకర్, డిపిఆర్‌ఓ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వనపర్తి డిఎస్ఒ

బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారి ఆగడాలు శృతిమించుతున్నాయని బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్ పై గతంలో అనేక అవినితి ఆరోపణలు వచ్చినప్పటికి రకరకాల కారణాలతో డిఎస్ఓపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలోని అనేకమంది అవినీతి అధికారులపై బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకున్న కలెక్టర్ డిఎస్ఒపై మాత్రం ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో తెలియడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. వరి ధాన్యానికి సంబంధించి గతంలో కూడా అనేక నిజాలు వెలుగు చూశాయని, దాన్యం అట్టడుగులో ఉండడం, బకాయిలు అధికంగా ఉండడం వంటి కారణాలతో సివిల్ సప్లయ్ శాఖ జిల్లాలో పూర్తిగా భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొందన్నారు. 2022–23 రబీకి సంబంధించి రూ.436 కోట్ల విలువగల యాక్షన్ ప్యాడి జిల్లాలో ఉందని, అనేక మంది డిడిలు కట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికి కేబినెట్ సబ్ కమిటీ ధర నిర్ణయించకపోవడంతో డిడిలు కట్టడం లేదన్నారు. అదేవిధంగా పావని రైస్ మిల్ యజమానితో దాదాపు రూ.కోటి 24 లక్షల విలువగల యాక్షన్ ప్యాడి ఉందనే నెపంతో అతనిపై కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆ వ్యక్తి 62 లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి చెక్కులు కూడా సివిల్ సప్లయ్ అధికారులకు ఇవ్వడం జరిగిందని, ధర నిర్ణయించిన తర్వాత మిగిలిన అమౌంట్ కూడా కట్టడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తి పై కేసులు పెట్టడానికి కారణం ఏంటో చెప్పాలన్నారు. అధికారుల ఉద్దేశం రికవరీ చేయడమా ? లేక రికవరీ చేయకుండా అక్రమ కేసులు పెట్టడమా ? అని ప్రశ్నించారు. జిల్లాలో రూ. 436 కోట్లు బకాయి ఉన్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదో డిఎస్ఒ సమాధానం చెప్పాలన్నారు. టెండర్ ప్యాడిపై ఎలాంటి యాక్షన్ తీసుకోవద్దని హైకోర్టు అర్డర్ ఉన్నప్పటికి కోర్టు ఆదేశాలను సైతం డి ఎస్ఒ తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. కలెక్టర్ తక్షణమే డిఎస్ఓ అవినీతిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, లేదంటే డిఎస్ఓ అవినితి మరకలు కలెక్టరుకు కూడా అంటుకునే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

26న జరిగే నిరసనలను విజయవంతం చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం : జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని మేకల ఆంజనేయులు అన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్‌లో వరి కొనుగోలు కేంద్రంను మంగళవారం సందర్శించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 4లేబర్ కోడులను అమలును నిరసిస్తూ, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర చట్టం కల్పించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధానాన్ని మానుకోవాలని, ఉపాధిలో వంద రోజుల నుంచి 200 రోజులకు పని దినాలు కల్పించాలని నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె నిరసన కార్యక్రమాల్లో రైతులు కూలీలు కార్మికులు వందలాది మంది ప్రతి గ్రామంలో పట్టణాల్లో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అందుకు రైతులు కూలీలు కార్మికుల సిద్ధం కావాలని అన్నారు. వనపర్తి మార్కెట్‌లో దళారులు, ఏజెంట్లు రైతుల వరిధాన్యాన్ని నూతన మార్కెట్‌లోకి రాకుండా అడ్డుకుంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో మద్దతుధరతో పాటు బోనస్ 500 నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరము బ్యాంకుల్లో క్రాప్ లోను తీసుకున్న వారి సగం రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధికి బడ్జెట్ పెంచడం తో పాటు సిబ్బందికి 6 నెలలు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. 26న జరిగే నిరసన కార్యక్రమంలో కూలీలు రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, రమేష్ నాయక్, బాలస్వామి, భాగ్యమ్మ, దేవమ్మ, సుజాత, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## జిఒ 12ను సవరించి సంక్షేమ పథకాలు అందించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** భవన నిర్మాణ హెల్పర్స్ బోర్డు స్కీంలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని విడుదల చేసిన జిఒ నెంబర్ 12ను సవరించి కార్మికులకు హెల్పర్స్ బోర్డు నుండి సంక్షేమ పథకాలు అందించాలని ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం కలెక్టరేట్ ఎఒ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలుచేస్తున్న ప్రమాద మరణానికి రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.2లక్షలు పెంచుతూ శాశ్వత పాక్షిక అంగవైకల్యం ఉన్నవారికి ఈ నాలుగు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిఒ జూలై 12న విడుదల చేసింది. జిఒ విడుదల చేసిన రెండు నెలలకే ప్రైవేట్‌బీమా కంపెనీలైన యాక్సిడెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనికి రూ.250కోట్లు ఇ న్సూరెన్స్ కంపెనికి రూ.94కోట్లు ట్రెయిల్‌గిర్ల అనే బ్రోకర్ సంస్థ ద్వారా రూ.356కోట్లు ప్రైవేట్‌బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీచేశారన్నారు. 1996 భవననిర్మాణ కార్మికుల కేంద్రచట్టం నిబంధనలకు విరుద్దంగా ఇవ్వ డం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో తెలంగాణభవన నిర్మాణ కార్మిక సం ఘం ఎఐటియుసి అనుబంధం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు చిన్నపాగ శ్రీనివాసులు, వెంకటస్వామి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశముని ఆంజనేయ లు, మేస్త్రీలు, కార్మికులు పెద్దాపూర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## ఇసుక రీచ్‌లను ఆకస్మికంగా సందర్శించిన తహసీల్దార్



ప్రజాపక్షం/అర్వపల్లి : మండల పరిధిలోని తుంగగూడెం ఇసుక రీచ్‌లను మండల తహసీల్దార్ బి.శ్రీకాంత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి ఇసుక రవాణా నిర్వహిస్తున్న ట్రాక్టర్లను పరిశీలించారు. ఇసుక వే బిల్లును, ట్రాక్టర్ల డ్రైవర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుకను ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం రవాణా నిర్వహించాలన్నారు. అక్రమ రవాణా నిర్వహిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ రాములు, తుంగతుర్తి డిప్యూటీ తహసీల్దార్ బి.శ్రీకాంత్‌లు ఉన్నారు.

## హత్యా? ప్రమాదమా?

కొంపల్లి కాటన్ మిల్లులో మహారాష్ట్ర కూలీ మృతిపై అనుమానం



ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని కొంపల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ పత్తి మిల్లులో అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మహారాష్ట్రకు చెందిన ముస్తఫా జలాలు(30)అనే వ్యక్తి గత 15 రోజుల క్రితం పత్తి మిల్లులో పనిచేసేందుకు మహారాష్ట్ర నుండి రాగా సోమవారం అతనికి సెలవు ఉండడంతో అతనితోపాటు మరొక వ్యక్తి కలిసి మునుగోడు పట్టణానికి వచ్చి వంట సరుకులు కొనుక్కొని మద్యం సేవించి రూముకు వచ్చిన అనంతరం రాత్రి సమయంలో రూమ్‌లో మరొక వ్యక్తితో ఇరువురి మధ్య ఘర్షణ పెట్టుకున్నారు. రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కనపడకపోవడంతో తోటి కూలీలు వెతికిన ఆచూకీ కనపడలేదు పత్తిని జిన్నింగ్ చేసేందుకు జెసిబి సహాయంతో పత్తిని తీస్తున్న క్రమంలో పత్తి కుప్పలో మృతదేహంగా కనిపించాడు. విషయం తెలుసుకున్న చండూర్ సిఐ ఆదిరెడ్డి, ఇన్చార్జి తాహసిల్దార్ నరేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కూలీ మృతి పట్ల హత్య, ప్రమాదమా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## పకడ్బందీగా పంచాయతీ ఎన్నికలు

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ప్రజాపక్షం/యాదాద్రి : గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడొచ్చిన పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. తదుపరి కార్యాలయంలో ఉన్న ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ శోభారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా చీరల పంపిణీ



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి జేజేఆర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వంఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రావి సురేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చుక్క స్వామి, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కరుణాకర్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కనుకుంట్ల కొండల్ గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో... :** ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. కాంగ్రెస్ నాయకులు, సిపిఐ సింగిల్ విండో డైరెక్టర్ నాయకుడు ముత్యాల అంజయ్యలు లబ్ధిదారులకు చీరలను అందజేశారు. అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేపట్టిందని, తమకు నాణ్యమైన చీరను అందజేసినందుకు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమర్, ముత్యాల విజయ్, నల్లబోతు సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలి


ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కోరారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మండల కౌన్సిల్ సమావేశం మండల కేంద్రములో గల జేఏఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మజ్జిగ నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో నిర్వహిస్తున్నటువంటి బహిరంగ సభకు అధిక సంఖ్యలో జనం తరలిరావాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్నీ చోట్ల పోటీ చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శిలు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండి నయీం, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాశికంటి లక్ష్మీ నరసయ్య, మండల కార్యవర్గ సభ్యులు జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, యాస బుచ్చిరెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, మారుపాక అంజయ్య, కల్వల నరసయ్య, మారుపాక స్వామి, సుల్తాన్ పురుషోత్తం, దుర్గపతి నరసయ్య,సోమనబోయిన నరసింహ, కూరెళ్ల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ప్రభుత్వం పెద్దపీట

కలెక్టర్ ఇలా త్రిపాఠి

మహిళా సంఘాలకు రూ.10.11కోట్ల రుణాల పంపిణీ



ప్రజాపక్షం/మిర్యాలగూడ: మహిళల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం స్థానిక కళాభారతిలో మిర్యాలగూడ నియోజకవర్గంలోని 3689 స్వయం సహాయక సంఘాలకు రూ.10.11కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణాలో మహిళలకు ప్రభుత్వాలు చాలా ప్రాముఖ్యతను ఇస్తున్నాయని, అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. అంతకుముందు పట్టణంలో ఉన్న నైట్ షెల్టర్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సురేష్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సెర్ఫ్, మెప్మా అధికారుల బక్కయ్య, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలో జివివి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సూర్యాపేట నియోజక వర్గమునకు చెందిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, చీరల పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. వడ్డీలేని రుణాలు నేరుగా మహిళల ఖాతాలోకి జమ అవుతాయని, మహిళలకు రూ.30లక్షల రుణాలు ఇచ్చి ఆర్‌టిసి బస్సు కొనుగోలు చేసి లీజ్‌కు తీసుకొని నెలకు రూ.70వేల ఆదాయం వచ్చేలా చూస్తున్నామన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం సూర్యాపేట నియోజక వర్గంలోని 4 మండలాలకు చెందిన 1998 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.1.51కోట్ల చెక్కును, ఇందిరా మహిళా శక్తి చీరలను లబ్ధిదారులకు అందజేశారు. సూర్యాపేట నియోజక వర్గంలో 40,533 మంది లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, తహశీల్దార్ కృష్ణయ్య, ఏపిడి సురేష్, ఎంపిడిఓ బాలకృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

రూ.13.16 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



ప్రజాపక్షం/హాలియా: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అభ్యర్థుల గెలుపునకు దోహదపడాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం హాలియా పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు మహిళా శక్తి పథకం కింద రూ.13.16 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో మహిళలకు ఇచ్చిన హామీల మేరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు, వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, మార్కెట్ చైర్మన్‌లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, బిపిఎం శ్రీనివాస్, తహాసీల్దార్ రఘు, మాజీ జెడ్‌పిటిసిలు నందికొండ రామేశ్వరి, గాలి రవి కుమార్, అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, పబ్బు యాదగిరి, ఏపీఎం లక్ష్మీనారాయణ, కాకునూరి నారాయణ గౌడ్, భగవాన్ నాయక్, చింతల చంద్రారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు పద్మ, సువర్ణ, మాలే అరుణ, నందికొండ రామేశ్వరి, వెంపటి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, కుందూరు రాజేందర్ రెడ్డి,నకిరేకంటి సైదులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రజాపక్షం/మోటకొండూర్ : బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల పరిధిలోని నాంచారి పేట గ్రామంలో మహమ్మద్ సబియా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో ఆయన మంగళవారం పాల్గొని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, యాటపోతును కానుకగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు పక్కా ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుందని అన్నారు. అన్ని రంగాలలో మండలాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన మహమ్మద్ కరీం కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, నెమ్మాని సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, బుగ్గ కొమురయ్య, పైళ్ళ వినోద సుధాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు నాయకులు ఎంపీఓ చంద్రశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య పెళ్లి కొడుకు ఆటకట్టు

ఒకరికి తెలియ కుండా మరొకరితో పెళ్లి

మాయమాటలు చెప్పి పెళ్లి పేరుతో డబ్బులు, బంగారు ఆభరణాలతో జంప్



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : మాయమాటలు చెప్పి పెళ్లి పేరుతో మహిళల దగ్గర డబ్బు, బంగారు ఆభరణాలు తీసుకొని పారిపోయిన నిత్య పెళ్లి కొడుకుని భువనగిరి పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం భువనగిరిలో విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాకు చెందిన సోమారపు సురేంద్ర 2021లో క్రిస్టియన్ మ్యాట్రిమోనీ ద్వారా భువనగిరి పట్టణానికి చెందిన మహిళ ఫిర్యాదురాలికి పరిచయమయ్యాడు. ఆమెను తప్పుడు ఉద్యోగ, వ్యాపార వివరాలు చెప్పి నమ్మబలికి మైనింగ్‌లో ఉన్నాను, కన్సల్టెన్సీ నడుపుతున్నాను, పెట్రోల్ బంక్ వచ్చేసింది అంటూ తప్పుడు హామీలు ఇచ్చి రూ.15,00,000 నగదు, 30 తులాల బంగారు నగలు తీసుకొని మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సిఐ తెలిపారు. అలాగే సురేంద్ర ముందుగా మరొక మహిళ కృష్ణవేణిని వివాహం పేరుతో రూ.12 లక్షల వరకు మోసం చేసి, రూ.7,00, 000కు రాజీ చేసుకున్న విషయం బయటపడిందని చెప్పారు. కృష్ణవేణి అతన్ని వెతుక్కుంటూ ఫిర్యాదురాలి ఇంటికి రావడంతో, ఫిర్యాదురాలి తల్లిదండ్రులు బయట తెలిస్తే పరువు పోతుందని కృష్ణవేణికి ఫిర్యాదురాలి తల్లిదండ్రులు రూ.6,00,000 ఇచ్చినట్లు తెలిపారు. అలాగే మిడియేటర్ జూపల్లి కిరణ్ కుమార్ ద్వారా మరో మహిళ శైలజ విషయంలో కూడా రూ.2.50 లక్షలు తీసుకొని మోసం చేసినాడని, తరువాత విజయవాడకు చెందిన రత్నకుమారి కూడా సురేంద్ర తనను రూ.2 లక్షలు మోసగించినట్లు ఫిర్యాదురాలికి తెలిసిందన్నారు. వివాహం అయిన తర్వాత కూడా తనను ఇంటికి తీసుకెళ్లకుండా, తరచూ డబ్బులు, హౌస్ పేపర్లు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ, శారీరక, మానసిక హింస చేశాడని పెర్కోన్నారు. అతడి ప్రవర్తనపై విసుగు చెందిన ఫిర్యాదురాలు అతనిని ప్రశ్నించగా మీకు నాకు సంబంధం లేదు, మీరు నాకు ఫ్రీడమ్ ఇవ్వడం లేదని మెసేజ్ పెట్టి ఆమె ఫోన్ నంబర్‌ని బ్లాక్ చేసి ఆమెని వదిలి పారిపోయాడని చెప్పారు. నిందితుడికి కరీంనగర్‌కి చెందిన మహిళను 2017లో వివాహం చేసుకొని 2020లో ఆమెతో కూడా విడాకులు తీసుకున్నట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. ఒకరికి తెలియకుండా మరొకరిని మోసం చేసి ఎంతోమంది మహిళలను వివాహం పేరుతో మోసం చేశాడని, ఫిర్యాదురాలు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన భువనగిరి పట్టణ సీఐ రమేష్ ప్రత్యేక బృందం ద్వారా నిందితుడు సోమవారపు సురేంద్రను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రమేష్ తెలిపారు.



## జాతాకు సహకరించినందుకు ధన్యవాదాలు

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేసిన శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయడం కోసం ఈనెల 15న బయలుదేరిన ప్రచార జాత 23, 24 తేదీలలో తుంగతుర్తి నియోజక వర్గం, సూర్యాపేట నియోజక వర్గంలోకి వచ్చిన ప్రచార జాతను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, సానుభూతిపరులు, కార్యకర్తలు సహకరించారన్నారు. జాతాకు సహకరించిన దాతలకు, సంఘీభావం తెలిపిన వివిధ పార్టీ ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు వివిధ వర్గాల ప్రజలకు సిపిఐ జిల్లా పార్టీ, పట్టణ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు పెంద్ర కృష్ణ, మహిళా సమైఖ్య అధ్యక్షురాలు దేశగాని హేమలతలు పాల్గొన్నారు.

## చింతల భూపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సత్యం



ప్రజాపక్షం/చౌటుప్పల్ : సీపీఎం సీనియర్ నాయకుడు చింతల భూపాల్ రెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపాల్ రెడ్డి ప్రజా ఉద్యమాల్లో, కార్మిక, రైతుల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసే నాయకుడిని గుర్తు చేశారు. ఆయన మరణం తీరనిలోటని ప్రజలకు, వామపక్ష ఉద్యమానికి పెద్ద దెబ్బ అని ఎమ్మెల్సీ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకుడు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు



ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాపక్షం/తుంగతుర్తి (తిరుమలగిరి) : వడ్డీలేని రుణాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు నియోజక వర్గ మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రుణాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు ఎన్నో పథకాలు అమలు చేశామన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో గల 1724 మహిళ సంఘాలకు రూ.1కోటి 24లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అప్పారావు, డిపిఓ యాదగిరి, తిరుమలగిరి ఎంపిడిఓ లాజర్, తహశీల్దార్ హరిప్రసాద్, మార్కెట్ కమిటి చైర్మన్ చామంతి నరేష్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుటిపాటి సైదులు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకన్న, డిపిఎం బెనర్జీ, మహిళా గ్రూప్ సంఘాలు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల సాకారం

ప్రజాపక్షం/చందంపేట : నల్గొండ జిల్లా చందంపేట మండలం నేరేడుగొమ్ము మండల కేంద్రం, ఇంద్రావత్ తండా, చందంపేట మండలంలోని గాగిళ్లాపురం గ్రామాల డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులకు మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిస్వార్థంగా ప్రజలకు చేరాలనే సంకల్పంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నేరేడుగొమ్ము మండల కేంద్రం, ఇంద్రావత్ తండాకు 45 డబుల్ బెడ్రూం ఇండ్లు, చందంపేట మండలంలోని గాగిళ్లాపుర్ గ్రామానికి 25 డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, పిడి రాజ్‌కుమార్, డిఎస్పి శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్లు నర్సింహారెడ్డి, శ్రీశైలం, గోవింద్, వెంకటయ్యగౌడ్, మండల తహశీల్దార్లు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గ నాయకులు, యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

## పోలీసుల చిత్రహింసతోనే రాజేష్ మృతి

బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్




ప్రజాపక్షం/కోదాడ: పోలీసుల చిత్రహింసలతో మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి రూ.5 కోట్లు ఇచ్చి ఆదుకోవాల్సిందేనని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో చిలుకూరు పోలీసుస్టేషన్‌లో చిత్రహింసలతో మృతి చెందిన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ గాంధీనగర్‌కు చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని ఆయన మంగళవారం పరామర్శించి మాట్లాడారు. తొలుత రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ రాష్ట్రంలో నాజీలను మించి రేవంత్‌రెడ్డి రాక్షస పాలన సాగుతుందని, హోం మంత్రిగా రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమైనారని, లాకప్‌లోనే పేదల బతుకులు తెల్లవారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి నేర చరిత్ర లేదని కుటుంబానికి ఆతనొక్కడే ఆధారమని త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానాని తల్లి లలితమ్మను ఓదార్చారు. తన కుమారుడి ఆరోగ్యం బాగా లేదని ప్రైవేటు దవఖానాకు తీసుకెళ్తామని కాళ్లమీద పడి వేడుకున్నా పోలీసులు కనికరించలేదని ముమ్మాటికి ఇది పోలీసుల హత్యగా పరిగణించాలని తీవ్రస్థాయిలో విమర్శించారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజా సంఘాల సహకారంతో బిఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయిం, యువజన నాయకులు కర్ల సుందర్‌బాబు, శ్రావణ్, లలిత, భాగ్యమ్మ, ఎస్‌కె నిసార్, ఎస్‌కె ముగ్దాం, ఎస్‌కె దస్తాగిరి, ఆరిఫ్, బడ్డే మియా, నసీరుద్దీన్, మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# రీల్

## 'మిస్టీరియస్' సెన్సార్ పూర్తి



మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ బ్యానర్‌పై జయ్ వల్లందాస్ నిర్మిస్తున్న 'మిస్టీరియస్' సినిమా సెన్సార్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు మహి కోటిరెడ్డి మాట్లాడుతూ ఒక కొత్త స్క్రీన్ ప్లేతో పూర్తిగా సస్పెన్స్‌తో వున్న ఈ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకుడిని ఆద్యంతం ఒక కొత్త అనుభూతికి లోను చేస్తుందని చెప్పారు. ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని డిసెంబర్ 12న 150 థియేటర్స్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత జయ్ వల్లందాస్ చెప్పారు. మా సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సినిమా సహ నిర్మాత ఉషా, శివానీ మాట్లాడుతూ సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. టీజర్ అందరికీ నచ్చడం సంతోషంగా ఉంది.



## పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో 'బైకర్'

శర్వానంద్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'బైకర్'. మోటార్‌సైకిల్ రేసర్గా ప్రేక్షకులను థ్రిల్ చేయనున్న శర్వానంద్ సరసన మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాని నిర్మించారు. ఈ సినిమాకు సంబదించిన ఫస్ట్ లుక్, ఫస్ట్ గ్లింప్స్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. 'ప్రెట్టీ బేబీ' వీడియో పాట కూడా శ్రోతులను అలరిస్తోంది. ఈ పాటతో ప్రమోషన్ ప్రారంభించారు. అయితే ప్రస్తుతం పోర్స్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసి డిసెంబర్ 6న థియేటర్లలో తీసుకురడానికి సన్నాహాలు చేస్తున్నారు. 1990, 2000 బ్యాక్ డ్రాప్‌లో సాగే బైకర్ రేసింగ్ యాక్షన్‌తో పాటు ఎమోషనల్, మల్టీ జనరేషనల్ ఫ్యామిలీ డ్రామా. స్పీడ్, అంబిషన్, హార్ట్‌ఫెల్ట్ రిలేషన్షిప్స్‌తో మూడు జనరేషన్స్ ఒకే రేసింగ్ కలతో, కుటుంబ బంధాలతో సాగే అద్భుతమైన కథ. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ జె.యువరాజ్, అనిల్ కుమార్ పి ఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి మరో కీలమైన పాత్రల్లో కనిపిస్తారు.



## 'ఉప్పు కప్పురంబు' పాట ఆవిష్కరణ

రాజ్ తాళ్లూరి దర్శకత్వంలో విఆర్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం 'ఓం హరుడు'. వెంకట్, రవీందర్, శ్రీహరి, హెబ్బపటేల్, సలోని, నాటషా సింగ్, షానీ, ఆదిత్య, చాందిని, వేదవికా, అలీ, సుమన్ ప్రధాన పాత్రలో నటించారు. మాస్ కమర్శియల్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతున్న ఈ సినిమాలోని ఉప్పు కప్పురంబు అనే పాటను హీరో శ్రీకాంత్ ఆవిష్కరించారు. హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా 'ఉప్పు కప్పు రంబు' సాంగ్ రిలీజ్ చేశారు. ప్రస్తుతం షోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మని జీన్న, విశ్వ వేమూరి సంగీతం అందిస్తుండగా ఆనంద్ మారుకుర్తి డీవోపీగా పని చేస్తున్నారు. ఉప్పు మారుతీ ఎడిటర్‌గా, రైటర్ భాను ప్రకాష్, సింగర్ సూర్య ఈ చిత్రానికి పనిచేశారు.



## విశ్వరూపం చూస్తారు
### ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'అఖండ–2: తాండవం'. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ మీడియా తో చిట్ చాట్ నిర్వహించారు. అఖండలో బాలకృష్ణ పాత్రని అఖండగా పరిచయం చేశారు. ఇందులో డైరెక్టర్ బోయపాటి బాలయ్య విశ్వ రూపం చూపించారు. భగవంతుడి శక్తిని తీసుకున్న హీరో పాత్రని ఢీకొనాలంటే ప్రత్యర్థి క్యారెక్టర్ కూడా స్ట్రాంగ్‌గా ఉండాలి. అలాంటి విలన్ క్యారెక్టర్‌లో ఆది పినిశెట్టి కూడా అద్భుతంగా నటించారు. డైరెక్టర్ చాలా కొత్త గెటప్ ఇచ్చారు. అతని దగ్గర నెగిటివ్ ఎనర్జీ ఉంటుంది. పాజిటివ్ ఎనర్జీ అఖండ పాత్రలో ఉంటుంది. అలాంటి రెండు శక్తులు మధ్య యాక్షన్‌ని చాలా కొత్తగా కంపోజ్ చేయడం జరిగింది. టీజర్ ట్రైలర్లో గన్ త్రిశూలంతో ఉన్న యాక్షన్ సీక్వెన్స్‌ని చూసే ఉంటారు. మామూలుగా గన్ కే ఒక పవర్ ఉంటుంది. ఆ గన్‌కి ఒక త్రిశూలం పవర్, శివుని శక్తి తోడైతే ఎలా ఉంటుందో ఆ పవర్‌తో యాక్షన్ సీక్వెన్స్‌ని కంపోజ్ చేయడం జరిగింది. బాలయ్య బాబుతో మేము ఎప్పటి నుంచో వర్క్ చేస్తున్నాము. మేము అంటే బాబుకి చాలా నమ్మకం. మేము సింహ లెజెండ్ లాంటి మాస్ క్యారెక్టర్స్‌కి ఫైట్స్ డిజైన్ చేశాము. అలాంటి ఒక క్యారెక్టర్‌కి ఒక డివైన్ ఎనర్జీ తోడైతే ఎలా ఉంటుందో ఆ ఎనర్జీని తీసుకుని మేము ఇందులో ఫైట్స్ కంపోజ్ చేశాం. సినిమాలో యాక్షన్ మీరు చూస్తున్నప్పుడు గూస్‌బంప్స్ వస్తాయి. బాలయ్య ఒక అద్భుతం. మేము మంచులో నాలుగు ఐదు కోట్లు వేసుకుని సూట్‌కి వెళ్లేవాళ్లం. బాబు క్యారెక్టర్ తగ్గట్టు స్లీవ్ లెస్‌లో ఆ మంచులో నిలబడి అద్భుతమైన యాక్షన్ చేశారు. ఒక పాత్రలో అంతగా లీనమైపోయే నటుడు, పాత్ర కోసం ప్రాణాలు పెట్టే బాలకృష్ణని లాంటి నటుడు మనకు ఉండడం మనందరికీ గర్వకారణం. ఈ సినిమా చూసిన తర్వాత బాలకృష్ణ తప్పితే ఈ క్యారెక్టర్‌ని ఇంకెవరు చేయలేరని చెప్పొచ్చు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఆడియన్స్ మంచి వైబ్రేషన్ తో ఉంటారు శివ తత్వాన్ని కడుపు నిండా నింపుకునే సినిమా ఇది. సినిమా చూసి బయటికి వస్తున్నప్పుడు ఒక ధైర్యాన్ని ఫీల్ అవుతాం. ఇందులో మూడు వేరియేషన్స్ ఉన్న ఫైట్ సీక్వెన్స్ ఉన్నాయి. మొత్తం మూడు క్యారెక్టరైజేషన్ కూడా మాకు కొత్తగా చేసే అవకాశం ఇచ్చాయి.

మేము ఒక సినిమా చేస్తున్నప్పుడు అందులో జనానికి నచ్చిన అంశాలు ఏంటి తర్వాత ఇలాంటి కొత్తదనం ఇవ్వాలనిదాని గురించి ఆలోచన చేస్తాము. అలా ఆలోచిస్తున్నప్పుడు అఖండలో ఆడియన్స్ ఎలాంటి ఎలిమెంట్స్‌కైతే కనెక్ట్ అయ్యారో అంతకుమించి యాక్షన్ ఈ సినిమాలో కంపోజ్ చేయడం జరిగింది. ఒకప్పుడుతో పోల్చుకుంటే ఇప్పుడు యాక్షన్ కొరియోగ్రఫీలో చాలా కాంపిటీషన్ వచ్చింది. ప్రతి రంగంలో కాంపిటీషన్ ఉండాలి. మనం ఒక్కరమే ఉంటే అహంకారం వస్తుంది. పక్కోడు కూడా ఉంటే భయం వస్తుంది. కొత్త కొత్త స్టైల్స్ రావాలి. దాని నుంచి మేము అప్డేట్ అవ్వాలి. అక్కడి నుంచే క్రియేటివిటీ వస్తుంది.



## ఆయనకు పిచ్చి ఫ్యాన్

రామ్ పోతినేని హీరోగా, భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించిన సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఈ చిత్రం 27న థియేటర్లలోకి వస్తున్న సందర్భంగా డైరెక్టర్ మహేశ్ బాబు పి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ టైటిల్ కి చాలా మీనింగ్ ఉంది. అది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థమవుతుంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా 2002 టైం లో జరుగుతుంది. అప్పుడు రెండు రాష్ట్రాలు కలిసి ఉండేవి. కాబట్టి అలా పెట్టడం జరిగింది. కన్నడలో కూడా ఈ సినిమాని అదే టైటిల్‌తో రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమాకి ముందు 'ఆంధ్ర కింగ్' పేరు పెట్టుకున్నాను. ఒక సీన్ రాస్తున్నప్పుడు అందులో ఎవరి తాలూకా అని డైలాగ్ వస్తుంది. అప్పుడు హీరో తన ఐడెంటిటీగా ఫీల్ అవుతున్న ఎమోషన్‌ని ఆంధ్ర కింగ్ తాలూకా అని పెట్టడం జరిగింది. ఆంధ్ర కింగ్ క్యారెక్టర్ కోసం ఉపేంద్రని తీసుకోవడానికి కారణం ఏమిటంటే రానా ఉపేంద్రతో ఒక ఇంటర్వ్యూ చేయడం చూశాను. అందులో ఉపేంద్ర 'నేను బయటకంటే సినిమాలోనే రియల్ మనిషి' అని చెప్పారు. ఆ మాట నాకు చాలా కనెక్ట్ అయింది. అప్పుడే సూర్య అనే క్యారెక్టర్ ఇలా ఉంటుంది అనిపించింది. ఫ్యాన్‌ని ఆధారంగా చేసుకుని కొన్ని సినిమాల్లో వచ్చాయి కానీ ఇలాంటి కథతో సినిమా ఇప్పటివరకు సినిమా రాలేదు. ఇందులో నేను చెబుతున్న కథ కంప్లీట్ డిఫరెంట్, చాలా యూనిక్. మైత్రి మూవీ మేకర్స్‌కి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సైట్ అయ్యారు. నేను రాసుకున్న పాత్రకి గొప్ప ఎనర్జీ కావాలి. ఒక ఫ్యాన్ ఎలా బిహేవ్ చేస్తాడో ఎంత మాస్‌గా ఉంటాడో అలాంటి పెర్ఫార్మర్ కావాలి. ఇలాంటి క్యారెక్టర్‌కి రామ్ పర్ఫెక్ట్. భాగ్యశ్రీ పాత్ర ఈ కథలో చాలా కీలకం. ఒక జీవితాన్ని చూసినట్టుగా ఉంటుంది. నాకు చిన్నప్పుడు పరిచయమైంది పవన్ కళ్యాణ్, ఆయనంటే చాలా అభిమానం. అలా అని ఈ టైటిల్ పెట్టలేదు. తర్వాత సినిమాలో పనిచేస్తున్నప్పుడు మా గురువుగారు కృష్ణ వంశీకి ఫ్యాన్‌ని. ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు చాలా ఆరాధించేవాడిని. ఆయన నాకు ఒక గొప్ప మాట చెప్పారు. 'నీకు నేనంటే కాదు సినిమా అంటే ఇష్టం. సినిమా పట్ల ఇష్టంతో నువ్వు ఇక్కడికి వచ్చావు. నేను దానికి ఒక టూల్ లాగా ఉపయోగపడ్డాను. ఇకపై నువ్వు సినిమానే ప్రేమించాలి'. ఆ మాట నన్ను చాలా కదిలించింది. వివేక్ మెర్విన్ అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు. వాళ్ల ద్వారా ప్రేక్షకుల నుంచి మరింత అటెన్షన్ వచ్చింది. చిన్ని గుండెలో నా ఫేవరెట్ సాంగ్. నిజంగా రామ్‌కి పాటలు రాసే టాలెంట్ ఉందని నాకు తెలియదు. ఆయనకి మ్యూజిక్ పట్ల విపరీతమైన నాలెడ్జ్. మ్యూజిక్ సిట్టింగ్‌కి కంపల్సరిగా వస్తారు. ఒక ట్యూన్ గురించి డిస్కస్ చేస్తున్నప్పుడు అందులో ఉన్న ఎమోషన్‌ని ఆయనే మాటలు రూపంలో చెప్పారు. అది నాకు చాలా నచ్చింది. తర్వాత పల్లవి కూడా రాశారు. అది మాకు అన్ని విధాలుగా ప్లస్ అయింది.

డైరెక్టర్ మహేశ్ బాబు




## 'ద్రౌపది-2' ఫస్ట్ లుక్

నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది–2'. ఈ మూవీని మోహన్.జి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన హీరోయిన్ రక్షణ ఇందుచూడన్ పోషిస్తున్న ద్రౌపది దేవీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. ద్రౌపది దేవిగా రక్షణ ఎంతో గాంభీర్యంగా, ఎంతో హుందాగా కనిపిస్తున్నారు. ఆమె కట్టుబొట్టూ, ఆహార్యం ఇలా అన్నీ కూడా మెప్పించేలా ఉన్నాయి. వెనకాల బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న సెట్ వర్క్ని చూస్తుంటే సినిమా స్కేల్ ఏంటో అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి ఫిలిప్ ఆర్ సుందర్ కెమెరా మెన్‌గా, దేవరాజ్ ఎస్ ఎడిటర్‌గా, ఎస్‌కే ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇక పోరాట సన్నివేశాల్ని యాక్షన్ సంతోష్ భారీ ఎత్తున కంపోజ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు.ఈ చిత్రానికి సంగీత దర్శకుడు : జిబ్రాన్, కెమెరామెన్ : ఫిలిప్ ఆర్ సుందర్, ఎడిటర్ : దేవరాజ్ ఎస్, ఆర్ట్ డైరెక్టర్ : ఎస్ కే, స్టంట్స్ : యాక్షన్ సంతోష్, డైలాగ్స్ సామ్రాట్, నిర్మాత : సోల చక్రవర్తి,దర్శకుడు : మోహన్. జి.

## 27న రాహుల్ సిప్లిగంజ్ వివాహం



సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకు కాబోయే భార్యకు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. సినీ ఇండస్ట్రీలో ప్లే బ్యాక్ సింగర్‌గా ఎంతో మంచి సక్సెస్ అందుకున్న రాహుల్ సిప్లిగంజ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. 27న వివాహ వేడుక ఎంతో అంగరంగ వైభవంగా జరగబోతోంది. ఈ వివాహ వేడుకకు సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన సెలబ్రిటీలతో పాటు రాజకీయ నాయకులు కూడా హాజరు కాబోతున్నారు. రాహుల్, హరిణ్య ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మొదలయ్యాయి. సంగీత్ వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించారు. హరిణ్యకు క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ అంటే విపరీతమైన అభిమానమట. ఈ క్రమంలోనే రాహుల్ తన సంగీత్ వేడుకకు చాహల్‌ను ఆహ్వానించడంతో హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయని చెప్పాలి. ప్రస్తుతం చాహల్తో కలిసి దిగిన ఫోటోలను హరిణ్య రెడ్డి సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# హైదరాబాద్ హెరిటేజ్ రన్-2026

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ మహానగర అపురూపమైన చరిత్రను, వాస్తు నిర్మాణ వైభవాన్ని, ఉజ్వలమైన స్ఫూర్తిని అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించడానికి హైదరాబాద్ హెరిటేజ్ రన్ (హెచ్‌హెచ్‌ఆర్)2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ కార్యక్రమ వివరాల్ని చారిత్రక తారామతి బారామతి వేదికగా మంగళవారం వెల్లడించారు. ఈవెంట్‌కు తెలంగాణ టూరిజం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (ఎస్ఎటిఎస్) సహకారం అందిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ మహానగర వైభవాన్ని, చారిత్రక ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు తారామతి బారామతి ని వేదికగా ఎంచుకున్నామని చెప్పారు. 'ఈ హైదరాబాద్ హెరిటేజ్ రన్ కేవలం ఒక పరుగు మాత్రమే కాదు ఇది క్రీడలు, పర్యాటకం, సాంస్కృతిక గర్వానికి సంబంధించిన మహా వేడుక. 'చార్మినార్ నుంచి కుతుబ్ షాహీ సమాధుల వరకు' మార్గాన్ని సజీవ వారసత్వ కారిడార్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. . దీని ద్వారా హైదరాబాద్‌ను వారసత్వ క్రీడా పర్యాటకానికి ప్రపంచ గమ్యస్థానంగా సుస్థిరం చేయాలనేదే మా లక్ష్యం.' అని అన్నారు. హైదరాబాద్ నగర వాసులు, యువత క్రీడాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని, హైదరాబాద్ హెరిటేజ్ రన్‌ను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి క్రాంతి వల్లూరుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి

### ఎఐఎస్ఎఫ్- ఒయు 25వ మహాసభలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశవ్యాప్తంగా నెలకొన్న సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ రంగ సమస్యల పై విద్యార్థులు పిడికిలి బిగించి ఉద్యమించాలని ఎంఎల్‌సి, సిపిఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్–ఒయు) 25వ మహాసభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అటు స్వాతంత్ర్య పోరాటం, ఇటు మలితెలంగాణ ఉద్యమాల్లో ఎఐఎస్ఎఫ్ పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం (ఎన్ఇపి 2020) అమలు చేస్తూ పేద, బలహీనవర్గాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని మండిపడ్డారు. ఇక, పదేళ్ల రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి సరైన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించి, నిర్వీర్యం చేసే కుట్ర చేసిందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీపై ప్రత్యేకంగా దృష్టి సారించి టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఇటీవల ఒయు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఇచ్చిన హామీలను నెరవేర్చి వర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. దివంగత భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని అందుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఎంఎల్‌సి సత్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్, సైబర్ నేరాల నివారణ ' అంశం పై అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ సాంస్కృతిక మండలి సభ్యులు పల్లె నరసింహ తన బృందం చేపట్టిన కళా ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంజాయ్ పేరుతో గంజాయి సేవించవద్దు. తల్లిదండ్రులు, సమాజానికి హాని తలపెట్టవద్దు అంటూ నరసింహ పాటలు ఆలపించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ సిఐ రవికుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి బంగారు భవిష్యత్ పై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్, అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, నెల్లి సత్య, నాయకులు ఉప్పల ఉదయ్ కుమార్, భగత్, రమేష్, దొండి రామ్, ఆర్. శ్రీశైలం మధు, మహేష్, అనిల్, ఉదయ్, ఉమ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణలో
# తెలంగాణ దేశానికి ఆదర్శం

### టైగర్ ప్రొటెక్షన్ సెల్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** టెక్నాలజీని ఉపయోగించి వన్యప్రాణి సంరక్షణ చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలో వన్యప్రాణి భద్రతా టీం చేస్తున్న పనిని ఆమె అభినందించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం తన చాంబర్‌లో... దేశంలోనే మొదటిసారి ఇలాంటి టైగర్ ప్రొటెక్షన్ సెల్‌ను ఆమె ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ అంశాన్ని నవంబర్ 28న ఐసిసిసి, హైదరాబాద్‌లో జరుగబోయే తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తానని మంత్రి ఫారెస్టు ఉన్నతాధికారులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. అటవీ, జూ శాఖల అధికారులు, సిబ్బంది వన్యప్రాణి రక్షణ కోసం ఇంకా ఎక్కువ నిబద్ధతతో పనిచేయాలని ఆమె ప్రోత్సహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో, వన్యప్రాణుల భద్రతకు, ప్రజల రక్షణకు కొత్తగా హైటెక్ టైగర్ మానిటరింగ్ సెల్ మరియు కమాండ్ హబ్ ఏర్పాటయిందని మంత్రి వివరించారు. ఈ పరిణామంతో పులుల సంచారం, టైగర్ రిజర్వులను తక్షణమే పర్యవేక్షించవచ్చని తెలిపారు. హైదరాబాదులోని స్టేట్ కమాండ్ సెంటర్‌కు, మన్ననూరు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), మంచిర్యాల (కవల్ టైగర్ రిజర్వ్) లోని కొత్త రీజినల్ సెంటర్లు జత చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. పులుల కదలికలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు సిసిటివిలు, కెమెరా ట్రాప్స్, జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను ఉపయోగిస్తున్నామని మంత్రి చెప్పారు. దీంతో వేటగాళ్ల ప్రవేశం లేదా అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి అడ్డుకోవచ్చని వివరించారు. దాంతోపాటు, అటవీ ప్రాంతాల పక్కన నివసించే ప్రజల రక్షణ కూడా ఈ వ్యవస్థతో మరింత బలపడుతుందని తెలిపారు. పులి గ్రామాలకు చేరువైనప్పుడు వెంటనే అలర్ట్ వచ్చి, బృందాలు త్వరగా స్పందించి ప్రమాదాన్ని నివారించగలవని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

ప్రతి రోజూ సాయంత్రం 5:30లోపు ఫీల్డ్ ఆఫీసర్లు తమ నివేదికలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని సమావేశంలో మంత్రికి అధికారులు వివరించారు. దాంతో ప్రభుత్వం ప్రతిరోజూ పక్కా సమాచారం పొందుతూ వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డేటాను టిజిఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామని చెప్పారు. టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణ మరింత బలపడుతున్నదని గుర్తు చేశారు. ఈ కొత్త టైగర్ మానిటరింగ్ సెల్ అటవులను మరింత సురక్షితం చేస్తుందని, సిబ్బందికి మద్దతు ఇస్తుందని, రాష్ట్రంలో వన్యప్రాణుల భవిష్యత్తును కాపాడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ, వైల్డ్‌ఫ్ చీఫ్ వార్డెన్ ఎలు సింగ్ మేరు, డైరెక్టర్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సంబంధం లేదు (మొదటి పేజీ తరువాయి)

పంపుతున్నారు..? ఇది పూర్తిగా క్రమశిక్షణారాహిత్యం. ఒకసారి ఆర్మీ యూనిఫాం ధరించాక వ్యక్తిగత అభిప్రాయాలు, విశ్వాసాలకు తావుండకూడదు. ఆ వ్యక్తి అత్యుత్తమంగా విధులు నిర్వర్తించే అధికారే అయ్యుండొచ్చు.. ఉన్నతాధికారుల ఆదేశాలను ధిక్కరించేటువంటి దుందుడుకు స్వభావం ఆర్మీకి సరిపోదు అని కోర్టు పేర్కొంది. ఈ కేసు విచారణ సందర్భంగా కమలేశన్ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఒకేఒక్క ఉల్లంఘనకే ఆయన్ను తొలగించారు. హోలీ, దీపావళి వంటి పండగల్లో పాల్గొని ఇతర మతాల వ్యక్తులతో గౌరవంగా వ్యవహరిస్తుంటారు. అన్ని రెజిమెంటల్ కేంద్ర కార్యాలయాల్లో సర్వ ధర్మస్థలం (అన్ని మతాలకు చిహ్నమైన నిర్మాణం) ఉంటుంది. అలాగా కుండా పంజాబ్‌లోని మమున్‌లో గురుద్వారా, ఆలయం మాత్రమే ఉన్నాయి. అధికారులు ఇచ్చిన ఆదేశాల్లో గర్భగుడిలోకి ప్రవేశించడానికి మాత్రమే ఆయన నిరాకరించారు. ఆయన దుందుడుకు స్వభావం ఉన్న వ్యక్తి కాదు. ఆర్మీలో చేరడం వల్ల తన మతపరమైన గుర్తింపును కోల్పోయారు. ఆయన గుడి, గురుద్వారాలోకి వెళ్లారు కానీ.. పూజ చేయమన్నప్పుడే ఆగిపోయారు. ఆ మాత్రం స్వేచ్ఛను రాజ్యాంగం ఇచ్చింది అని కోర్టుకు వెల్లడించారు. అయితే ఈ వాదనతో కోర్టు అంగీకరించలేదు.

## నేడు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు (మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి అధ్యక్షత వహిస్తుండగా, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు హాజరుకానున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కార్యక్రమంలో, స్పీకర్, ఉపరాష్ట్రపతి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగిస్తారని ఆ ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ శాసనసభ విభాగం రూపొందించిన మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీ అనే తొమ్మిది భాషలలో భారత రాజ్యాంగాన్ని డిజిటల్‌గా విడుదల చేయనున్నారు. మూల రాజ్యాంగంలోని కాలిగ్రఫీపై ఒక స్మారక బుక్‌లెట్ కూడా విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా, అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు, వాటి అధీన, అనుబంధ కార్యాలయాలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తాయి. హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్‌పై జాతీయ ఆన్‌లైన్ క్విజ్, బ్లాగ్ లేదా వ్యాస పోటీలను కూడా ప్లాన్ చేస్తున్నారు. సమావేశాలు, సెమినార్లు, చర్చలు, లఘు చిత్రాలు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోస్టర్, పెయింటింగ్ మరియు రంగోలి పోటీలు, పంచాయతీ నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఇతర రాజ్యాంగనేపథ్య కార్యకలాపాలు కూడా జరగనున్నాయి.

## వ్యవస్థకే మచ్చ (మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటోంది?' అని జస్టిస్ విక్రమ్ నాథ్ అడిగారు. దీంతో కోర్టును ఎవరూ తేలికగా తీసుకోలేరని తుషార్ మెహతా అన్నారు. కేంద్రం మూడు వారాల్లోగా కంప్లియెన్స్ అఫిడవిట్ దాఖలు చేస్తుందని చెప్పారు. '2025లో మొదటి ఎనిమిది నెలల్లో రాజస్థాన్‌లో పోలీస్ కస్టడీలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వాటిలో 7 ఘటనలు కేవలం ఉదయ్‌పూర్ డివిజన్‌లోనే జరిగాయి' మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు సెప్టెంబర్ నెలలో దీనిని సుమోటోగా స్వీకరించింది. వాస్తవానికి 2018లోనే సుప్రీంకోర్టు పోలీసు స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలను తనిఖీ చేయడానికి వీలుగా పోలీసు స్టేషన్‌లలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇక మంగళవారం సుప్రీంకోర్టు మరో కేసు (2020 ఉత్తర్వులు) విషయంలో అమికస్ క్యూరీగా సుప్రీంకోర్టుకు సాయం చేస్తున్న సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు కూడా విన్నది. ఈ క్రమంలోనే సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) సహా అన్ని దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సిసిటివి కెమెరాలు, రికార్డింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

### అమెరికాలో ప్రత్యక్ష ప్రసారం

విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికాలోని పోలీసు స్టేషన్లలో, జైళ్లలోని జరిగే వాటిని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారని పేర్కొంది. దీంతో 'అమెరికాలో దాదాపు రిసార్ట్ స్థాయి సౌకర్యాలు అందిస్తున్న ప్రైవేట్ జైళ్లు కూడా ఉన్నాయని' సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు. 'కస్టడీలో హింస, మరణాలపై సుమోటో రిట్ పిటిషన్‌పై 11 రాష్ట్రాలు మాత్రమే సమ్మతి అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా అఫిడవిట్‌లను దాఖలు చేయలేదు. ఇందులో యూనియన్ ఆఫ్ ఇండియా కూడా ఉంది' అని సర్వోన్నత న్యాయస్థానం తన ఉత్తర్వులో పేర్కొంది. అందుకే ఇంకా అఫిడవిట్లు దాఖలు చేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మూడు వారాల సమయం మంజూరు చేస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఒకవేళ గడువులోగా అఫిడవిట్లు దాఖలు చేయకపోతే, ఆ రాష్ట్రాల, యూటీల హోంశాఖలోని ప్రధాన కార్యదర్శులు కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com